

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

మంగళవారం 06-01-2026 పేజీలు : 26


## అప్పన్నకు వైభవంగా "రాపత్తు" ఉత్సవం



● కన్నుల పండుగగా 7వ రోజు 'రాపత్తు' ఉత్సవం
● శ్రీ వరదరాజాలం కారంలో మురిపించిన సింహాద్రి అప్పన్న

3వ పేజీలో

## నిలువు దోపిడీ

⇨ నిబంధనలకు పాతరేస్తున్న థియేటర్,మల్టీప్లెక్స్ కాంప్లెక్స్ యజమానులు ⇨ అక్రమంగా పార్కింగ్ ఫీజు వసూలు ⇨ ప్రశ్నినిస్తే భౌతిక దాడులు.. ⇨ ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు ⇨ జీఓ ఎం ఎస్ 44 అమలు చేయాలని పలువురు డిమాండ్ ⇨ఇప్పటికే కోర్టుకు వెళ్లిన కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్



2వ పేజీలో

## నార్త్ సబ్ డివిజన్ లో కోడి జోరు



➤ గ్రామీణ ప్రాంతాలలో రెచ్చిపోతున్న పందెం రాయుళ్లు ➤ నేతల కనుసన్నల్లోనే కోడి పందాలు ➤ సిపి ఆదేశాలు బేఖాతర్...!!

3వ పేజీలో

## తస్మాత్ జాగ్రత్త!

⇨ పండగ సమయాలలో అప్రమత్తంగా ఉండాలి... ⇨ ఊరేళ్తే చుట్టుపక్కల వాళ్ళకి లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలి ⇨ నగలు వేసుకుని బహిరంగంగా తిరగవద్దు

2వ పేజీలో



సిపి డాక్టర్ శంఖబత్రబాగ్చి

## ఎన్నికల హామీలు ఇచ్చి న్యాయం చేశాం..



● విద్యుత్ ఛార్జీల తగ్గింపుతో ప్రజల గుండెల్లో చంద్రబాబు ● దేశంలో తొలిసారి 'ట్రూ డౌన్ అమలు ● రూ.4,500 కోట్ల భారం ప్రభుత్వమే భరిస్తూ చరిత్ర సృష్టించిన కూటమి ప్రభుత్వం ● వైకాపా డ్రామాలు ఇంకా ఆపాలి

జిల్లా అధ్యక్షుడు చోడే పట్టాభి రామ్

3లో

## భూ సమస్యల్లో దళారుల ప్రమేయం సహించం



■ అధికారిక వ్యవహారాల్లో జోక్యం చేస్తే కఠిన చర్యలు ■ రెవెన్యూ క్లినిక్‌లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ హెచ్చరిక

విశాఖపట్నం, జనవరి 5, మేజర్‌న్యూస్: విశాఖలో ఉన్న భూ సమస్యల పరిష్కారంలో దళారుల ప్రమేయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్పష్టంచేశారు. (తరువాయి 6వ పేజీలో)

# తస్మాత్ జాగ్రత్త..!

- నగలను బ్యాంకు లాకర్లలో ఉంచండి
- ఇప్పటికే అనుమానితులపై నిఘా
- ప్రజల భద్రతే మా లక్ష్యం

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

తెలుగు వాళ్ళ పెద్ద పండుగ సంక్రాంతి.. విద్యార్థులకు సెలవులు..సొంత ఊర్లకు ప్రయాణాలు..ఖాళీగా నగర వీధులు..రద్దీగా వాహనాలు..ప్రతి ఏడాది జనవరిలో సంక్రాంతి పండగ ముందు రెండు తెలుగు రాష్ట్రాలలో కనిపించే దృశ్యాలు. అయితే ఇదే అవకాశంగా భావించి పలువురు నేరగాళ్లు తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దోచుకోవడం జరుగుతూ ఉంటుంది.ప్రతి ఏడాది ఎక్కడో ఒకచోట ఇటువంటి కేసులు నమోదు అవుతూ ఉంటాయి.ఇల్లు గుల్ల అయిన తర్వాత ఇంటి యజమానులు లబోదిబోమనడం జరుగుతుంది.విశాఖలో ఇటీవల నేరాల సంఖ్య కూడా పెరుగుతూ వస్తూ ఉంది. నేరాల నియంత్రణకు విశాఖ సిపి శంఖబత్ర బాగ్చి కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు.నేరస్తులపై ఉక్కు పాదం మోపేందుకు తగు చర్యలు చేపడుతున్నారు.అలాగే విధులలో నిర్లక్ష్యం వహిస్తే పోలీసులను సైతం కూడా క్షమించడం లేదు. వారిపై కూడా చర్యలు తీసుకుంటున్నారు.ప్రస్తుతం సంక్రాంతి పండుగ నేపథ్యంలో పాఠశాలలకు కళాశాలలకు సెలవులు దృష్ట్యా చాలామంది కుటుంబాలతో తమ సొంత ఊర్లకు వెళ్లే అవకాశం ఉంది.ఇప్పటికే కొందరు విశాఖపట్నం నుంచి బయట ఊళ్ళకు బయలుదేరారు.12 నుంచి చాలా వరకు నగరం ఖాళీగా ఉండే అవకాశం ఉంది. అలాగే వాహనాల రద్దీ పెరిగే అవకాశం కూడా ఉంది. ఈ పండుగ సెలవు దినాలలో ఊరు వెళ్తున్న వాళ్ల ఇళ్లకు భద్రత కల్పించేందుకు పోలీసులు తగు చర్యలు చేపడుతున్నారు.అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిస్తున్నారు.

### పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే..

పండగను అందరితో కలిసి జరుపుకునేందుకు విశాఖ నగరంలోని చాలామంది ఇళ్లకు తాళాలు వేసి తమ సొంత ఊర్లకు వెళ్తున్నారు.మళ్లీ వీరంతా తిరిగ వచ్చే సరికి మీ ఇళ్లు భద్రంగా ఉండాలంటే మాత్రం పలు జాగ్రత్తలు తీసుకోవాలని

విశాఖపోలీసులు సూచిస్తున్నారు. సంక్రాంతి సెలవులను అవకాశంగా తీసుకుని దొంగలు రెచ్చిపోయే అవకాశముందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. పండక్కి ఊరెళ్లవారు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే దొంగతనాల నుంచి రక్షణ పొందవచ్చని చెబుతున్నారు. సొంత గ్రామాలకు వెళ్లే వారు ఇళ్లల్లో బంగారు ఆభరణాలు,వెండి వస్తువులు, డబ్బులు ఉంచవద్దని సూచిస్తున్నారు. లాకర్లు లేని వారు తమ బంధువుల ఇళ్ళలో భద్రపరుచుకోవాలని పోలీసులు పేర్కొంటున్నారు. ఇక ఊరికి వెళ్లేవారు తమ వెంట బ్యాగుల్లో బంగారు ఆభరణాలు పెట్టి ప్రయాణం చేస్తుంటారు. ఇలాంటి రద్దీ సమయాల్లో రైళ్లు, బస్సుల్లోనూ దొంగతనాలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలనిపేర్కొంటున్నారు. ఊరికి వెళ్లే ముందు కిటికీలు, తలుపుల బోల్ట్‌లు, తాళాలు సరిగా వేసింది లేనిది సరిచూసుకోవాలని చెబుతున్నారు. సీసీ కెమెరాలు ఉన్నవారు ఆన్‌చేసి వెళ్లాలని ప్రధానంగా అపార్ట్‌మెంట్లలో సెక్యూరిటీని పెంచుకోవాలని వాటిలోకి వచ్చి పోయే వారి పేర్లు తప్పనిసరిగా నమోదు చేసే విధంగా ఏర్పాటు చేసుకోవాలని తెలియజేస్తున్నారు. ఇళ్ళకు తాళాలు వేసి వెళ్లే వారు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందజేయాలని, పక్కింటి వాళ్లకు, లేదంటే కాలనీలో ఊర్లకు వెళ్లకుండా ఉండే వాళ్లకు తమ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పాలని సూచిస్తున్నారు.

### నిర్లక్ష్యం అసలు వద్దు..

నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబత్రబాగ్చి అదేశాలతో నగర క్రైమ్ విభాగం పోలీసులు పండగ సందర్భంగా పలు షాపింగ్ మాల్స్ వద్ద,జన సమ్మర్ధ ప్రాంతాలలో, పిక్ పాటింగ్, చైన్ స్నాచింగ్, ఇతర దొంగతనాలు జరిగేందుకు ఆస్కారమున్నా ప్రదేశాలలో ప్రజలకు అవగాహనా కల్గిస్తూ ఆటో ల్లో ప్రచారాలు చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.నగర వ్యాప్తంగా పూర్ణమార్కెట్,జగదాంబ,మద్దిలపాలెం,మధురవాడ,భీమిలీ,పెందుర్తి, గోపాలపట్నం, గాజువాక, వంటి ముఖ్య ప్రాంతాలలో పలు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తూ నగరంలో దొంగతనాలను అరికట్టుటకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు.ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్న నేరస్తులు తమ చేతి వాటాన్ని ప్రదర్శించి కళ్ళ ముందు కనకట్టు చేసి దోచుకుంటారని హెచ్చరిస్తున్నారు.

### అప్రమత్తంగా ఉండాలి..

పండగ మీది- భద్రత మాది అని విశాఖ సిపి డాక్టర్ శంఖబత్రబాగ్చి పేర్కొంటున్నారు.పండగ సందర్భంగా ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. సంక్రాంతికి సొంత ఊళ్లు వెళ్తే ముందస్తు గా పోలీసులకు తెలియజేయాలని పేర్కొంటున్నారు. విలువైన వస్తువులు ఇంట్లో ఉంచవద్దని, బ్యాంకు లాకర్లల్లో,భద్రత అయిన ప్లేస్ ల్లో పెట్టుకోవాలని చెబుతున్నారు.బహిరంగంగా మహిళలు నగలు వేసుకొని తిరగవద్దని సూచిస్తున్నారు. ఎవరిపైన అనుమానం ఉంటే వెంటనే డైల్ 100 కి కాల్ చేయాలని చెబుతున్నారు. ముందస్తుగా ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రచారం చేస్తున్నామని,సంక్రాంతి పండగల కు వెళ్తే ముందుగా పోలీసులకు తెలుయజేస్తే ఆ ఇంటి ముందు పోలీసులను ఏర్పాటు చేస్తామని అంటున్నారు.సిసి కెమెరాలు ఏర్పాటు చేసి గస్తీ నిర్వహిస్తామని చెబుతున్నారు.

ప్రజలు అప్రమత్తంగా వుండాలని, పోలీసులకు సహకరించాలని కోరుతున్నారు.

# నిలువు దోపిడీ...!

- తాజాగా జీవీఎంసీ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన అధికార పార్టీ ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

మల్టీప్లెక్స్ లేదా మాల్స్ కు, సినిమా థియేటర్లకు వెళ్తున్నామంటే అక్కడ ఉండే రేట్ల కంటే వాటి పార్కింగ్ లో వాహనాలకు విధించే ఛార్జీలు చూసి వాహనదారులు బెంబేలెత్తుతుంటారు. దీంతో ఈ వివాదం ప్రతీ రాష్ట్రంలోనూ, ప్రతీ మల్టీప్లెక్స్, ప్రతీ మాల్ లోనూ, థియేటర్లలోనూ ఉంది. దీనిపై వినియోగదారుల ఫోరాలు, కోర్టులు ఎన్ని తీర్పులు ఇచ్చినా అవి అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం మల్టీప్లెక్స్ లు, మాల్స్ లో పార్కింగ్ పీజులపై కీలక నిర్ణయం తీసుకుని జీఓ ఎం ఎస్ 44 జారీ చేసిన సరే ప్రయోజనం లేకుండా పోయింది.రాష్ట్రంలోని మల్టీప్లెక్స్ లు, మాల్స్ లో ఉన్న పార్కింగ్ స్థలాల్లో వాహనాల పార్కింగ్ కు తొలి అరగంట పాటు పూర్తి ఉచితంగా నిర్ణయించారు. ఆ తర్వాత మాత్రమే కొన్ని షరతులతో ఆయా మల్టీప్లెక్స్ లు, మాల్స్ పార్కింగా? ఛార్జీలు విధించేందుకు అవకాశం కల్పించారు. ఈ షరతుల్లో ఆయా మల్టీప్లెక్స్ లలో ఉండే సినిమా థియేటర్లలో సినిమాలకు వెళ్లిన వారు టిక్కెట్ చూపిస్తే ఎలాంటి పార్కింగ్ ఫీజు వసూలు చేయకూడదు.అలాగే మాల్ కు వెళ్లిన వారు షాపింగ్ చేసిన బిల్లు చూపించినా పార్కింగ్ ఫీజు నుంచి మినహాయింపు ఇస్తారు. ఈ రెండూ కాకుండా ఊరికే మాల్ లో తిరిగేసి వచ్చే వారికి మాత్రం అరగంట తర్వాత వారి వాహనాలకు పార్కింగ్ పీజు వసూలు చేస్తారు. అయితే ఈ ఫీజు ఎంత వసూలు చేయాలనే దానిపై మాత్రం ప్రభుత్వం ప్రత్యేకంగా ఉత్తర్వుల్లో పేర్కొనలేదు. అంటే ప్రస్తుతం ఆయా మల్టీప్లెక్స్ లు, మాల్స్ లో ఎంత పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్నారో అదే వీరికి వర్తించబోతోంది. దీంతో మల్టీప్లెక్స్ లలో సినిమాకో, మాల్స్ లో షాపింగ్ కు వెళ్లిన వారికి మాత్రం పార్కింగ్ ఫీజుల నుంచి ఊరట లభించినట్లే కానీ వాస్తవ పరిస్థితులు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి.2025 లోనే ప్రభుత్వ ఈ ఈ జీవోను విడుదల చేసింది. ఆ జీవో విడుదల తర్వాత నిబంధనలు అమలులోకి రావలసి ఉంది. అయినప్పటికీ పార్కింగ్ పేరుతో సినిమా థియేటర్లు,మల్టీప్లెక్స్ థియేటర్లు,మల్టీప్లెక్స్ కాంప్లెక్స్ లు అక్రమ వసూళ్ల కు పాల్పడుతున్నాయి. అటు ప్రభుత్వం కానీ ఇటు కోర్టు కానీ పార్కింగ్ వసూళ్ల పై ఇచ్చిన ఆదేశాలను భేఖాతర్ చేస్తూ వాహనదారులను నిలువుదోపిడీ చేస్తున్నారు. పార్కింగ్ ఫీజు చెల్లించనిదే లోపల వాహనాలను పెట్టనివ్వడం లేదు. ఇదేంటని నిలదీసి అడిగితే వాహనాలు బయట పెట్టుకోమని ఉచిత సలహాలు ఇస్తున్నారు. ప్రభుత్వం కూడా పెద్దగా పట్టించుకోక పోవడంతో వాహనదారుల నుంచి ఇష్టారాజ్యంగా వసూళ్లు చేస్తూ వారి జేబులకు చిల్లు పెడుతున్నారు. ప్రస్తుతం విశాఖలో ఉన్న థియేటర్ లు,మల్టీప్లెక్స్ ల పరిస్థితి అలాగే వుంది. ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఆందోళనకు స్పందించి ప్రభుత్వం కూడా పార్కింగ్ వసూళ్లు చేయరాదని యాక్ట్ ను విడుదల చేసింది.అయిన పరిస్థితి లో మార్పు లేదు.వాహనదారులకు పార్కింగ్ ఫీజు వడ్డన తప్పలేదు. పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు,మల్టీప్లెక్స్ కాంప్లెక్స్ లు అపార్ట్మెంట్లు, షాపింగ్ పార్కింగ్ సెల్లర్స్ స్థలాలకు నగర మున్సిపాల్టీల సంస్థలు, నగర మున్సిపల్ కార్పొరేషన్లు ఎటువంటి ఆస్తి పన్ను వసూలు చేయవు. ఎందుకంటే ఆ స్పేస్ ను అక్కడ కు వచ్చే లేదా నివాసం ఉండే ప్రజల వాహనాల పార్కింగ్ కు ఉపయోగిస్తారని ఆస్తి పన్ను విధించకుండా ఫ్రీగా వదిలి వేస్తారు. ఆ భవనాల యజమానులు ప్లాన్ కోసం అప్లై చేసినప్పుడే ప్రజలకు పార్కింగ్ స్థలం కల్పించే విధంగా ఉంటేనే ప్లాను మంజూరు చేస్తారు. అయితే ఆ భవన యజమానులు భవన నిర్మాణం పూర్తయిన తర్వాత దీనికి భిన్నంగా పార్కింగ్ ఫీజులను ప్రజల దగ్గర నుంచి అక్రమంగా వసూలు చేస్తున్నారు. దీని పై మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ తనిఖీలు చేసి చర్యలు చేపట్టాలి. ఆ రకంగా చేయకపోవడంతో భవన యజమానులు పార్కింగ్ సెల్లార్స్ ను కమర్షియల్ గా వాడుకుంటున్నారు. కొంత మంది భవన యజమానులు పార్కింగ్ స్థలాల్లో కమర్షియల్ షాపులు, గోదాములు ఏర్పాటు చేసి అద్దెకు ఇస్తున్నారు. దీనికి సంబంధించి వీరు ఎటువంటి ఆస్తి పన్నులు చెల్లించారు.ఇక థియేటర్, మల్టీప్లెక్స్ థియేటర్, మల్టీప్లెక్స్ కాంప్లెక్స్ లలో పరిస్థితి అయితే మరీ దారుణంగా ఉంది. పార్కింగ్ ఫీజు వసూళ్లు చేయరాదని ఎవరైనా వాహనదారుడు అడిగితే అతని పై పార్కింగ్ ఫీజు వసూలు చేసే వ్యక్తులు గొడవకు దిగి పెద్ద రాద్ధాంతం చేస్తున్నారు. నచ్చిన వాళ్లకు ఫిర్యాదులు చేసుకోమని చెబుతున్నారు. ప్రభుత్వం నుంచి ప్రత్యేక అనుమతులు తెచ్చుకున్నామంటూ చెబుతున్నారు.ఎక్కడ చూసినా పార్కింగ్ ఫీజు వసూలు చేస్తారు.చేయని వారు ఎవరు లేరు.మమ్మల్ని తప్పు పట్టడం సదరు వాహనదారుడు కూడా ఇది అందరికీ సంబంధించిన విషయం నేనొక్కడినే వెళ్లి ఫైట్ చేయడం దేనికి అనుకుంటూ సైలెంట్ అయిపోతున్నాడు.కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ వంటి కొన్ని సంస్థలు మాత్రం ఈ విషయం పై గట్టిగానే పోరాటం చేస్తున్నాయి.పార్కింగ్ ఫీజు విషయం పై జిల్లా కలెక్టర్,జీవిఎంసి కమిషనర్, నగర పోలీసు కమిషనర్ లకు పిర్యాదు చేయడం కూడా జరిగింది.అయితే చాలా వరకు థియేటర్,మల్టీప్లెక్స్ కాంప్లెక్స్ యజమానులు రాజకీయ నాయకులు అండతో తమ పై ఎలాంటి ప్రభావం లేకుండా చూసుకుంటున్నారు.ఎక్కడేం జరిగిన అన్ని విభాగాల అధికారులు స్పందిస్తున్నారు. కానీ థియేటర్,మల్టీప్లెక్స్ థియేటర్,మల్టీప్లెక్స్ కాంప్లెక్స్ లలో జరిగే పార్కింగ్ వసూళ్ల దందా పై స్పందించడానికి ఎవరూ ముందుకు రావడం లేదు.

### ప్రభుత్వం జారీ చేసిన జీవో44ను తప్పనిసరిగా అమలు చేయాలి

**- వైసిపి అధికార పార్టీ ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ**

ప్రభుత్వం జారీ చేసిన జీవో44ను తప్పనిసరిగా అమలు చేయాలని వైసిపి అధికార పార్టీ ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. షాపింగ్ మాల్స్, మల్టీప్లెక్సు, సినిమా థియేటర్లలో అక్రమంగా పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ప్రభుత్వం జారీ చేసిన జీవో 44 ను ఎవరు పట్టించుకోవడంలేదని అన్నారు. 2025 మార్చి 24న ప్రభుత్వం ఈ జీవోను విడుదల చేసిందన్నారు. తక్షణమే జీవీఎంసీ ఈ జీవోను అమలు చేయాలని కోరారు. ఉత్తర్వులు ఉల్లంఘిస్తే ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని అన్నారు.

### స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా హాంగర్ స్ట్రైక్ చేస్తాం

**- కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వికాస్ పాండే**

పార్కింగ్ దందా పై ప్రభుత్వానికి పిర్యాదు చేయడం జరిగిందని కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వికాస్ పాండే తెలిపారు. ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వికాస్ పాండే పేర్కొన్నారు.

పార్కింగ్ వసూళ్ల వ్యవహారం పై స్పందించాలని లేక పోతే రాష్ట్ర వ్యాప్తంగా హాంగర్ స్ట్రైక్ కు దిగుతామని హెచ్చరించారు. ఈ విషయం పై ఇది వరకే విశాఖ జిల్లా కలెక్టర్ ను, జివిఎంసి కమిషనర్,పోలీస్ కమిషనర్ ను కలిసి అక్రమ పార్కింగ్ వసూళ్ల పై చర్యలు తీసుకోవాలని విన్న వించడం జరిగిందన్నారు. అటు కోర్టు,ఇటు ప్రభుత్వ అదేశాలను భేఖాతర్ చేస్తున్న థియేటర్,మల్టీప్లెక్స్ కాంప్లెక్స్ యజమానుల పై చర్యలు తీసుకోవాలని పేర్కొనడం జరిగిందన్నారు. ఈ విషయం పై ఫిర్యాదులు వస్తున్నప్పటికీ జిల్లా యంత్రాంగం సరిగా స్పందించడం లేదన్నారు.

# నార్త్ సబ్ డివిజన్ లో కోడి జోరు

**భీమిలి, జనవరి 05, మేజర్‌న్యూస్:** నార్త్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి గ్రామీణ ప్రాంతాలలో కోడిపందాల నిర్వాహకులు సంక్రాంతి పండుగకు పది రోజులు ముందే పందాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. విశాఖపట్నం శివారు ప్రాంతాలలో కోడిపందాల నిర్వహణకు భారీగా ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. ఈసారి కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిపి శంఖబత్ర భాగ్చి ఆదేశాలు జారీ చేసినప్పటికీ, గ్రామీణ ప్రాంతాలలో మాత్రం పందెం రాయుళ్లు రెచ్చిపోతున్నారు. ప్రజా ప్రతినిధుల నేతృత్వంలోనే కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది. పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధిలు ఏకమై కొన్ని గ్రామాలలో కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు గట్టిగా వినిపిస్తుంది. మరొకవైపు కూటమి ప్రభుత్వం కూడా కోడిపందాల నిర్వహణను ఎట్టి పరిస్థితులను ఉపేక్షంచేది లేదని చెబుతున్నప్పటికీ, విశాఖ శివారు ప్రాంతాలలో మాత్రం పందెం రాయుళ్లు వాళ్ల పని వాళ్లు చేసుకు పోతున్నారు. మాకేంటి, మమ్మల్ని ఎవరు ఆపేది, కోడిపందాల నిర్వహణకు ఎవరైనా అడ్డు తగిలితే మా నేతలే చూసుకుంటారు అనే ధీమాతో కోడిపందాలు జోరు అందుకుంటున్నాయి. మరి ముఖ్యంగా ఈ కోడిపందాలలో అధిక రేట్లకు మద్యం అమ్మకాలు కూడా జరుగుతున్నట్లు వినికిడి. మద్యం అమ్మకాల నిర్వాహకులతో పోలీసులు ముందస్తు ఒప్పందం చేసుకున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఇలా అక్రమంగా మద్యం అమ్ముతున్న నిర్వాహకులకు ప్రజా ప్రతినిధులు కూడా కొమ్ము కాస్తున్నట్లు స్థానికులు వాపోతున్నారు. నార్త్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి గ్రామీణ ప్రాంతాలలో కోడిపందాల నిర్వాహకులకు అధికారులు అండదండలు పుష్కలంగా ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా భీమిలి, ఆనందపురం, పద్మనాభం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి కొన్ని గ్రామాలలో సిపి ఆదేశాలు బేఖాతర్ చేస్తూ స్థానిక పోలీసులు కొంతమంది పందెం రాయులతో కొమ్మక్కై ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. నార్త్ సుబ్ డివిజన్ లో ఉన్నటువంటి కొంతమంది అధికారులకు భారీగా ముడుపులు ముట్టినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.అంతేకాకుండా ఈ మూడు పోలీస్ స్టేషన్ ల శివార ప్రాంతాలలో ఇప్పటికే కోడిపందాల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లను పూర్తిస్థాయిలో నిర్వాహకులు ముస్తాబు చేసినట్లు తెలుస్తుంది. ఏ సంవత్సరం లేని విధంగా ఈ సంవత్సరం పందెం రాయుళ్లు కోడిపందాల నిర్వహణకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.మరీ ముఖ్యంగా ఈ శివారు ప్రాంతాలలో చదువుకున్న యువత కూడా ఈ కోడిపందాలకు బానిసలుగా మారి వాళ్ల ఉన్నతమైన భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ సిపి నార్త్ సబ్ డివిజన్ పై ప్రత్యేకమైన దృష్టి పెట్టి కోడిపందాల నిర్వహణను అడ్డుకోవాలని స్థానికంగా ఉన్న ప్రజలు కోరుకుంటున్నారు.

# ఎన్నికల హామీలు ఇచ్చి న్యాయం చేశాం..



**విశాఖపట్నం, జనవరి 05, మేజర్‌న్యూస్:** ప్రజలపై భారం తగ్గించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయంతో దేశవ్యాప్తంగా చరిత్ర సృష్టించిందని విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షులు చోడే పట్టాభి రామ్ స్పష్టం చేశారు. 2024 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, విద్యుత్ రంగంలో సంస్కరణలతో ట్రూ డౌన్ విధానాన్ని అమలు చేసిన తొలి ప్రభుత్వంగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నిలిచిందన్నారు. ట్రూ డౌన్ అమలుతో విద్యుత్ ఛార్జీల్లో యూనిట్‌కు 13 పైసలు తగ్గుతుండగా, ప్రతి గృహ వినియోగదారుడి విద్యుత్ బిల్లులో ఈ తేడా స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. ప్రజలపై ట్రూ అప్ చార్జీల భారం పడకుండా దాదాపు రూ.4,500 కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరిస్తోందని వెల్లడించారు.డిస్కంల ప్రతిపాదనలకు నో ప్రజలకే అవును డిస్కంలు ప్రతిపాదించిన ట్రూ అప్ భారాన్ని పూర్తిగా తిరస్కరిస్తూ, ప్రజలకు ఊరట కల్పించాలనే ఏకైక ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పట్టాభి రామ్ తెలిపారు. గత వైసీపీ పాలనలో ట్రూ అప్ పేరుతో రూ.32 వేల కోట్ల విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని తీవ్రంగా విమర్శించారు. వైసీపీ అస్తవ్యస్థ విధానాలే విద్యుత్ సంక్షభానికి కారణం 2019లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో నుంచి దిగే సమయానికి ఆంధ్రప్రదేశ్ మిగులు విద్యుత్ రాష్టంగా ఉండేదని గుర్తు చేశారు. అనంతరం వైసీపీ ప్రభుత్వం అనుసరించిన అవినీతి, అస్తవ్యస్థ విధానాల వల్ల విద్యుత్ రంగంలో అనిశ్చితి నెలకొని, తరచూ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. గత ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ బిల్లులు పెంచి రూ.32 వేల కోట్ల అదనపు భారం మోపారని, కమీషన్ల కోసం అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి, చివరకు విద్యుత్ రంగాన్ని రూ.1.29 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని వైసీపీపై మండిపడ్డారు. యూనిట్ ధర తగ్గింపు ఉ ప్రభుత్వ ఖజానాకు కూడా ఆదా వైసీపీ పాలనలో యూనిట్ విద్యుత్‌ను రూ.5.19లకు కొనుగోలు చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.4.70కే కొనుగోలు చేస్తూ ప్రభుత్వ ఖజానాపై భారాన్ని తగ్గించిందన్నారు. అలాగే ఆక్వా రైతులపై గతంలో యూనిట్‌కు రూ.3.50 వసూలు చేయగా, ఇప్పుడు రూ.1.50కే తగ్గించి రైతులకు అండగా నిలిచిందన్నారు. రెన్యువబుల్ ఎనర్జీకి పెద్దపీట సోలార్, పవన విద్యుత్ వంటి రెన్యువబుల్ ఎనర్జీ రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తూ, సబ్సిడీలతో ప్రోత్సహిస్తోందని తెలిపారు. ఏపీ జెన్కో ద్వారా 5,858 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని వెల్లడించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు టీడీపీ సంకల్ప ఫలితం, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తిగా టీడీపీ ప్రభుత్వ కర్త, కర్మ, క్రియ అని స్పష్టం చేశారు. భూమి సేకరణ నుంచి 2019లో శంకుస్థాపన వరకు అన్నీ టీడీపీ హయాంలోనే జరిగాయని తెలిపారు. "ఎర్ర బస్సు కూడా రాని ఊరికి ఎయిర్ బస్ ఎందుకు?" అంటూ భోగాపురంపై ద్వంద్వ వైఖరి ప్రదర్శించిన జగన్‌మోహన్‌రెడ్డి మాటలకు విలువ లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఇటీవల జీఎంఆర్ మనసా ట్రస్ట్ ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటుతో ఏరోస్పేస్, ఏవియేషన్ రంగాల్లో భారీ ఉపాధి అవకాశాలు సృష్టిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్, ఎన్‌టీఆర్ వైద్య సేవ ఛైర్మన్ సీతం రాజు సుధాకర్, ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన రెడ్డి, కోట నరేష్, బొట్టా వెంకట్ రమణ, అబ్దుల్ అనిఫ్, అలిత హేమలత, గరికిన యల్లయ్య (కింగ్), కార్పొరేటర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న కు వైభవంగా "రాపత్తు" ఉత్సవం

**సింహాచలం, జనవరి 5, మేజర్‌న్యూస్:** పురాతన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన సింహాచల శ్రీ వరాహ లక్ష్మనరసింహస్వామి దేవస్థానంలో జరుగుతున్న రాపత్తు ఉత్సవాలు భక్తి, వైభవం, ఆధ్యాత్మిక శోభతో వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన సోమవారం, సింహాద్రి అప్పన్న భక్తకోటికి వరదలు కురిపించే 'శ్రీ వరదరాజస్వామి' అలంకారంలో దర్శనమిచ్చి భక్తుల హృదయాలను పరవశింపజేశారు.కాంచీపుర క్షత్ర పాలకుడైన వరదరాజస్వామి రూపంలో అలంకృతుడైన అప్పన్నను దర్శించుకున్న భక్తులు ఆనందాశ్రువులతో భక్తి భావోద్వేగాలకు లోనయ్యారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్షంలా స్వామివారి దివ్య మంగళ స్వరూపం దర్శనమివ్వడంతో క్షత్రమంతా ఆధ్యాత్మిక వెలుగులతో నిండిపోయింది. ఆలయ స్థానాచార్యులు డా. టి.పి. రాజగోపాల్ పర్యవేక్షణలో, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు మరియు అర్చక బృందం ఉత్సవమూర్తి శ్రీ గోవిందరాజస్వామి వారిని వరదరాజ స్వరూపంలో అత్యంత సుందరంగా సృజించారు. శంఖుఉచక్రఉగదాధారియై, అభయ హస్తాన్ని ప్రసాదిస్తూ, విలువైన ఆభరణాలు, పరిమళభరితమైన పుష్పమాలలతో అలంకృతుడైన స్వామివారి రూపం భక్తుల కళ్లకు కట్టినట్లుగా నిలిచింది. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారికి షోడశోపచార పూజలు, ధూపదీప నైవేద్యాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారు ఆలయ మాడ వీధుల్లో తిరువీధి ఉత్సవంగా ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. 'గోవిందా గోవిందా'



నామస్మరణలు, భక్తుల కోలాటాలతో సింహగిరి క్షత్రం భక్తి పరిమళంతో వెల్లివిరిసింది. ఆలయ కార్యనిర్వహణ అధికారిణి ఎన్. సుజాత మార్గదర్శకత్వంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవంలో సహాయ కార్యనిర్వహణ అధికారి_. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణ అధికారి బి. సత్య శ్రీనివాస్, దేవస్థాన అధికారులు, సిబ్బంది మరియు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. రాపత్తు ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజు భిన్నమైన అలంకారాల్లో దర్శనమిచ్చే సింహాద్రి అప్పన్న, భక్తుల హృదయాల్లో భక్తి వెలుగులు నింపుతూ సింహాచలాన్ని ఆధ్యాత్మిక మహాక్షత్రంగా నిలిపారు.

## ఆర్ఎంపీ లకు వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు



**పద్మనాభం, జనవరి 05, మేజర్‌న్యూస్:** పద్మనాభం గ్రామంలో వి.ఎస్.ఎన్ రాజు తోటలో సోమవారం మండల గ్రామీణ వైద్యులకు గుండె వ్యాధులు మరియు జనరల్ వ్యాధులు గురించి వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు విజయనగరంలో ఉన్న పీ.జీ. స్టార్ హాస్పిటల్ డాక్టర్.ఎస్. వి రమణ (ఎం. ఎస్ జనరల్ సర్జన్ )మరియు డాక్టర్. ఆర్. రమేష్ (డి.ఎన్.బి. కార్యాలజిస్ట్.అనస్తియా. ఎమర్జెన్సీ జనరల్) వారిచే వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది.ఈ సదస్సు కు మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు రాలి అప్పారావు ఆధ్వర్యంలో జరిగినది. అనంతరం ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ ఎస్ వి రమణ పదవీ విరమణ అయిన సందర్భంగా పద్మనాభం గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు అందరూ ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ఎం.వి రమణ, యు. తాతబాబు,ఎం.వి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని తీర్మానం



**శృంగవరపుకోట, జనవరి 5, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్దించాలని శృంగవరపుకోట మండలంలోని కొండ మల్లెపూడి గ్రామసభలో గ్రామస్తులతో కలసి ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్ల జగన్ తీర్మానం చేయాలని పట్టుబట్టారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ గలారి బంగారయ్య, పంచాయతీ కార్యదర్శి తీర్మానం చేశారు ఈ గ్రామసభలో ఉన్న మాజీ సర్పంచ్ చల్లా వెంకట్రావు, ఉప సర్పంచ్ మిడతన పరదేశి నాయుడు ఎంపీటీసీ భర్త దాయరి నరసింహమూర్తి, వార్డు మెంబర్లు చల్లా జగన్ పెట్టిన తీర్మానానికి మద్దతుగా నిలిచారు వెంటనే పంచాయతీలో తీర్మానం చేస్తున్నట్టు సర్పంచ్ బంగారయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రకటించారు.

## జనవరి 30 నుంచి గీతంలో "షోర్" ఫెస్ట్



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 5, మేజర్‌న్యూస్:** యువతలో ప్రతిభను వెలికితీయడానికి గాను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఏటా నిర్వహించే తీరప్రాంత ఉత్సవం "షోర్‌ఫెస్ట్" ఈఏడాది జనవరి 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి వివిధ కళాశాలలో విద్యార్థులను ఆహ్వానిస్తూ సోమవారం స్థానిక సి.ఎమ్.ఆర్ షాపింగ్ మాల్ ఆవరణంలో ఫ్లాష్ మాబ్‌ను నిర్వహించారు. సంప్రదాయ గీతాలు, నృత్యాలతో పాటు లఘుచిత్రప్రదర్శన సాంకేతిక పోటీలు, వక్తృత్వ, వ్యాసరచన, క్రీడా పోటీలను ఈ తీర ప్రాంత ఉత్సవంలో భాగంగా నిర్వహించనున్నట్లు గీతం కేంపస్ లైఫ్ సహాయ డీన్ అరుణ్‌కార్తిక్ తెలిపారు.




## నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**చీపురుపల్లి జనవరి 5 మేజర్ న్యూస్:** చుట్టు పక్కల జరిగే నేరాల పట్ల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ ఎల్ దామోదరరావు అన్నారు. మండలంలోని నిమ్మలవలస గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామాల్లో గంజాయి వినియోగం, నిల్వ ఉంచడం, రవాణా చేయడం వంటి వాటి ద్వారా తీసుకునే చట్టపరమైన చర్యలను వివరించారు. అలాగే మహిళలపట్ల ప్రవర్తించే తీరు, రహదారి భద్రత, సైబర్ క్రైమ్ పట్ల ఏవిధంగా జాగ్రత్త అవసరమని అవగాహన కల్పించారు.

## బాడంగి ఎంపీపీగా యజ్జల లక్ష్మ

### – వైస్ ఎంపీపీగా పాలవలస గౌరు



**బాడంగి, జనవరి 5,మేజర్ న్యూస్ :** బాడంగి మండల పరిషత్‌లో టిడిపి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం విజయవంత మవడంతో కొత్త నాయకత్వం ఏర్పడింది. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో డిడిఓ కిరణ్ కుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తూ ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సమావేశానికి వైసీపీకి చెందిన ఎంపీటీసీలు హాజరు కాకపోగా, టిడిపికి చెందిన తొమ్మిది మంది ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఏకగ్రీవంగా బొత్సవాని వలస ఎంపీటీసీ యజ్జల లక్ష్మను ఎంపీపీగా, గజరాయనవలస ఎంపీటీసీ పాలవలస గౌరును వైస్ ఎంపీపీగా ఎన్నుకున్నారు. అనంతరం వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్. రామకృష్ణ పాల్గొన్నారు. ఎన్నికల అనంతరం ఎమ్మెల్యే బేబీ నాయన, బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు ఎంపీపీ, వైస్ ఎంపీపీలు మరియు ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు.

## రూ. 3.35 కోట్లతో రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన



**చీపురుపల్లి జనవరి 5 మేజర్ న్యూస్ :** మండలంలో సుమారు రూ. 3.35 కోట్లతో రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు సోమ వారం శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలో పలు గ్రామాలకు రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా రూ.3.35 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న మూడు ప్రధాన రహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. చీపురుపల్లి నుంచి లావేరు రోడ్డు నుండి ఎలకలపేట వరకు వయా రావివలస, ఆర్థివలస మీదుగా నిర్మించే ఈ రహదారికి రూ. 2.00 కోట్లు కేటాయించారు. చీపురుపల్లి నుంచి లావేరు రోడ్డు నుండి రావివలస రోడ్డు వరకు వయా నాగంపేట, గురనపేట మీదుగా నిర్మించే ఈ రోడ్డుకు రూ.65 లక్షలు వెచ్చించనున్నారు. గరివిడి మండలం శివరాం వద్ద పర్ల రోడ్డు నుండి ఇటకర్లపల్లి రోడ్డు వరకు దీని నిర్మాణానికి రూ. 70 లక్షలు మంజూరయ్యాయి. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు రౌతు కాము నాయుడు, ఆలయ కమిటీ ఛైర్మన్ గవిడి నాగరాజు, ఏ ఎం సీ ఛైర్మన్ రేగాన రామారావు, వైస్ ఛైర్మన్ వి.శ్రీరాములు, రామచంద్రుడు, మహంతి అప్పలనాయుడు, మణికంఠ, జనసేన నాయకులు వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు

### – నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 5, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వనగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన ఆయన ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఐవి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రాంతాల అభివృద్ధి ఎన్డీఏ కూటమి ప్రభుత్వా లక్ష్యం

### గొల్లపేట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే మాధవి



**పూసపాటి రేగ, జనవరి5, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ఎన్డీఏ కూటమి పనిచేస్తుందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. మండలంలోని పేరాపురం పంచాయతీ శివారు గ్రామీణ గొల్లపేటలో సి సి రోడ్డు నిర్మాణం తో పాటు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అదనపు ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రారంభోత్సవాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చేతులమీదుగా సోమవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఒకవైపు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూనే మరోవైపు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు కూడా పెద్దపీఠ వేస్తున్నట్లు ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామాలు నిర్లక్ష్యనికి గురయ్యాయని, గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపించేందుకు జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మాధవి గుర్తు చేశారు. నెల్లిమర్ల నియోజకవర్గం పరిధిలో ఉన్న మారుమూల గ్రామాలకు సైతం రూ.100 కోట్లను వ్యయంతో అనేక అభివృద్ధి పనులను నిర్వహించినట్లు ఎమ్మెల్యే మాధవి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధి పదంలో నడిపిస్తానన్న ఆశాభావాన్ని ఎమ్మెల్యే మాధవి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధిక, జనసేన నాయకులు కోట్ల రఘు, మండల జనసేన సమన్వయకర్త జమరాజు, మండల పార్టీ అధ్యక్షుడు జలపారి శివ, పతివాడ శ్రీనివాసరావు, సర్పంచ్ రౌతు శ్రీరామ్మూర్తి, శరత్, రమేష్ కుమార్, సతీష్, అధికార సిబ్బంది, జన సైనికులు పాల్గొన్నారు.

## పి.జి.ఆర్.ఎస్., రెవెన్యు క్లినిక్ లో వినతులు స్వీకరించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్





**విజయనగరం, జనవరి, 5: మేజర్ న్యూస్ :** సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు, రెవెన్యు క్లినిక్ కార్యక్రమంలకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఇ. మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పి.జి.ఆర్.ఎస్., రెవెన్యు క్లినిక్ లకు విశేష స్పందన లభిస్తుందని, ప్రజల నుండి వచ్చిన వినతులను, రెవెన్యూ సమస్యలపై వినతులకు సకాలంలో పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆయన ఆదేశించారు. పిజిఆర్ఎస్, రెవెన్యు క్లినిక్ కు ప్రజల నుంచి 297 వినతులు స్వీకరించారు. జిల్లా కలక్టరు ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కు ప్రజల నుండి వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజల యొక్క వినతులు పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. ప్రతి వారం పిజిఆర్ఎస్ పై సమీక్షస్తామని చెప్పారు.

ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యు క్లినిక్ కార్యక్రమంలో జాయింట్ కలక్టరు సేతు మాధవన్, జిల్లా రెవెన్యూ అదికారి మురళి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు డి.వెంకటేశ్వర రావు, రాజేశ్వరి, ప్రమీల గాంధీ, బి. శాంతి, కళావతి, సర్వే శాఖ ఎ.డి. ఆర్.విజయకుమార్, కలక్టరేటు పరిపాలనాధికారి దేవి ప్రసాద్, సి.పి.ఒ. బాలజి, జిల్లా పరిషత్ సిఇఒ బి.వి.సత్యనారాయణ, డీఈఓ మణిక్యంనాయుడు, వ్యవసాయ శాఖ జెడి, సాంఘిక సంక్షమ శాఖ డిడి అన్నపూర్ణమ్మ, బి.సి.సంక్షమ అధికారి జ్యోతిశ్రీ, పంచాయితీరాజ్ ఎస్.ఇ. ఆర్.డబ్ల్యుఎస్ ఆర్ అండ్ బి ఎస్.ఇ.లు ,మార్కఫెడ్ మేనేజరు వెంకటేశ్వరరావు, విజయనగరం, ఐ.సిడి.ఎస్. పి.డి. విమలరాణి, డిఆర్ డి ఎ పిడి శ్రీనివాస్ పాణి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జీవనరాణి, జిల్లా సమాచార పౌరసంబంధాల అదికారి పి.గోవిందరాజులు, మైక్రోఇరిగేషన్ పి.డి. లక్ష్మనారాయణ, జిల్లా అధికారులు, విజయనగరం, చీపురుపల్లి, బొబ్బిలి ఆర్.డి.ఓలు, జిల్లాలో అన్ని మండలాల తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు. అందాయి. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా డిసిఆర్బీ సిఐ ఆదాం, ఎస్సై రమేష్ నాయుడు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక సేవలో పొందిన గుర్తింపునకు స్వర్ణ నంది అవార్డులు



**శృంగవరపుకోట (మేజర్ న్యూస్):** సామాజిక సేవలో పొందిన గుర్తింపునకు మండలానికి చెందిన ఆదిమూలం రత్నావతి, ఆదిమూలం సాయికుమార్ లక్కవరపుకోట కు చెందిన నాచు సత్య దేవి లకు ఆదివారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో విశ్వజనని ఫౌండేషన్ సమక్షంలో స్వర్ణ నంది ఎక్సలెన్స్ అవార్డులను అందుకున్నారని ఆదిమూలం సాయి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఆర్యవైశ్య కమ్యూనిటీలో విజయనగరం శ్రీకాకుళం ఒడిస్సా బరంపురం మరెన్నో జిల్లాలకు వాసవి క్లబ్ లో తొలి మహిళా గవర్నర్గా సామాజిక రంగంలో తనదైన సామాజిక సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందిన ప్రముఖ సామాజికవేత్త ఆదిమూలం రత్నావతికి, పర్యావరణ పరిరక్షణలో కాలుష్యరహిత సమాజానికి పాటుపడిన ఆదిమూలం సాయికుమార్ కి, మార్కెటింగ్ రంగంలో తనకంటూ ముద్ర వేసుకున్న లక్కవరపుకోటకు చెందిన నాచు సత్య దేవికి అవార్డులతో పాటు ఘనంగా సన్మానం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వజనని ఫౌండేషన్ ఫౌండర్ ఛైర్మన్ బొగ్గరపు బ్రహ్మానందం సామాజిక రంగాల ప్రముఖులు మరియు ప్రముఖ సినీ నటులు పాల్గొని ఆమెను అభినందించారు.

# రాజ్యముద్రతో రైతుల కళ్ళల్లో ఆనందం..

**- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి..**



**నరసన్నపేట, జనవరి 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం దేవాది గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల కళ్ళల్లో వెలుగు నింపేందుకు అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసిందని అన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాలపై అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఫోటోను చూసిన రైతులు నిద్రలేని రాత్రులు గడిపారని, భూమి సరిహద్దు రాళ్లపై కూడా అప్పటి ముఖ్యమంత్రి ఫోటో ముద్రించుకోవడంతో రైతులు తమ భూమి ఏమైపోతుందనే ఆవేదన చెందారని, మనభూమిపై పులివెందుల పంచాయతీ ఉండేదని, కూటమి సర్కార్ రైతులకు మంచి చేసేందుకు రాజముద్రతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు అందజేస్తుందని, రాజముద్రతో వచ్చిన పట్టాదార్ పాస్ పుస్తకం తో రైతుల కళ్ళల్లో ఆనందం తాండవిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. లిటిగేషన్ భూముల క్రమబద్ధీకరణ, భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపిందని, కోట్ల రూపాయలు ఆదాయాన్ని వదులుకొని రైతులకు మంచి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగడం కూటమి ప్రభుత్వ విధానాలకు నిదర్శనమని అన్నారు. అవినీతి లేని ఖచ్చితమైన భూహక్కుల కల్పనలో వెబ్లాండ్ విధానం ద్వారా, ఈ కేవైసీ తో పట్టాదార్ పాస్ పుస్తకం రైతులందరికీ అందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పోతునాయుడుపేటలో ప్రభుత్వ భూమి ఆక్రమణ

**- మార్కెట్లో భూమి విలువ విలువ రూ. 30 లక్షలు పైచిలుకే - నోటీసులు ఇచ్చి మమ అనిపించిన రెవెన్యూ అధికారులు**



**సంతబొమ్మాళి, జనవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలో పోతునాయుడుపేటలో ఆర్ అండ్ బి రోడ్డుకు ఆనుకుని ఉన్న 12 సెంట్లు ప్రభుత్వ భూమిని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించుకున్నారు. పంట పొలాలకు నీరు పారే కాలువను ఆక్రమించి మట్టి వేసి ఎత్తు చేశారు. దీనిపై రైతులు ఆందోళన వ్యక్తం చేసి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. క్షత్రస్థాయిలో పరిశీలించిన రెవెన్యూ అధికారులు ఆక్రమణ వాస్తవమని తేల్చి సంబంధిత రియల్ ఎస్టేట్ వ్యాపారికి రెండుసార్లు నోటీసులను అందజేశారు. నోటీసులు ఇచ్చినా ఆక్రమణదారుడు పట్టించుకోలేదు. ఆక్రమణలను తొలగించకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. క్షత్రస్థాయిలో ఉన్న రెవెన్యూ సిబ్బంది రియల్ ఎస్టేట్ వ్యాపారితో కుమ్మక్కైపోయారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆక్రమించిన భూమి విలువ ప్రస్తుత మార్కెట్ లో సుమారురూ. 30 లక్షల పైచిలుకు వరకు ఉంటుంది. మూలపేట పోర్టు నిర్మాణం చేపట్టడంతో భూములు విలువ అమాంతంగా పెరగడంతో ప్రభుత్వ భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు కన్ను పడింది. దీనికి తోడు కొందరు క్షత్రస్థాయిలో ఉన్న అధికారులు సపోర్ట్ ఇవ్వడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు మరింత బరితెగిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు. దీనిపై వీఆర్వో సాయికుమార్ ను అడుగగా ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 183-1 లో ఆక్రమణ నిజమేనని, సంబంధిత రియల్ ఎస్టేట్ వ్యాపారికి రెండుసార్లు నోటీసులు కూడా అందజేశామని అన్నారు. త్వరలోనే ఆక్రమణలో తొలగిస్తాన్నారు.

# రాజకీయ కక్ష సాధింపుతో ఉద్యోగం నుంచి నన్ను తొలగించారు

- పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్ మహిళా కార్మికురాలి ఆవేదన
- ఉద్యోగం లేకపోతే నా కుటుంబం వీధిపాలవుతుంది
- న్యాయ పోరాటం కొనసాగిస్తా..లేకుంటే ఆత్మహత్యే నాకు శరణ్యం
- కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసిన బాధితురాలు నిర్మల



పలాస, జనవరి 5, మేజర్ న్యూస్: రాజకీయ కక్ష సాధింపు తో ఉద్యోగం నుంచి నన్ను తొలగించారు అంటూ పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్ లో పనిచేస్తున్న మహిళా కార్మికురాలు ఆవేదన వ్యక్తం చేసింది. ఉద్యోగం లేకపోతే తన కుటుంబం వీధి పాలవుతుందని కన్నీటి పర్యంతమవుతోంది. తనకు జరిగిన అన్యాయానికి న్యాయపోరాటం కొనసాగిస్తానని.. లేకుంటే ఆత్మహత్యే తనకు శరణ్యమని రోదిస్తోంది. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న కలెక్టర్ గ్రీవెన్స్ లో సోమవారం పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం గాంధీనగర్ కు చెందిన బాధితురాలు పిట్ట నిర్మల ఫిర్యాదు చేసింది. అనంతరం ఆమె మాట్లాడుతూ తాను ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్ కేంద్రంలో (క్రిస్టల్ థర్డ్ పార్టీ ఏజెన్సీలో) పారిశుద్ధ్య కార్మికురాలిగా కాంట్రాక్ట్ పద్ధతిలో రెండు సంవత్సరాలనుండి పనిచేస్తున్నానని అన్నారు. నెఫ్రాలజీ ఉద్యోగిపై తప్పుడుగా ప్రవర్తిస్తున్నానని లేనిపోని ఆరోపణలు నాపై మోపి, నాతో పని చేస్తున్న వారి సంతకాలు తీసుకొని నన్ను విధులలోకి రానివ్వకుండా చేస్తున్నారని కన్నీటి పర్యంతమవుతోంది. అధికారులు వాస్తవ పరిస్థితిని పరిశీలించి తనకు తగిన న్యాయం చేయాలని లేకుంటే ఆత్మహత్యే తనకు శరణ్యమని నిర్మల ఆవేదన వ్యక్తం చేస్తోంది.

## వార్డ్ మెంబర్ గొలివి రామారావు కృషి అభినందనీయం



**నరసన్నపేట, జనవరి 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం లోని శివనగర్ కాలనీ లోని సీనియర్ టీడీపీ కార్యకర్త గొలివి గణేష్ ఇంటి వద్ద నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరమ్మత్తులకు గురి కావడంతో నీరు బయటకు వచ్చి ఇబ్బందులకు గురౌతున్నామని స్థానిక వార్డు మెంబెర్ గొలివి రామారావు దృష్టిలో పెట్టడం జరిగింది. ఈ విషయంపై స్పందించిన రామారావు పంచాయతీ, విద్యుత్ శాఖ అధికారులతో.. సంప్రదించి సమస్యను పరిష్కరించమని కోరారు. అనంతరం ఆయా శాఖల అధికారుల ఆమోదంతో తానే పనుల దగ్గర ఉండి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరమ్మతు పనులను పూర్తిస్థాయిలో చేపట్టి సమస్యను పరిష్కరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య దగ్గర ఉండి పనులు చేపట్టి సమస్యని పరిష్కరించడంతో స్థానికులు గొలివి రామారావు ను అభినందించారు. ఈ కార్యక్రమం లో టిడిపి నియోజకవర్గ యువత అధ్యక్షులు రావాడ గణపతి, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## రైతులకు సకాలంలో ధాన్యం డబ్బులు జమ

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పాల్గొన్న శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం, జనవరి 5, మేజర్‌న్యూస్:** రైతులకు సకాలంలో ధాన్యం డబ్బులు జమ చేస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. సోమవారం శ్రీకాకుళం నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలిసి పర్యటించారు. శ్రీకాకుళం నగరం అరసవల్లి లో ఉన్న సివిల్ సప్లై గోదాం సందర్శించి సివిల్ సప్లై ద్వారా అందజేస్తున్న నిత్యవసర వస్తువులు, 20 రూపాయలకే సరఫరా చేస్తున్న గోధుమపిండి, హైదరా వస్తువుల నాణ్యతను, స్టాకు వివరాలను రికార్డులను పరిశీలించారు. రేషన్ ద్వారా అందిస్తున్న నిత్యవసరాల నాణ్యతను, వెయిటేజ్ పరిశీలించారు. శ్రీకాకుళం రూరల్ మండలం అప్పంగి పంచాయితీ పరిధిలో రైతులతో మాట్లాడారు. ధాన్యం సేకరణలో రైతులకు సకాలంలో డబ్బులు జమ చేస్తున్నామని పేర్కొన్నారు. పలువురు రైతులు మంత్రి మనోహర్ తో మాట్లాడారు. గార మండలం జొన్నలపాడు వద్ద రైస్ మిల్లును ఆకస్మికంగా సందర్శించి ధాన్యం సేకరణ వివరాలను పరిశీలించారు, నేర మండలం గొంటి పంచాయితీ రైస్ మిల్లును సందర్శించి ధాన్యం సేకరణ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కల్లాలను సందర్శించి రైతులతో మాట్లాడి ధాన్యం సేకరణ విధానంపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. గార మండలం రామచంద్రాపురం పంచాయతీలో నిర్వహించిన సమావేశంలో మంత్రి మనోహర్ రైతులకు ధాన్యం సేకరణ లో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని వివరించారు. అనంతరం నిర్వహించిన మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో రాజముద్ర తో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ సకాలంలో రైతుల ధాన్యానికి డబ్బులు జమ చేస్తున్నామని పేర్కొన్నారు. రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తూ కొత్త రాజముద్రలతో ముద్రించిన పాస్ పుస్తకాలను రైతులకి అందజేశారు. సివిల్ సప్లై ఎండి డిల్లేశ్వరరావు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ డి పృధ్వీరాజ్, డిసిసిబి చైర్మన్ కోన తాతారావు, ఆర్డీవో సాయి ప్రత్యూష, తెదేపా సీనియర్ నాయకులు, కుటమీ నాయకులు, శ్రీకాకుళం గార తాసిల్దార్లు గణపతి, చక్రవర్తి, సివిల్ సప్లై డిఎం వేణుగోపాల్, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు, రైతులు, జనసేన నాయకులు, రూరల్ గార మండల తెదేపా నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే డైరీ - పలాస



**పలాస, జనవరి 5, మేజర్ న్యూస్:** పలాస శాసనసభ్యులు గౌతు శిరీష మంగళవారం కార్యక్రమాల వివరాలు. ఉదయం 10.00 గంటలకు పలాస మండలం కేదారిపురం గ్రామంలో నూతన రైతు సేవా కేంద్రం ప్రారంభించి అనంతరం నియోజకవర్గ పరిధిలో గల వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11.00 గంటలకు పలాస మండలం అమలకుడియా లో జరిగే రెవెన్యూ సదస్సు మరియు కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4.00 గంటలకు వజ్రపుకొత్తూరు మండలం పాత టెక్కలి పంచాయతీ మదేవానిపేట లో అమ్మవారి దర్శనం కార్యక్రమం లో పాల్గొంటారు.

## సైనిక్ ప్రవేశ పరీక్షకు విశేష స్పందన




**శృంగవరపుకోట, జనవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలోని తెన్ను బొడ్డవర వద్ద గల వరలక్ష్మ కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సు (డిగ్రీకళాశాల) లో నిర్వహించిన ఉచిత నమూనా సైనిక్ ఎంట్రన్స్ పరీక్షకు విశేషస్పందన లభించిందని ప్రిన్సిపాల్ డా మిత్తిరెడ్డి వెంకట రమణ సోమవారం తెలిపారు. పరీక్షకు 90 మంది పేర్లు నమోదు చేసుకొనగా 80 మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. పరీక్ష నిర్వహించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు కాలేజీ పౌండర్ పాట్నూరు వరలక్ష్మ, మరియు కరస్పాండెంట్ అయిన కోలపర్తి రాజేంద్రప్రసాద్ ధన్య వాదములు తెలిపారన్నారు.

## ఉత్తమ కార్యకర్త జ్ఞాపికలు అందజేత

### - ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



**ఆరిలోవ, జనవరి 5, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించిన విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలకు జ్ఞాపికలు అందజేశారు. 13 వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా బూత్ కన్వీనర్ లు, యూనిట్ ఇంచార్జ్ లు, క్లస్టర్ ఇంచార్జి సమక్షంలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం పరిపాలన గురించి ప్రజల అభిప్రాయాలను మై టీడీపి యాప్ నందు నమోదు చేసి ప్రతిభ కనబరిచిన వారికి శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వెలగపూడి ప్రతాపరుద్ర, వార్డు కార్పొరేటర్ ల్లా సునీత సత్యనారాయణ చేతుల మీదగా జ్ఞాపికలను 13 వ వార్డు టిడిపి అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి పొత్రకశీడ ధర్మారావు,ఓశెట్టి పైడిరాజు, మచ్చ జ్యోతమ్మ, కర్రి మణి, కల్లూరి వెంకటేష్ లకు ఉత్తమ కార్యకర్త జ్ఞాపికలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి టి. బాలస్వామి, ఉపాధ్యక్షులు కిల్లం శెట్టి శ్రీనివాస్, వార్డు మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, కుర్రి లక్ష్మ, మజ్జి శ్రీదేవి,గలాల రమణమూర్తి, పేపకాయల పుష్ప లత, రామచంద్ర, రెడ్డి సత్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతి ప్రధానం చేసిన ఎమ్మెల్యే

### - వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్



**ఆరిలోవ, జనవరి 5, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,9 వ వార్డు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ 9 వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో పెదగదిలి అపోలో హాస్పిటల్ పక్కన ఉన్న గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కి 8 టీం లు పాల్గొనగా అందులో విజేతలు గా సంజయ్ గాంధీ కాలనీ టీం నిలిచింది. రన్నారప్ గా విశాలాక్ష నగర్ టీం గెలుచుకున్నారు. విజేతలకు తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మొమంటో ను అందజేసి యువత ఫిజికల్ ఫిటినెస్ ఉండాలని క్రీడలలో ఉత్సాహం చూపించాలని క్రీడకారులనుఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జి బాదరు బాలరాజు, శీరపు సూరిబాబు, మారుపిల్లి చిన్నారావు, అరినేచర్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాపురం సర్పంచ్ పై కలెక్టర్ కు ఫిర్యాదు



**పద్మనాభం, జనవరి 5, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామ పంచాయతీ గ్రామ సర్పంచ్ విధులకు గైరుహాజరు అవుతున్న విషయం మరియు వార్డు సభ్యుల సంతకాలు ఫోర్జరీ చేసిన గ్రామ పంచాయతీ సర్పంచ్ మొకర లక్ష్మ భవాని తండ్రి మొకర అప్పలనాయడు (ఉరఫ్ అన్నమయ్య) పై చర్యలు తీసుకోమని కోరుట గురించి విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు ఇవ్వడం జరిగినది. పద్మనాభం మండలం లోని కృష్ణాపురం గ్రామ పంచాయతీకి చెందిన వార్డు సభ్యులు మాట్లాడుతూ మా గ్రామ పంచాయతీలో సర్పంచ్ మొకర లక్ష్మ భవానికి 2024 ఫిబ్రవరి 14న బోని సురేష్ తో వివాహం అయినది. నాటి నుండి ఆమె భర్తతో పాటు హైదరాబాదులో ఉంటున్నారు. ఆనాటి నుండి విధులకు ఆమె హాజరు కావడం లేదు. మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సమావేశాములకు మాత్రమే ఆమె హాజరవుతున్నారు. ఈకారణంగా గ్రామ పంచాయతీ పరిపాలనలో సర్పంచ్ తండ్రి అయిన మొకర అప్పలనాయడు (ఉరఫ్ అన్నమయ్యా) అజమాయిషీ, పెత్తనం ఎక్కువవుతుంది. సర్పంచ్ గ్రామ పంచాయతీ రోజువారీ కార్యకలాపాలకు నేరుగా విధులకు హాజరు కాకపోవడం ఇది ఏపీ పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 36(6) మరియు సెక్షన్ 45 ప్రకారం విదులను నిర్వర్తించకపోవడం మరియు విధులను నిర్లక్ష్యం చేయడం లేదా దుర్వినియోగం చేయడం కిందకు వస్తుంది. అన్ని రోజుల పాటు సర్పంచ్ విధులకు హాజరు కానప్పుడు ఆబాధ్యతలను ఉప సర్పంచ్ కు అప్పగించాల్సి ఉన్నా అప్పగించలేదు. ఈ కారణంగా గ్రామ పంచాయతీ పరిపాలన వ్యవహారాలలో సర్పంచ్ తండ్రి మొకర అప్పలనాయడు (ఉరఫ్ అన్నమయ్య) పెత్తనం ఎక్కువ అవుతుంది. 2024 లో 15వ ఆర్థిక సంఘం నిధులతో మంచినీటి పైపులైను మరమ్మతు పనులు చేయుట గురించి పంచాయతీ సమావేశంలో ప్రతిపాదించారు. సదరు పనికి మావార్డు సభ్యులం ఆమోదించలేదు. కానీ సదరు తీర్మానంలో మావార్డు సభ్యులలో టి.రమేష్ (మూడవ వార్డు), ఎం. వరలక్ష్మ (4వ వార్డు), బి. పైడిరాజు(5వ వార్డు), పి.గౌరి(9 వ వార్డు), పి.సూరిబాబు (10వ వార్డు) వార్డు సభ్యుల సంతకాలను ఫోర్టరీ చేశారు. చాలా పనులను తీర్మానం చేయకుండా కూడా చేపడుతున్నారు. నిధులను దారి మళ్లించి దుర్వినియోగం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. సర్పంచ్ తండ్రి మొకర అప్పలనాయడు (ఉరఫ్ అన్నమయ్యా) పంచాయతీ కార్యదర్శిని కూడా భయపెట్టి గ్రామ పందాయతీ మినిట్స్ పుస్తకాన్ని తీసుకొని సంతకాలు ఫోర్జరీ చేయించారు. కావున పై వ్యవహారాలపై తమరు జిల్లా అథరిటీ గా తగు దర్యాప్తు చేసి విధులకు హాజరు కాని సర్పంచ్ స్థానంలో ఉప సర్పంచ్ కు బాధ్యతలు అప్పగించడానికి తగిన చర్యలు తీసుకొంటూ, గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేయడానికి తీర్మానం పుస్తకంలో మావార్డు సభ్యుల సంతకాలను ఫోర్జరీ చేసిన వ్యవహారంపై తగు విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు వార్డు సభ్యులు తెలిపారు.

# సామాజిక సేవలో పొందిన గుర్తింపునకు స్వర్ణ నంది అవార్డులు



**శృంగవరపుకోట, జనవరి 5, మేజర్‌న్యూస్:** సామాజిక సేవలో పొందిన గుర్తింపునకు మండలానికి చెందిన ఆదిమూలం రత్నావతి, ఆదిమూలం సాయికుమార్ లక్కవరపుకోట కు చెందిన నాచు సత్య దేవి లకు ఆదివారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో విశ్వజనని ఫౌండేషన్ సమక్షంలో స్వర్ణ నంది ఎక్సలెన్స్ అవార్డులను అందుకున్నారని ఆదిమూలం సాయి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆర్యవైశ్య కమ్యూనిటీలో విజయనగరం శ్రీకాకుళం ఒడిస్సా బరంపురం మరెన్నో జిల్లాలకు వాసవి క్లబ్ లో తొలి మహిళా గవర్నర్గా సామాజిక రంగంలో తనదైన సామాజిక సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందిన ప్రముఖ సామాజికవేత్త ఆదిమూలం రత్నావతికి, పర్యావరణ పరిరక్షణలో కాలుష్యరహిత సమాజానికి పాటుపడిన ఆదిమూలం సాయికుమార్ కి, మార్కెటింగ్ రంగంలో తనకంటూ ముద్ర వేసుకున్న లక్కవరపుకోటకు చెందిన నాచు సత్య దేవికి అవార్డులతో పాటు ఘనంగా సన్మానం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వజనని ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ బొగ్గరపు బ్రహ్మానందం సామాజిక రంగాల ప్రముఖులు మరియు ప్రముఖ సినీ నటులు పాల్గొని ఆమెను అభినందించారు.

# భూ సమస్యల్లో దళారుల ప్రమేయం సహించం





మొదటిపేజీ తరువాయి

దళారులు లేదా రాజకీయ నాయకులు సూచించిన వారినే అర్జీలు నమోదు చేస్తామంటూ రెవెన్యూ సిబ్బంది వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే సస్పెన్షన్‌కు కూడా వెనుకాడబోమని ఆయన తేల్చి చెప్పారు. సోమవారం కలెక్టరేట్ వీసీ హాలులో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌లో జాయింట్ కలెక్టర్ . మయూర్ అశోక్‌తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్, తహసీల్దార్లు, డివిజన్ స్థాయి రెవెన్యూ అధికారులను ఉద్దేశించి కీలక ఆదేశాలు జారీ చేశారు. భూములకు సంబంధించిన సమస్యలను వీలైనంత వరకు రెవెన్యూ క్లినిక్‌లలోనే పరిష్కరించాలని, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పరాదని సూచించారు. ఉద్దేశపూర్వకంగా ఫైళ్లను ఆలస్యం చేయడం సరికాదన్నారు. దళారులు, మధ్యవర్తుల మాటలకే ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని, ఇది పూర్తిగా తప్పు విధానమని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రతి వ్యక్తిని గౌరవంగా చూసి, వారి వినతులను తప్పనిసరిగా స్వీకరించాలని ఆదేశించారు. సమస్యలను సమగ్రంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. డిజిటల్ అసిస్టెంట్లు డాక్యుమెంట్లు లేవని చెప్పి అర్జీలను తిరస్కరించకూడదని స్పష్టం చేశారు. కనీసం సర్వే నెంబర్ ఉన్నా తప్పనిసరిగా అర్జీ నమోదు చేసి రిజిస్టర్ చేయాలని సూచించారు. భూ సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు తెలిపారు. రెవెన్యూ క్లినిక్‌లో 137 వినతులు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కొనసాగిన రెవెన్యూ క్లినిక్‌లో విశాఖపట్నం, భీమిలి ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాథుర్, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు. ప్రజలను కూర్చోబెట్టి సావధానంగా సమస్యలను విన్న అధికారులు, అక్కడికక్కడే వివరాలు సేకరించి పరిష్కార చర్యలను వివరించారు. సర్వే, 22ఏ జాబితా నుంచి తొలగింపు, భూముల క్రమబద్ధీకరణ, మ్యుటేషన్ తదితర అంశాలకు సంబంధించిన 137 వినతులు రెవెన్యూ క్లినిక్‌లో స్వీకరించారు. సాధారణ పీజీఆర్ఎస్‌కు 207 వినతులు అదే రోజు కలెక్టరేట్ మీటింగ్ హాలులో నిర్వహించిన సాధారణ పీజీఆర్ఎస్‌లో ప్రజలు వివిధ సమస్యలపై 207 వినతులు సమర్పించారు. వీటిలో జీవీఎంసీకి సంబంధించినవి 90, పోలీస్ విభాగానికి చెందినవి 21, ఇతర శాఖలకు చెందినవి 96 ఉన్నాయి. జిల్లా కలెక్టర్‌తో పాటు పీజీఆర్ఎస్ నోడల్ అధికారి శేష శైలజ, జీవీఎంసీ ఏడీసీ సత్యవేణి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పీజీఆర్ఎస్‌లో పాల్గొని, సంబంధిత వినతులపై తక్షణ చర్యలు చేపట్టారు.




## అనకాపల్లి మండలం కొత్తూరులో నూతన ఆర్డీవో కార్యాలయ భవనం ప్రారంభం



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 05, మేజర్‌న్యూస్:** అనకాపల్లి మండలం కొత్తూరులో నూతనంగా నిర్మించిన అనకాపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయా భవనాన్ని సోమవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర ఎక్సయిజ్, భూగర్భ గనులు శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర హెూం శాఖ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత,జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఉదయం నుండి అనకాపల్లి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. 18 నెలల్లో రెవెన్యూ లో అనేక సంస్కరణలు తీసుకువచ్చామన్నారు, అవన్నీ క్షత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత అధికారులదేనన్నారు. పేద ప్రజల కాంక్షను కాపాడాలని వంశపారపర్య ఆస్తుల రిజిస్ట్రేషన్ ను తక్కువ ధర కేటాయించామన్నారు. గత ప్రభుత్వం ప్రజల నుండి భూమిని లాక్కోవడం తప్ప మంచి చేసిందేలేదన్నారు, గత ప్రభుత్వం చేపట్టిన ల్యాండ్ టైటిల్ ఆక్ట్ ను రద్దు చేశామన్నారు. నూతన సంస్కరణలతో ఎటువంటి వివాదాలకు తావులేకుండా చాలా పగడ్బందీగా రీ సర్వే 2.0 ను తీసుకువచ్చామన్నారు. ఈ సర్వే చేపడుతున్న గ్రామాల్లో గ్రామ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించేలా చర్యలు చేపడుతున్నామన్నారు, రీసర్వే అనంతరం అతివేగంగా లబ్ధిదారుడు ఇంటికే పాస్ పుస్తకాలు అధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు . రాష్ట్రాన్ని అగ్రస్థానానికి తీసుకువెళ్లడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అనేక కొత్త సంస్కరణలు చేపడుతున్నారన్నారు. ఉత్తరాంధ్ర ముఖద్వారం అనకాపల్లి జిల్లా కు అనేక పరిశ్రమలు రానున్న నేపథ్యంలో జిల్లా అద్భుతంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడే రాష్ట్రంలో ఒక అద్భుతమైన విమానాశ్రయం ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్పించారన్నారు, అప్పుడే భోగాపురం నిర్మాణానికి శంకుస్థాపన చేసాం అన్నారు, అప్పటి ప్రభుత్వం ఎయిర్ పోర్టును ఆపడానికి కోర్టులో కేసులు వేయించాడు, భూములు ఇవ్వకుండా ఆపడానికి అక్కడ ప్రజలను రెచ్చగొట్టే చర్యలు చేపట్టారన్నారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 18 నెలల్లోనే 90 శాతం పనులు పూర్తి చేశామన్నారు. విశాఖ సమ్మిట్ లో వచ్చిన పెట్టుబడులు 2028 కల్లా ఇంప్లిమెంటేషన్ జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కూటమి పార్టీ నేతలు అంతా సమిష్టిగా కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయానికి ఆనుకొని ఉన్న కోత్తురు గ్రామ పంచాయితీ పరిధిలో ని డంపింగ్ యార్డ్ గా ఉన్న స్థలాన్ని లారస్ కంపెనీ వారి సహారకారంతో కార్పొరేట్ సామజిక బాధ్యత నిధుల (సి ఎస్ ఆర్ ) తో సుమారు 2.5 కోట్ల తో నిర్మించిన వాకింగ్ ట్రక్ ప్రారంభించరు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం వద్ద పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అనకాపల్లి మండలానికి చెందిన స్వచ్ఛ రాధాన్ని ప్రారంభించారు . కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యన్నారాయణ రావు, అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, అనకాపల్లి డి.ఎస్పీ శ్రావణి, జిల్లా పంచాయతీ అధికారి సందీప్, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మెన్లు పీలా గోవిందా సత్యనారాయణ, బత్తుల తతీయ్య బాబు, కుమార్, డీసీ ఎం ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, రెవిన్యూ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు .

# తెలుగు భాష, సంస్కృతుల పరిరక్షణే మనందరి బాధ్యత

**– పాఠశాలల్లో తెలుగు తప్పనిసరి కావాలి – ःఅమ్మ-నాన్నः పిలుపులోని మాధుర్యం మమ్మీ-డాడీలో ఉండదు – గుంటూరులో ఘనంగా ముగిసిన 3వ ప్రపంచ తెలుగు మహాసభలు : స్పీకర్ అయ్యన్నపాత్రుడు**





**నర్సీపట్నం, జనవరి 5, మేజర్‌న్యూస్:** తెలుగు భాషను పరిరక్షించుకోవడం, మన సంస్కృతి సంప్రదాయాలను భావి తరాలకు అందించడం ప్రతి తెలుగువాడి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. గుంటూరు వేదికగా మూడు రోజుల పాటు అట్టహాసంగా సాగిన 3వ ప్రపంచ తెలుగు మహాసభలు ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక ఈ మహాసభల వేదికకు స్వర్గీయ ःనందమూరి తారక రామారావుः గారి పేరు పెట్టడంపై స్పీకర్ హర్షం వ్యక్తం చేశారు. విశ్వవ్యాప్తంగా తెలుగువాడి గొప్పతనాన్ని చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు గారి సమక్షంలోనూ తెలుగువారి ఆత్మగౌరవం విషయంలో ఎన్టీఆర్ రాజీపడలేదని, పార్టీ పేరులోనే ःతెలుగుःను పెట్టుకున్న మహెూన్నత వ్యక్తి అని స్పీకర్ గారు ప్రశంసించారు. పరభాషా వ్యామోహం వీడాలి ప్రస్తుత సమాజంలో పిల్లలు పరభాషా వ్యామోహంలో పడి మాతృభాషకు దూరమవుతున్నారని స్పీకర్ ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మ-నాన్న అనే పిలుపులో ఉన్న మాధుర్యం, ఆప్యాయత.. మమ్మీ-డాడీ అనే పిలుపుల్లో ఉండదని తల్లిదండ్రులు గ్రహించాలన్నారు. ఇంట్లో పిల్లలతో తెలుగులోనే మాట్లాడాలని, భోజన సమయంలో సెల్ ఫోన్లను పక్కనపెట్టి కుటుంబ సభ్యులతో గడపాలని హితవు పలికారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం సంక్రాంతి, ఉగాది, శ్రీరామనవమి వంటి పండుగల ప్రాభవం తగ్గుతుండడం, మన తెలుగు సంవత్సరాదిని మర్చిపోయి డిసెంబర్ 31 వేడుకలకు ప్రాధాన్యత ఇవ్వడం విచారకరమన్నారు. అలాగే కనుమరుగవుతున్న సత్యహరిశ్చంద్ర, రామాంజనేయ యుద్ధం వంటి పద్య నాటకాలను పునరుద్ధరించాల్సిన ఆవశ్యకత ఉందని నొక్కి చెప్పారు. విదార్థులకు సమగ్ర వికాసం అవసరం రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్, కాన్వెంట్ అనే తేడా లేకుండా ప్రతి పాఠశాలలో తెలుగు భాషను తప్పనిసరి పాఠ్యాంశం చేయాలని స్పీకర్ అభిప్రాయపడ్డారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, యోగా, ఎన్.సి.సి, రెడ్ క్రాస్ వంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. సుమారు 35-40 దేశాల నుండి ప్రతినిధులను రప్పించి, ఈ మహాసభలను విజయవంతం చేసిన నిర్వాహకులు గజల్ శ్రీనివాస్ మరియు వారి బృందాన్ని స్పీకర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ముఖ్యంగా అమరావతి గీతాలాపన నృత్య ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకుంది.

# రాక్షసుడు పాలించి రాష్ట్రాన్ని నాశనం చేశాడు

**– అధిక సశీఖ్యలో యువత కు ఉద్యోగాలు : ఎం.పి. సి.ఎమ్ రమేష్**





**నక్కపల్లి, జనవరి 5, మేజర్‌న్యూస్:** నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అర్హులకి రాజ ముద్రలతో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు మంత్రులు, ఎంపీ అందచేశారు.ఈ సందర్భశీగా రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ రాక్షసుడు పాలించి రాష్ట్రాన్నిసర్వనాశనం చేశాడని అన్నారు.సోమవారం నక్కపల్లిలో హెూంమంత్రి అనిత అధ్యక్షతన నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 30 ఏళ్ల రాష్ట్రాన్ని వెనక్కి నెట్టేసాడని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇచ్చినా మాట ప్రకారం రాజముద్ర కలిగినాపట్టాదారు పాస్ పుస్తకాల ను రైతులకు పంపిణీ చేస్తున్నా అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో కూటమి ప్రభుత్వం 2.05లక్షల కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.మన తాత తండ్రులు ఇచ్చిన ఆస్తులకు సంబంధించిన పాసుపుస్తకాల మీద గతంలో జగన్ ఫోటోలు ముద్రించుకున్నాడన్నారు. ఒక్క పాయకరావుపేట నియోజకవర్గంలో 26 వేలు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ సంవత్సరశీ రెవెన్యూ ప్రక్షళన సంవత్సరం:హెూం మంత్రి వంగలపూడి అనిత ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ గతంలో రైతులు రెవెన్యూ సమస్యలతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ ముందుకు వచ్చిందని చెప్పారు. వంద అర్జీల్లో 80 భూ సమస్యలేనని తెలిపారు. గత ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై మాజీ సీఎం ఫోటో వేసి, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను ఇప్పుడు అందిస్తున్నామని తెలిపారు. ఈ పాస్ పుస్తకాలపై క్యూఆర్ కోడ్ ఉండటంతో ఎలాంటి మోసాలకు అవకాశం ఉండదన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్, బొమ్మల పరిశ్రమలు రానున్నాయని చెప్పారు. ఈ సంవత్సరాన్ని రెవెన్యూ ప్రక్షళన సంవత్సరంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అడ్డరోడ్డు జంక్షన్‌లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సిఎస్ఆర్ నిధులతో 2,600 సైకిళ్లు అందిస్తున్నామని చెప్పారు. ఎవరూ చదువులు మధ్యలో ఆపకూడదని, ఉన్నతంగా చదువుకొని మహెూన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షంచారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో 2600 మంది విద్యార్థులకు మంత్రులు సైకిల్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమము లో తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా అధ్యక్షులు తాతయ్యబాబు,సెక్రటరి లాలం కాసీనాయుడు,కే.నూక రాజు,నియోజకవర్గ కన్వినర్ కొప్పిసెట్టి వెంకటేష్ ,మండలాద్యక్షలు గింజల లక్ష్మణరావు,పద్దు,జనసేన నాయకులు తోట నగేష్, పిఏసియస్ ఛైర్మన్లు కొప్పిసెట్టి బుజ్జి,దార్ల కృష్ణ,పెద్దిరెడ్డి చిట్టిబాబు,కాశీ విశ్వనాధం,అబద్దం నల్లాల వెంకటరాజు,కోసూరి శ్రీను, గోసల తాతారావు,శ్రీకాంత్ ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.




## కోటి 60లక్షలతో నిర్మించిన మ్యూజియం నేడే ప్రారంభం



**సీతంపేట జనవరి 5 మేజర్ న్యూస్ :** ఎపుడా ఎపుడా అని ఎదురు చూస్తున్న సుమారు కోటి 60లక్షలతో నిర్మించిన మ్యూజియం మంగళ వారం ప్రారంభం కానుంది. టూరిజం ద్వారా నిధులు మంజూరు అయ్యాయి. స్థానిక పిఎంఆర్సిలో నిర్మించిన భవనంలో గిరిజనులు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వారి జీవనవిధానంలో వాడిన అన్ని రకాల పనిముట్లును మ్యూజియంలో భద్రత పర్చానున్నారు.భావితరాలకు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు పరిచయం చేయాలని ఐటీడీఏ టూరిజం ద్వారా రూప కల్పన చేసింది. ఐటీడీఏ ఏపిఓ చిన్న బాబు ఏర్పాట్లు పర్యవేశిస్తున్నారు. గిరిజన సంక్షమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, స్థానిక ఎమ్మెల్యే జయకృష్ణ చేతులు మీదుగా మ్యూజియం ప్రారంభం కానుందని ఐటీడీఏ వర్గాలు తెలిపాయి.

# ప్రతీ ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం చూపడమే లక్ష్యం

### - అర్జీ పరిష్కారం అయిన తదుపరి అధికారులు పిర్యాదు దారులతో మాట్లాడాలి

### - అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ - జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, జనవరి 05:మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి ఆదేశించారు. సోమవారం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో తాజాగా నిర్వహించిన వారాంతపు నివేదికల సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్, మున్సిపాలిటీ, డి.డి. ట్రైబల్ వెల్ఫేర్, ఏపీఈపీడీసీఎల్ మరిన్ని శాఖల పనితీరును విశ్లేషించారు. సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుండి సేకరించిన ప్రతి అర్జీని, అదే వారం శనివారం సాయంత్రానికి కచ్చితంగా పూర్తి చేయాలని అధికారులు గడువు విధించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం వహించే సిబ్బందిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కేవలం కాగితాల మీద సమస్య పరిష్కారమైందని చూపితే సరిపోదని, పరిష్కారం చూపిన ప్రతి అంశంపై సంబంధిత లబ్ధిదారునితో నేరుగా మాట్లాడాలని అధికారులను ఆదేశించారు. పరిష్కారం పట్ల లబ్ధిదారుడు సంతృప్తిగా చెందారా లేదా అనే అంశాన్ని ఆరా తీసి నివేదికల్లో పొందు పరచాలన్నారు. అర్జీదారుడితో ఎవరు మాట్లాడారు. ఏ ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించారు వంటి వివరాలను రికార్డుల్లో స్పష్టంగా పొందుపరచాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు నాణ్యమైన పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో ప్రతి శాఖాధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అధికారి హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రా రెడ్డి, డిఆర్డిఎ పిడి సుధా రాణి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి భాస్కరరావు, డిసిహెచ్ఎస్ నాగభూషణ రావు వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

# దేశంలోనే విద్యుత్ ఛార్జీలు తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే..

- యూనిట్ కు 13 పైసలు విద్యుత్ ఛార్జీలు తగ్గింపు - మన్యం జిల్లాలో 76 వేల 752 పాస్ పుస్తకాలు పంపిణీ

- రైతుల భూ హక్కులకు మరింత భద్రత కే పాస్ పుస్తకాలు పంపిణీ - సోలార్ రూఫ్ టాప్ లకు లబ్ధిదారులకు రాష్ట్ర సబ్సిడీ 20 వేల రూపాయలు మంజూరు

- రాష్ట్ర స్త్రీ శిశు , గిరిజన సంక్షమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి - మక్కువలో 53 లక్షలతో నూతన విద్యాశాఖ కార్యాలయానికి శంకుస్థాపన





**మక్కువ, జనవరి 5, (మేజర్ న్యూస్) :** దేశంలోనే విద్యుత్ ఛార్జీలను తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర స్త్రీ శిశు , గిరిజన సంక్షమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. సోమవారం నాడు సాలూరు నియోజకవర్గం పరిధిలోగల మక్కువ మండల కేంద్రంలో 53 లక్షల తో నూతనంగా నిర్మించ తలపెట్టిన మండల విద్యాశాఖ కార్యాలయానికి మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. అనంతరం మక్కువ మండల పార్టీ అధ్యక్షలు గుల్ల వేణుగోపాలనాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలకు విద్యుత్ చార్జీల నుండి ఉపశమనం కల్పించేందుకు ప్రతి యూనిట్కు 13 పైసల వంతున చార్జీలు తగ్గింపు చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని ఆమె అన్నారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపై 32 వేల కోట్ల భారాన్ని మోపితే , తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే విద్యుత్ చార్జీలను తగ్గించిందని ఆమె తెలిపారు. రైతులకు సంబంధించిన భూ హక్కులకు మరింత భద్రత కల్పించే దిశగా తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆమె అన్నారు. ఇందులో భాగంగా రాజ సముద్రతో కూడిన పాస్ పుస్తకాలు రైతులకు అందించడం జరుగుతుందన్నారు. మన్యం జిల్లాలో 76 వేల 752 రైతులకు పారదర్శకంగా పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ మేరకు సాలూరు నియోజకవర్గం పరిధిలో గల రైతులకు 14 వేల 56 పాస్ పుస్తకాలు , పార్వతీపురం నియోజకవర్గం పరిధిలో 22 వేల 197 పాస్ పుస్తకాలు , కురుపాం నియోజకవర్గ పరిధిలో గల రైతులకు 16 వేల 399 పాస్ పుస్తకాలు, పాలకొండ నియోజకవర్గం పరిధిలో గల రైతులకు 24 వేల 100 పాసు పుస్తకాలు రాజ్య ముద్రతో పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రైతులకు సంబంధించిన పాస్ పుస్తకాలపై తమ నాయకుడు ఫోటో ముద్రించుకోగా , తమ ప్రభుత్వం హయాంలో రైతు భూహక్కులకు పూర్తి భద్రత కల్పిస్తూ రాజ్యముద్ర తో కూడిన పాస్ పుస్తకాలు అందించడం రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆమె అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నడిపిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. రిన్యూవబుల్ ఎనర్జీకి ప్రాధాన్యం ఇస్తూ , సోలార్ పవర్ వినియోగాన్ని పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆమె తెలిపారు. ఇందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్లు మంజూరు చేయడం జరిగిందని ఆమె స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు కేంద్ర సబ్సిడీతో పాటు , అదనంగా మరో 20 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సబ్సిడీ అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మక్కువలో రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి మక్కువ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ అర్జునరావు, తహాశీల్దార్ భరత్ కుమార్ , ఏపీవో , శంబంగి ఈశ్వరమ్మ తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే మక్కువ మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు దాసరి కేశవరావు , డాక్టర్ వి మల్లేశ్వరరావు , కొయ్యన కాశినాయుడు , మత్స భాస్కరరావు , చొక్కాపు బుచ్చినాయుడు , తదితర నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## కొటికిపెంట పంచాయతీలో పారిశుధ్యం పనులు



**పాచిపెంట, జనవరి 5, మేజర్ న్యూస్ :** పాచిపెంట మండలం కొటికి పెంట పంచాయతీలో గల గరేళ్ళవలస, కోడికాళ్ళవలస గ్రామాల్లో పారిశు ద్యం పనులు సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో చురుగ్గా సాగుతున్నాయి. సోమవారం సర్పంచ్ కొంతమంది పారిశుధ్య కార్మికులను సాలూరు పట్టణం నుంచి తీసుకొచ్చి పనులు చేపట్టారు. సంక్రాతి పండగ సందర్భంగా ముందు జాగ్రత్తల చర్యలలో భాగంగా కాలువుల్లో పేరుకు పోయిన పూడికలను తీయించి గ్రామాలకు దూరంగా పారబోయించారు. ఏటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలుగా తాను పారిశుధ్యం పనులు చేపడుతున్నానని ఆయన విలేకరులకు తెలిపారు. పంచాయతీ అధికారులకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా సర్పంచ్ అప్పలనాయుడు కోరారు. ఇంట్లో చెత్తను పోగు చేసి దూరంగా పారబోయాలని కాలువల్లో పారబోయడం సరికాదని అన్నారు. పంచాయతీ అభివృద్ధికి ప్రజల సహకరించాలని వ్యాధులకు దూరంగా ఉండాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## శక్తి టీమ్ అవగాహనా కార్యక్రమం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మహిళలు, బాల బాలికల రక్షణ కొరకు రూపొందించబడిన శక్తి యాప్ యొక్క ఉపయోగాలపై అవగాహన కార్యక్రమాన్ని పాలకొండ శక్తి టీమ్ ఆధ్వర్యం లో పాలకొండ టౌన్లో డిఎవి పబ్లిక్ స్కూల్ అన్నవరం, కొండాపురం ఎంపీపీ స్కూల్, కళాశాల లలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ ఏఎస్ఐ ఝూన్సీ బాయి,మరియు ప్రకృతాంబ మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణ కొరకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఆపదలో ఉన్న సమయంలో 112 నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందగలరని చెప్పారు. సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల పై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ మంచి, చెడులను గుర్తించి, తల్లితండ్రులను, పెద్దవారిని, ఉపాధ్యాయులను గౌరవిస్తూ మంచి నడవడికతో బాధ్యతగల పౌరులుగా ఎదగాలని ఆకాక్షంచారు. బాలబాలికల రక్షణ కోసం 181 సైబర్ క్రైమ్ కొరకు 1930,మాదకద్రవ్యాలు 1972 నంబర్లను సంప్రదించాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, మహిళా ఏఎస్ఐ జి.ఝూన్సీ భాయ్, ప్రకృతంబ ,కానిస్టేబుల్స్ గిరి, రాము, శోభారాణిలు పాల్గొన్నారు.

## బాలబాలికలకు పెన్నులు పంపిణీ



**సీతంపేట జనవరి 5 మేజర్ న్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే జయకృష్ణ సూచనలు మేరకు సోమవారం స్థానిక ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాల విద్యార్ధులకు టిడిపి నియోజక వర్గ ఐటీడీఏ ఫిశీ ఆర్డినేటర్ ఇమరిక పవన్ 48బాలబాలికలకు పెన్నులు అందించారు. బాగా చదువుకోవాలని ఆకాక్షంచారు. హెచ్ ఎం ప్రభాకర రావు తో పాటు ప్రసాద్ బి ఎల్ నాయుడు, తదితర ఉపాధ్యాయులు,కూటమి నేతలు చంద్ర శేఖర్, సంతోష్, బాలరాజుతదితరులు పాల్గొన్నారు.

# భోగాపురం విమానాశ్రయం క్రెడిట్ జగన్మోహన్ రెడ్డిదే

## – కూటమి నాయకులు రాజకీయ డ్రామా తగదు – ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు



**నెల్లిమర్ల, జనవరి 5, మేజర్ న్యూస్ :** భోగాపురం గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం క్రెడిట్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని, కూటమి నాయకులు రాజకీయ డ్రామా మానుకోవాలని ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు అన్నారు. సోమవారం ఆయన మొయిదలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విమానాశ్రయం విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలుసునని వారిని మభ్యపెట్టలేరని చెప్పారు. విమానాశ్రయం మొదటి విమానం ల్యాండ్ కావడం అనేక సంవత్సరాల సంకల్పానికి వచ్చిన ఫలితమని పేర్కొన్నారు. 2019 ఎన్నికలలో లబ్ధికోసం అప్పటి సీఎం చంద్రబాబు కేవలం శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు తామే చేశామని అన్న భావన కల్పించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 2019 ఎన్నికల అనంతరం సీఎం హోదాలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భోగాపురం విమానాశ్రయంపై ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. కేంద్రంతో నిరంతర సంప్రదింపులు చేసి అన్ని అనుమతులు సాధించారని వెల్లడించారు. భూసేకరణలో ఉన్న న్యాయ చిక్కుల పరిష్కారం చేశారని చెప్పారు. నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించడంతో పాటు పునరావాసం కల్పించారన్నారు. 2020 ఏప్రిల్‌లో విమానాశ్రయం నిర్మాణ ఒప్పందం జరిగిందని, 2021మే భూ స్వాధీన ప్రక్రియ పూర్తయిందని చెప్పారుఅబశ్రీశ్రీ. 2022 నవంబరులో కోర్టు కేసుల పరిష్కారం జరిగినట్లు గుర్తుచేశారు. 2023 జనవరిలో భూ సేకరణ పూర్తయిందని చెప్పారు. 2023 మే 3న జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అధికారిక శంకుస్థాపన చేశారని అన్నారు. 2026 విమానాశ్రయం పనులు పూర్తి చేస్తామని అప్పుడే స్పష్టత ఇచ్చారని చెప్పారు. నిర్మాణ పనులను ప్రముఖ సంస్థ జీఎంఆర్ కు అప్పగించారన్నారు. శంకుస్థాపన తర్వాత శరవేగంగా పనులు ప్రారంభమయ్యాయన్నారు. ఇంత చేశాక కూడా చంద్రబాబు సర్కార్ క్రెడిట్ చోరీకి ప్రయత్నించడం బాధాకరమని అన్నారు. చంద్రబాబే క్రెడిట్ ఉంటే ఆయనే ఢిల్లీ విమానాశ్రయం నుంచి విమానంపై భోగాపురం వచ్చేవారని అన్నారు. ప్రజలకు నిజాలు తెలుసు వాళ్లను మభ్యపెట్టడం ఎవరి వల్ల కాదని చెప్పారు. అబశ్రీశ్రీ భోగాపురం విమానాశ్రయం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్ప ఫలితమన్నారుఅబశ్రీశ్రీ. ఆ సంకల్పం నేడు కార్య రూపం దాల్చడం అందరికీ గర్వకారణమని చెప్పారు. పైగా భోగాపురం విమానం ట్రైల్ రన్ కార్యక్రమానికి అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని చెప్పారు.

# పవన్ కళ్యాణ్ ద్వారానే పంచాయతీరాజ్ శాఖ పటిష్టం

## – గ్రామ సభల ద్వారా పల్లెల్లో అభివృద్ధి పరుగులు – పేరాపురంలో నిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే మాధవి వెల్లడి




**పూసపాటిరేగ, జనవరి 5, మేజర్ న్యూస్ :** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలను చేపట్టాక రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలను నిర్వహించి పల్లెల్లో ఉన్న అభివృద్ధి పనులకు నాంది పలికారని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. మండలంలోని పేరాపురం మధుర గొల్లపేట సమీపంలో పంచాయతీ గ్రామ సభను సర్పంచ్ రౌతు శ్రీరామమూర్తి అధ్యక్షతన ఎమ్మెల్యే లోపం నాగ మాధవి ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ గతంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక నిర్లక్ష్యనికి గురయ్యాయని పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టాక రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలను నిర్వహించి పంచాయతీ గ్రామ సభల తీర్మానాలు ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పరుగులను పట్టించారన్నారు. నియోజకవర్గంలో పంచాయతీల ద్వారా ఇప్పటికే పూర్తిస్థాయిలో సిసి రహదారులను అదేవిధంగా పాఠశాల భవనాలు కావలసిన ప్రహరీ నిర్మాణాలు, స్మశాన వాటిక లకు నిధులను సమకూర్చిన విషయాన్ని ఎమ్మెల్యే మాధవి స్పష్టం చేశారు. ఇదే వేదికపై ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధితు కుటుంబాలకు ఎమ్మెల్యే మాధవి జన సైనికుల సమక్షంలో పంపిణీ చేశారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం జి రామ్ జి పథకంగా పేరు మార్పు కావడంతో నూతన పోస్టర్లను ఆవిష్కరించారు. అంతకుముందు గ్రామ సభలో ప్రజల సమస్యలను ఎమ్మెల్యే మాధవి ఓపికగా వినడమే కాకుండా తాగునీటి క్లోరినేషన్ తో పాటు కాలులను పోల్చడం లేదంటూ గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెల్లడంతో పంచాయతీ అధికారి సిబ్బందిపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. మరలా ఇటువంటి కంప్లైంట్స్ రాకుండా గ్రామ పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధిక, ఈవో పి ఆర్ డి జ్ఞానేశ్వర్ రావు, జనసేన నాయకులు శరత్, రమేష్ కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి ఆశయం నెరవేర్చిన తనయుడు

## బాడంగి వైస్ ఎంపీపీగా పాలవలస గౌరు నియామకం ఎరుకుల పాకల ప్రజల్లో హర్షం



**బాడంగి, జనవరి5, మేజర్ న్యూస్ :** 2006 సంవత్సరంలో అప్పటి తెర్లాం శాసనసభ్యులు స్వర్గీయ తెంటు జయప్రకాష్ పాలవలస గౌరుని బాడంగి మండలం ఎంపీపీగా చూడాలన్న ఆశయాన్ని నేటి తరం నాయకత్వం సాకారం చేసింది. తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయ బాధ్యతలు నిర్వహిస్తున్న మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత బుడా చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు తండ్రి సంకల్పాన్ని నిజం చేస్తూ కీలక పాత్ర పోషించడం అభినందనీయమని స్థానికులు కొనియాడుతున్నారు.

బొబ్బిలి శాసనసభ్యులు ఆర్.వి.ఎస్.కే రంగారావు (బేబీ నాయన) తో కలిసి పాలవలస గౌరుని బాడంగి మండలం వైస్ ఎంపీపీగా నియమించడం ఎరుకుల పాకల గ్రామ ప్రజల్లో విశేష ఆనందాన్ని కలిగించింది. ముఖ్యంగా ఎస్టీ వర్గాలకు లభించిన ఈ గౌరవం సామాజిక న్యాయానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీగా నియమితులైన పాలవలస గౌరు మాట్లాడుతూ,"తండ్రి ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ, ఆయన బాటలోనే నడుస్తున్న తనయుడు తెంటు లక్ష్మ నాయుడు మా గ్రామం పట్ల, మా ఎస్టీ కులస్తుల పట్ల చూపుతున్న ప్రేమాభిమానాలకు నేను రుణపడి ఉంటాను. నాకు ఈ బాధ్యతను అప్పగించిన బుడా చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు కి, బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయనకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని తెలిపారు. ఈ నియామకం బాడంగి మండల రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, గ్రామ అభివృద్ధికి ఇది మైలురాయిగా నిలుస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి



**చీపురుపల్లి జనవరి 5 మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పనులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు. మండలంలోని రామలింగాపురం గ్రామంలో సోమవారం సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో పని దినాల సంఖ్య వంద నుంచి 125 రోజులకు పెంచడంతో పాటు పూర్తి స్థాయిలో దినసరి వేతనం రూ.240 అందేలా చూడాలని ఆదేశాలు అందాయని అధికారులు తెలిపారు. సమావేశంలో సర్పంచ్, బీజేపీ జిల్లా నాయకులు ఇప్పిలి నీలకంఠం, పంచాయతీ కార్యదర్శి, ఇప్పిలి రాము, అధికారులు పాల్గొన్నారు.

## బొబ్బిలి శ్రీ కళాభారతి ఆడిటోరియంలో

# చేనేత హస్త కళా ప్రదర్శన



**బొబ్బిలి,జనవరి 05: మేజర్ న్యూస్ :** శ్రీ కళా భారతీ ఆడిటోరియంలో క్రాఫ్ట్ బజార్ 2026 చేనేత హస్త కళ ప్రదర్శన మరియు అమ్మకాలను మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ కుమార్, కళాభారతి కార్యదర్శి ఎన్. వేణుగోపాలరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బొబ్బిలి మునిసిపల్ చైర్మన్ శ్రీ ఆర్. శరత్ కుమార్ మరియు శ్రీ కళా భారతీ కార్యదర్శి శ్రీ ఎన్. వేణుగోపాల రావు ఈ సందర్భంగా శ్రీ శరత్ కుమార్ మాట్లాడుతూ స్వదేశీ వస్త్రాలు మరియు చేతి వృత్తులును ప్రతీ ఒక్కరు ప్రోత్సాహించాలని అన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు నైపుణ్య కేంద్రాలు ద్వారా ఆయా రంగాలలో శిక్షణ ఇస్తూ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ కళా భారతీ సంయుక్త కార్యదర్శి పుల్లెల శ్రీనివాసరావు తదితరుల పాల్గొన్నారు.

## కోట్ల చొరవతో రేషన్ డిపోకు ప్రారంభోత్సవం



**పూసపాటిరేగ, జనవరి 5, మేజర్ న్యూస్ :** మానవయ్య కోణంలోనే కాకుండా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు ప్రజాహిత కార్యక్రమాలు కూడా ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న కోట్ల సేవలను నియోజకవర్గ వ్యాప్తంగా హర్షాతిరేకాలను వ్యక్తం చేస్తూనే ఉన్నారు. పేరాపురం పంచాయతీ పరిధిలో ఉన్న గొల్లపేట గ్రామం పంచాయతీ కేంద్రమైన పేరాపురంలో రేషన్ డిపో ఉండగా నిత్యవసర వస్తువులను తెచ్చుకునేందుకు గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులు పడేవారు. రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పేరాపురం వెళ్లి సరుకులు తెచ్చుకోవాలంటేనే భయ్యా ప్రయాసలు పడే గ్రామస్తులకు ఈ సమస్య నుంచి ఉపశమనం పొందే విధంగా గ్రామానికి చెందిన జన సేన నాయకులు సతీష్, రమేష్ కుమార్, శరత్ ఎమ్మెల్యే మాధవి దృష్టికి తీస్కుళ్లారు. దీనితో ఎమ్మెల్యే పౌరసరఫరాల శాఖ అధికారులతో మాట్లాడి రేషన్ డిపో అదన పాయింట్ ను గొల్లపేటలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టారు. అయితే ఈ గ్రామానికి సరుకులు నిల్వ చేసేందుకు పక్కా భవనం కూడా ఉండాలన్న ఉద్దేశంతో జనసైనికులు ముందుగా భవన నిర్మాణానికి కావలసిన ఆర్థిక సహకారాన్ని అందించాలంటూ జనసేన నాయకుడు, కొవ్వాడ సర్పంచు కోట్ల రఘును ఆశ్రయించారు. దీనితో రఘు వెంటనే స్పందించి తన వంతు ఆర్థిక సాయం గా రూ.25 వేలు అందించడంతో మరికొంత నిధులను జనసైనికులు సేకరించి భవన నిర్మాణాన్ని నిర్మించారు. నిర్మించిన ఈ భవనాన్ని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించడం, అదే విధంగా కోట్ల అందించిన ఆర్థిక సహకారం కూడా ఈ సందర్భంగా భవన ప్రారంభోత్సవ సమయంలో జనసైనికులు గుర్తు చేసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తెంటువలసలో 'వికసిత్ భారత్ విబి-జి రామ్ జి'ప్రత్యేక గ్రామసభ



**బాడంగి, మేజర్ న్యూస్ :** తెంటువలస గ్రామపంచాయతీలో నిర్వహించిన వికసిత్ భారత్ ఉ ఉపాధి, జీవనోపాధి హామీ మిషన్ (గ్రామీణ) ప్రత్యేక గ్రామసభను బొబ్బిలి డివిజనల్ లెవెల్ అభివృద్ధి అధికారి, మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్, మండల ప్రజా పరిషత్ అధికారి ఎస్. రామకృష్ణ సోమవారం పర్యవేక్షంచారు. ఈ సందర్భంగా నూతన విబి-జి రామ్ జి' చట్టంలోని ముఖ్య అంశాలను ప్రజలకు వివరించారు. గ్రామీణులకు ఉపాధి హామీ రోజులను 100 నుంచి 125కు పెంచడం, నిరుద్యోగ భృతి పరిమితుల తొలగింపు, వేతనాలు సమయానికి చెల్లింపుఉఆలస్యమైతే పరిహారం, గ్రామస్థాయి ప్రణాళికల ద్వారా 2047 నాటికి వికసిత్ గ్రామపంచాయతీ లక్ష్యం సాధనపై అవగాహన కల్పించారు. నీటి భద్రత, గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధి మెరుగుదల, వాతావరణ మార్పులకు తగిన పనులు వంటి నాలుగు ప్రధాన రంగాలకు ఈ చట్టం బలాన్నిస్తుందని తెలిపారు. వ్యవసాయ పనులకు 60 రోజుల కేటాయింపు రైతులకు మేలు చేస్తుందని అధికారులు వివరించారు.

## ఉపాధి హామీ పేరు మార్చినా చెరువు పని గానే గుర్తింపు

మ్యాచింగ్ గ్రాంట్లో రాష్ట్రాలపై భారం తగదు : ఎంపీపీ గేదెల



**లక్కవరపుకోట జనవరి 5 (మేజర్ న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఆకలి కేకలను కట్టడిచేసి వలసలను అరికట్టాలనే సదుద్దేశ్యంతో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆదేశాలతో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి చొరవతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం2006 లో ప్రవేశపెట్టారని .అయితే నేడు ఆపథకానికి వికసిత భారత్ ఉ జి రామ్ జి అంటూ పేరుమార్పు చేస్తూ నిర్ణయించినా ప్రజల్లో మాత్రం చెరువుపనిగానే గుర్తుంటుందని ఎల్.కోట మండల ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని గనివాడ గ్రామంలో నిర్వహించిన ఉపాధి హామీ గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధిహామీ మ్యాచింగ్ గ్రాంట్లో గతంలో కేంద్రం 70శాతం, రాష్ట్రాలు 30శాతం విడుదల చేసేవని. కాని నేడు కేంద్రం 60శాతం, రాష్ట్రాలు 40శాతం అంటే 10శాతం అదనపు భారం పడటంతో పాటూ కేంద్రం 10శాతాన్ని తగ్గించి ఇప్పటికే అప్పుల లో కూరుకు జూశీఎఅఅ రాష్ట్రాలపై భారం వేయడం తగదన్నారు. గతంలో 100రోజులు పని కల్పిస్తే . ప్రస్తుతం 125రోజులకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం ఆనందదాయకమని, పనిదినాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే గ్రామ పంచాయితీల్లో 15వ ఆర్థిక సంఘం నిధులను పారిశుధ్య నిర్వహణకు వినియోగించడం వలన గ్రామాల్లో ప్రయోజనం చేకూరుతుందన్నారు. వ్యాదులబారిన పడకుండా ప్రజలు మెరుగైన తాగునీటిని వినియోగించాలని సూచించారు ఫ్లోరైడ్ కొన్ని ప్రాంతాల్లో అధికంగా ఉందని నివారణ కి సురక్షత నీటిని వినియోగించాలి అన్నారు ఈ. కార్యక్రమంలో కొత్తవలస వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, ఏపిఓ విజయలక్ష్మి, పంచాయతీ అధికారులు, సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## అభివృద్ధి ముసుగులో వైసిపి దోపిడీ



**చీపురుపల్లి జనవరి 5 మేజర్ న్యూస్ :** భోగాపురం ఎయిర్పోర్ట్ క్రెడిట్ జగన్‌ది కాదని భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం జరిగిన ట్రయల్ రన్ గురించి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు నాయుడు భూసేకరణ పూర్తి చేసి పునాది వేసిన ఈ ప్రాజెక్టును ఐదేళ్లు కాలయాపన చేసి, ఇప్పుడు తన ఖాతాలో వేసుకోవాలని చూడటం ఆయన దివాళాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. మండలంలో సుమారు రూ.3.35 కోట్లతో చేపట్టే రహదారి పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి, ట్రూ-అప్ ఛార్జీల పేరుతో సామాన్యుడి నడ్డి విరిచిందని విమర్శించారు. విద్యుత్ సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టి ప్రజలపై భారం మోపిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనని దుయ్యబట్టారు. కేంద్రం ఇచ్చిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులను పంచాయతీల అనుమతి లేకుండా ప్రభుత్వం దారి మళ్లించిందని, దీనివల్ల గ్రామాలు అంధకారంలోకి వెళ్లాయని ఆరోపించారు. చీపురుపల్లి నియోజకవర్గంలో గత ఐదేళ్లుగా నిలిచిపోయిన డ్రైనేజీ పనులు, సి.సి. రోడ్ల నిర్మాణం, తాగునీటి పథకాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. నిధుల కొరత లేకుండా చూసి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గత ఐదేళ్ల అస్తవ్యస్త పాలనలో నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసిన వైసిపి నేతలు, ఇప్పుడు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమని విమర్శించారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళికను వివరించారు.

**అక్రమ మైనింగ్ మరియు భూకబ్జాలు :** చీపురుపల్లిలో వైసీపీ నేతలు సాగించిన ఇసుక, భూ దందాలపై పూర్తిస్థాయి విచారణ జరుగుతుందని, ప్రజా ధనాన్ని దోచుకున్న ఏ ఒక్కరినీ విడిచిపెట్టబోమని హెచ్చరించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షమ పథకాలు అందజేస్తామని కళావెంకటరావు స్పష్టం చేశారు.

# బొబ్బిలిలో ఘనంగా నిర్వహించిన హిందూ సమ్మేళనం



**బొబ్బిలి జనవరి 05: మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ఁ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా దేశవ్యాప్తంగా లక్షకుపైగా సభలు నిర్వహించారు.. అందులో భాగంగా ఆర్ ఎస్ ఎస్ వారి ఆధ్వర్యంలో బొబ్బిలి రాజా కాలేజ్ గ్రౌండులో ఁహిందూ సమ్మేళనంఁ నిర్వహించారు. శాసనసభ్యులు ఆర్. వీ. ఎస్. ్. ్. రంగారావు (బేబీ నాయన) ఈ కార్యక్రమాంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్వామి శ్రీనివాసనంద సరస్వతి పాల్గొని, హైందవ సంప్రదాయం మరియు హైందవ ధర్మం గురించి అద్భుతమైన ప్రసంగం చేశారు. వారు మాట్లాడినంతసేపు కార్యక్రమానికి వచ్చిన హిందూ బంధువులంతా ఆసక్తిగా వీక్షించారు. ప్రతిఒక్కరిలో దేశభక్తిని ప్రేరేపించే విధంగా ఇచ్చిన స్వామివారి ప్రసంగం ఈ కార్యక్రమానికి ముఖ్య ఆకర్షణగా నిలిచింది. భారతదేశంలో ఉన్న సనాతన హిందూ ధర్మం గొప్పతనం ప్రపంచానికే తెలిసిందని, అయితే ఇంత గొప్పదేశంలో పుట్టిన మనకు దేశ ఔనత్యం గురించి తెలుసుకోవాల్సింది ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా లోవరెడ్డి, మహిళా వక్తగా అక్యాన బాల త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్వోబిపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు



**చీపురుపల్లి జనవరి 5 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి నుంచి రాజాం వెళ్ళే రహదారి వద్ద ఆర్వోబీ శరవేగంతో నిర్మాణం జరుపుకొని ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న వంతెన విషయంలో వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని టీడీపీ నాయకులు స్పష్టం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగాన రామారావు, జనసేన నాయకులు విసినగిరి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు దన్నాన రామచంద్రుడు, సారేపాక సురేష్, ఆరతి సాహు, ఇజ్జిరోతు రాంబాబు తదితరులు మాట్లాడారు. వంతెన నిర్మాణం విషయంలో స్థానిక శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు చొరవ చూపి స్థానిక రిక్ష కాలనీ, దుకాణ యజమానులతోను, ఆర్ అండ్ బీ, రైల్వే అధికారులతో పలు సందర్భాల్లో మాట్లాడి, చర్చించి వివాదాలను పరిష్కరించి నిర్మాణ పనులు పూర్తి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వంతెన పనులు తమ హయంలో మంజూరు అయ్యాయంటూ మాజీ ఎంపీ, వైసీపీ నాయకులు చెప్పిన మాట వాస్తవం అయితే కూటమి అధికారంలోకి వచ్చి 18 నెలల కాలంలో మిగిలిన పనులు పూర్తి చేయలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. వైసీపీ నాయకులు గుంపులు గుంపులుగా ఆర్వోబిపైకి చేరుకొని కొబ్బరి కాయలు కొట్టి, ప్రెస్ మీట్ పెట్టి తప్పుడు ప్రచారం చేయడం చట్ట వ్యతిరేక చర్య అని, ప్రజలు, చట్టం తీసుకొనే చర్యలకు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో రౌతు నారాయణ రావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# తీర్మానం ముక్తకంఠం.. భూములకు రక్షణ కవచం

## - భోగాపురంలో నాయకులు, ప్రజల సాక్షిగా గ్రామసభలో ఏకాభిప్రాయం



**భోగాపురం, జనవరి 6, మేజర్ న్యూస్ :** గత కొన్ని నెలలుగా భోగాపురం పంచాయతీ పరిధిలో ఉన్న తూర్పు పడమర ఖండాల్లో ఉన్న భూములను అధికారికంగా అనధికారికంగా తీసుకుంటామంటూ వస్తున్న ప్రచారాలను పూర్తిగా ఖండించడంతోపాటు పంచాయతీ చెందిన నాయకులు ప్రజలు సైతం ఒక తీర్మానానికి వచ్చారు. సోమవారం నిర్వహించిన గ్రామసభలో ప్రభుత్వ నుంచి గాని, ప్రైవేటు వ్యక్తుల నుంచి గాని తమ పరిధిలో ఉన్న భూములను అడిగిన దౌర్జన్యానికి పాల్పడిన ససేమిరా ఇచ్చేది లేదంటూ ముక్తకంఠంతో తీర్మానం చేశారు. ఇందుకు పార్టీలకతీతంగా సర్పంచ్ అభ్యర్థితో పాటు నాయకులు ఈ తీర్మానాన్ని పంచాయతీ ఈవో జానకమ్మ సమక్షంలో ఆమెకు అందించారు. చాలామంది రైతులు అవే భూములతో జీవనాధారంగా బ్రతుకుతున్న నేపథ్యంలో ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడంతో ప్రజలకు ఒక విశ్వాసమైన నమ్మకం కలిగిందంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మూరు శుభోశణరావు, పడాల శ్రీనివాసరావు, ఆళ్ల వెంకటేశ్వరరావు, సుందర హరీష్, ఉదయబాబు, మాతా నవీన్, పల్ల రాంబాబు, రౌతు వాసు, అడ్డగర్ల వెంకటరావు, శిరుగుడి వెంకన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

## కొత్తవలస యూనిట్ ఏ. పి. ఎన్.జి. జి ఓ.2026 క్యాలెండర్‌ని ఆవిష్కరించిన. ఎమ్మెల్యే కోళ్ల

**కొత్తవలస. జనవరి 5. మేజర్ న్యూస్ :** ఏపీ ఎన్జీవో 2026 క్యాలెండర్‌ను సోమవారం స్థానిక శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది ఉద్యోగుల ప్రభుత్వం ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని తెలిపారు. ప్రభుత్వం ఇన్ని సంక్షమ పథకాలు అమలు చేస్తుంటే ఉద్యోగులు శ్రమ, భాగస్వామ్యం ఉందని, ఉద్యోగులకు జీతాలు ఒకటో తారీఖుకి ఇస్తుందని తెలిపారు. కొత్తవలసలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలుకి ఈ క్యాలెండర్ అందజేసినట్లు ఎన్.జి.ఓ తాలూకా ప్రెసిడెంట్ జే.వి.ప్రసాదరావు తెలిపారు. మంచి పి.ఆర్.సి ఇస్తుందని, ప్రభుత్వం త్వరలో ఐ.ఆర్.ఇస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. వియ్యంపేట వైద్యాధికారి డా.గోపాలకృష్ణ.పి. హెచ్.సి.లో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్. జి. ఓ. నాయకులు కుమార్, వేణు, సత్యారావు, జగదాంబ, పద్మావతి, సురేష్,కళావతి, భాగ్యలక్ష్మి సూర్యారావు, శంకరరావు రామలక్ష్మణ, కనకరాజు, సత్యనారాయణలు పాల్గొన్నారు.



# అప్పుడు రెచ్చగొట్టి.. ఇప్పుడు గొప్పలు చెప్పుకోవడం సరికాదు



## మాజీ సిఎం జగన్‌పై జిల్లా మంత్రి కొండపల్లి ఫైర్

**విజయనగరం, జనవరి 5, మేజర్ న్యూస్ :** భోగాపురం ఇంటరనేషనల్ ఎయిర్ పోర్ట్ విషయంలో రైతులు, ప్రజలను రెచ్చగొట్టిన మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు గొప్పలు చెప్పుకోవడం శోచనీయమని జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014-2015 మధ్య కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వచ్చిన ఆలోచన మేరకు ఎయిర్ పోర్ట్ నిర్మాణం కార్యరూపం దాల్చిందని చెబుతూ చరిత్రను ఎవరూ మార్చలేరని చెప్పారు. ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా ఎయిర్ పోర్ట్ కోసం భూములు ఇచ్చిన రైతులను రెచ్చగొట్టి జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వీడియోల రూపంలో ఉన్నాయని తెలిపారు. మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి భూములు ఇవ్వకుండా అడ్డుకున్న కారణంగా ఎన్ ఓసి తీసుకురాలేకపోయామని చెప్పారు. అయితే ఎన్ ఓసి తోపాటు కనెక్ట్ విటి రహదారులు, ఇతర అంశాలు కూడా ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతున్నామని వివరించారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాదుల లక్ష్మ ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రోతు వెంకట నరసింగరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గంటా రవి తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికలపై చిన్న చూపు తగదు.. కలెక్టరేట్ వద్ద వినతి



**విజయనగరం టౌన్ జనవరి 5 మేజర్ న్యూస్ :** సోమవారం విజయనగరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఃస్పందనః కార్యక్రమంలో చిన్న, మధ్యతరహా పత్రికల ప్రతినిధులు తమ నిరసనను వ్యక్తం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమానికి జిల్లాలో ఉన్న చిన్న మధ్యతరహా పత్రికల రిపోర్టర్లకు కవరేజ్ చేసేందుకు పిలుపు రాకపోవడం ఎంతో దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక విలేకరులను విస్మరించి, ఇతర జిల్లాల నుంచి కవరేజ్ కోసం పిలవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రచారంలోనూ, అధికారిక కార్యక్రమాల్లోనూ చిన్న పత్రికల పట్ల వివక్ష చూపవద్దని, అందరికీ సమాన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన ప్రెస్ నోట్‌లు సమాచార శాఖ నుంచి చాలా ఆలస్యంగా అందుతున్నాయని, దీనివల్ల వార్తలను సకాలంలో కవర్ చేయడం కష్టమవుతోందని వారు పేర్కొన్నారు. సమాచార శాఖ స్పందించి ప్రెస్ నోట్‌లను కాస్త త్వరగా పంపాలని కోరారు.

**మంత్రి, కలెక్టర్ సానుకూల స్పందన :** చిన్న పత్రికల ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ విషయాలపై తక్షణమే సమాచార శాఖ అధికారులతో మాట్లాడి, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రెస్ నోట్‌లు సకాలంలో అందేలా చూస్తామని, స్థానిక చిన్న పత్రికల మనుగడకు మరియు ప్రాధాన్యతకు అవసరమైన సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.

# ఉన్న పరిశ్రమలు మూతబడుతుంటే-కొత్త పరిశ్రమలు పేరిట భూములు లాక్కుంటే సహించేది లేదు



**గుర్ల, జనవరి 5 మేజర్ న్యూస్ :** ఈ రాష్ట్రంలో గతి కొన్ని సంవత్సరాలుగా ఉన్న పరిశ్రమలు మూతబడి కార్మికుల రోడ్డును పడుతుంటే కొత్త పరిశ్రమలు వచ్చి ఒరిగేది లేదని బోగస్ కంపెనీలకు భూములు అప్పనంగా అప్పగించి రైతులను వంచిస్తే సహించేది సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఈశ్వరయ్య హెచ్చరించారు. సోమవారం దమరుసింగి గ్రామంలో స్టీల్ ప్లాంట్ కి వ్యతిరేకంగా ఆరుగామాల రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూ పేదల భూములను పారిశ్రామిక వాడ నిర్మిస్తామని అదే పేరుతో లాకుంటే చూస్తూ ఊరుకోండి లేదని అన్నారు.రెండు పంటల పండే పచ్చని పొలాలను నిరుపేద కుటుంబాలను అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేదన్నారు. ప్రభుత్వం పేదల భూములు లాక్కొని పెద్దలకు అప్పగించడంపై నిప్పులు చెరిగారు.పచ్చని పంట పొలాలలో బోగస్ కంపెనీలు ఏర్పాటు చేయడం రైతులు మోసం చేయడం ప్రభుత్వాలు మానుకోవాలన్నారు.జీవో నెంబర్ 221పేరుతో 1250ఎకరాలు రైతులు నుండి లాక్కొని సూపర్ స్మెల్టర్ కంపెనీకి దారాదత్తం చేసి రైతులను మోసంచేస్తే రైతులు పక్షన నిలబడి అడ్డుకుంటామన్నారు. రాష్ట్రంలో ఈ జిల్లాలో జిల్లాలో ఎన్నో ఫ్యాక్టరీలు మూతపడ్డాయని చాలామంది కార్మికులు రోడ్డున పడ్డారని ప్రస్తావిస్తూ ఆ కంపెనీలను తెరిపించి కార్మికుల ఆదుకోవాల్సింది పోయి కొత్త కంపెనీలు పేరట వేల ఎకరాల దోచేసి రైతులను మోసం చేస్తే రైతులు పక్షన నిలబడి పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఇప్పటికైనా కళ్లు తెరిచి వాస్తవ పరిస్థితులను తెలుసుకొని రైతులకు న్యాయం చేయాలన్నారు. అభివృద్ధిని తాము అడ్డుకోవడం లేదని రైతులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు.పరిశ్రమలు రావడం ద్వారా నలుగురికి ఉపాధి దొరకాలి తప్ప దానికి భిన్నంగా ఈ రాష్ట్రంలో ఉందని ఈ రాష్ట్రంలో ఎక్కడికి పోయినా నిర్వాసితుల పరిస్థితి పరిష్కారం కాని దుస్థితి ఉందని తెలిపారు.రోజుకి సగటున ఒక్క రైతు చనిపోతుంటే వారి పట్టించుకోకుండా రైతు భూములను పెత్తందారులకు అప్పగించడం దారుణమన్నారు.రాజకీయ నాయకులు వచ్చిన, అధికారులు నమ్మి మోసపోకుండా కలిసి పోరాటం చేయాలన్నారు.ఈ పోరాటంలో అందరూ కలిసి పోరాడి రైతులు భూములు కాపాడుకుందాంఅని మీవెంట సిపిఐ నాయకులు ఉన్నారని భరోసా ఇచ్చారు.సిపిఐ కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు రాష్ట్ర వైసీపీ కార్యదర్శి_.వి సూర్యనారాయణ రాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఓమి రమణ జిల్లా సహాయ కార్యదర్శి బొగత అశోక్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అలమండ ఆనంద్ ప్రధాన కార్యదర్శి పురం అప్పారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నేల కంటేశ్వర యాదవ్ బావి రమణమ్మ జనసేన పార్టీ నాయకులు రమేష్ రాజు, స్టీల్ ప్లాంట్ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు.సిపిఎంటీవీ రమణ ఆరు గ్రామాల ప్రజలు,రైతులు పాల్గొన్నారు.



# బాస్ దిగివచ్చారు.. దీక్ష విరమిణ కొలిక్కి వచ్చేనా?

ముంజేరు బాధితుల దీక్ష శిబిరాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్





**భోగాపురం, జనవరి 6: మేజర్ న్యూస్ :** గత 31రోజులుగా భోగాపురం మండలం ముంజేరు గ్రామం సిద్ధార్థకాలనీ వాసుల దీక్ష శిబిరాన్ని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ సోమవారం సందర్శించారు. జరిగిన సంఘటన గురించి బాధితులతో మాట్లాడి భరోసా కల్పించారు. మీ ప్రాంతంలో జరిగిన డ్రైనేజీ కాలువ పనుల సందర్భంగా జరిగిన సంఘటన గురించి పూర్తి వివరాలు తెలుసని, ఈ సంఘటనపై గ్రామ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుపై భోగాపురం పోలీస్ స్టేషన్ లో ఎస్సి ఎస్టి కేసు నమోదుచేసామన్నారు. డిఎస్పీ స్థాయి అధికారిని ఈ కేసును దర్యాప్తు చేపట్టే విధంగా ఆదేశాలు జారిచేసామని బాధితులకు వివరించారు. చట్టంలో నేరాలు, సెక్షన్ల బట్టి శిక్షలు ఉంటాయని, అదే విధంగా ఏడు సంవత్సరాల కంటే తక్కువ శిక్ష పడే ఈ కేసులో చట్ట ప్రకారం ఇప్పటికే 34 మంది ముద్దాయిలకు అరెస్ట్ నోటీసులు జారిచేయడం జరిగిందని, ప్రాథమిక దర్యాప్తు పూర్తయిందని, త్వరలోనే సంబంధిత కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేస్తామని బాధితులకు జిల్లా ఎస్పీ స్వయంగా వివరించారు. బాధితులతో సమావేశమై శాంతి, సామరస్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను వివరించి త్వరలోనే న్యాయం జరుగుతుందని భరోసా కల్పించి దీక్ష శిబిరాన్ని వెంటనే విరమించాలని కోరారు. ముంజేరు గ్రామంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నిఘా పెంచాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రజలు ఎటువంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడవద్దని, ఏదైనా సమస్య వుంటే వెంటనే స్థానిక పోలీసులు లేదా 100/112కు గాని తెలియచేయాలని జిల్లా ఎస్పీ కోరారు. భోగాపురం సిఐ_.దుర్గా ప్రసాద్, ఎస్ఐలు వి.పాపారావు, సూర్య కుమారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రీ సర్వే గ్రామాల రైతులకు పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపు కోట జనవరి 5 (మేజర్ న్యూస్)** మండలం లోని కళ్లం పూడి గ్రామం లో రీ సర్వే అనంతరం ప్రభుత్వం కొత్తగా ముద్రించిన పట్టా దారు పాసు పుస్తకాలు రెవిన్యూ అధికారుల సమక్షంలో సోమవారం అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీ సర్వే జరగడం వలన పూర్తి భూమి హక్కు ఆయా రైతులకు వచ్చింది అని ఇక నుంచి ఎవరికీ మధ్య భూమి తగాదాలు రాకుండా ఈ విధానం వలన ఉపయోగం ఉంటుంది అన్నారు గత వైసీపీ ప్రభుత్వం రీ సర్వే చేసి పెండింగ్ లో పెట్టిన పాస్ పుస్తకాలను రద్దు చేసి కొత్త పుస్తకాలు ముద్రించి రైతులకు అందించడం జరుగుతుంది అని రైతే రాజు గా ఉండాలి అని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వుండే అన్ని చర్యలు టీడీపీ ప్రభుత్వం తీసుకొని ముందుకు వెళుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలోఇంచార్జి తహశీల్దార్, రమేష్ రీ సర్వే ఉప తహశీల్దార్ ఇతర సిబ్బంది మరియు మాజీ జెడ్పీ టీసీ మాజీ సభ్యులు కరెడ్ల ఈశ్వరరావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు బీజేపీ నాయకులు దొడ్డి సూర్యారావు,, గ్రామ సర్పంచ్, ఇతర గ్రామ పెద్దలు పాల్గొనటం జరిగినది.

# సైనిక్ ప్రవేశ పరీక్షకు విశేష స్పందన



**శృంగవరపుకోట (మేజర్ న్యూస్) :** మండలంలోని తెన్ను బొడ్డవర వద్ద గల వరలక్ష్మి కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సు (డిగ్రీకళాశాల) లో నిర్వహించిన ఉచిత నమూనా సైనిక్ ఎంట్రన్స్ పరీక్షకు విశేషస్పందన లభించిందని ప్రిన్సిపాల్ డా మిత్తిరెడ్డి వెంకట రమణ సోమవారం తెలిపారు. పరీక్షకు 90 మంది పేర్లు నమోదు చేసుకొనగా 80 మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. పరీక్ష నిర్వహించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు కాలేజీ ఫౌండర్ పాట్నూరు వరలక్ష్మ, మరియు కరస్పాండెంట్ అయిన కోలపర్తి రాజేంద్రప్రసాద్ ధన్య వాదములు తెలిపారన్నారు.

# ప్రజా ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ విజయ్ మోహన్ - వైద్యాధికారి డాక్టర్ డాక్టర్ కీర్తి, ఈవో ఎస్.ఎస్.ప్రకాష్**

**వ్యాక్సిన్ నిల్వలు పరిశీలించిన డిఐఓ విజయ్ మోహన్**





**గరుగుబిల్లి, జనవరి 5, మేజర్ న్యూస్ :** ప్రజా ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ విజయ్ మోహన్ సూచించారు. ఈమేరకు మండల పరిధిలోని రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సోమవారం సంద ర్శించిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ విజయ్ మోహన్ పలు విభాగాలను తనిఖీ చేశారు. ల్యాబ్, మందులు, టీకా నిల్వలు, ఒపి రికార్డులు, వార్డు పరిశీలించారు. ల్యాబ్‌లో నమోదవుతున్న పరీక్షల నివేదికలను పరిశీలించి జ్వరాలు గుర్తిస్తే అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.

అక్కడకు వచ్చిన రోగులతో ఆయన మాట్లాడి ఆరోగ్య పరిశీలన చేశారు.కుక్క కాటు, పాము కాటు మొదలగు అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన మందులు, ప్రథమ చికిత్స అందు బాటులో ఉంచాలన్నారు.హైరిస్క్ గర్భిణీలను గుర్తించడంలో సిబ్బంది అలసత్వం వహించరాదని, ప్రసవ సమయం దగ్గర పడే కొద్దీ వారి ఆరోగ్యం పట్ల నిశిత పరిశీలన ఉండా లని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అదే విధంగా నవజాత శిశువుల పర్యవేక్షణ ఉండాలని, ప్రమాదకర సూచి కలు గుర్తించిన వెంటనే ఎస్ ఎన్ సియు లో అడ్మిట్ చేయించాల న్నారు.ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కీర్తి ,ఎం పీ హెచ్ ఈ ఓ ఎస్ ఎస్ ప్రకాష్ రావు, వైద్య సిబ్బంది సన్యాసమ్మ, సుకన్య ఎం గోపికృష్ణ, గుంట్రెడ్డి సురేష్ కుమార్, టి అనూష, జయగౌడ్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్తాబులో సీతంపేటను సుందర సీతంపేట చేద్దాం : డిఎల్ డి ఓ గోపాలకృష్ణ పిలుపు





**సీతంపేట జనవరి 5మేజర్ న్యూస్ :** సీతంపేట గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం వికసిత్ భారత్ జి రామ్‌జిపై అవగాహన గ్రామసభ నిర్వహించడమైనదనీ పంచాయితీ కార్యదర్శి బి.రామకృష్ణ తెలిపారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశంల మేరకు స్వచ్ఛ సంక్రాంతి అనే అంశంపై కూడా గ్రామసభ నిర్వహించడమైనది సదరు గ్రామసభలో విక్షత్ భారత్ జి రామ్ జి పథకంలో భాగంగా పని దినాలను 100 నుండి 125 రోజులు పెంపు మరియు వ్యవసాయ పనులకు ఆటంకం లేకుండా 60 రోజులు విరామం ఈ పథకంలో ముఖ్య అంశాలు దానితోపాటు కచ్చితంగా టైం కి వేతనాలు పడేవిధంగా చొరవ కూడా ఈ పథకంలో ముఖ్యాంశంగా ఉంది అదేవిధంగా గ్రామం ముస్తాబులో భాగంగా గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మన సీతంపేట గ్రామాన్ని స్వచ్ఛ సుందర సీతంపేట గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా కూడా భాగస్వామిలై ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుళ్లేందుకు గ్రామపంచాయతీకి సహకరించవలసిందిగా గౌరవ డి ఎల్ డి ఓ యు గోపాలకృష్ణ గారు సభను ఉద్దేశించి మాట్లాడారు . సదరు గ్రామసభలో గౌరవ సర్పంచి శ్రీమతి ఆరిక కళావతి గారు గౌరవ కూటమి నాయకులు శ్రీ హిమరిక పవన్ గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొనడం జరిగింది.

అదేవిధంగా సదరసభలో పారిశుద్ధ్య కార్మికులందరికీ కూడా పండగ సందర్భంగా దుస్తులు పంపిణీ గౌరవ సర్పంచ్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది . దానితోపాటు వారి సేఫ్టీన్ దృష్టిలో పెట్టుకొని సేఫ్టీ కిడ్స్ కూడా పంపిణీ చేయడం జరిగింది . ఉపసర్పంచ్ బృంద వతి తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామపంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు

**- మరుపెంటలో పాల్గొన్న ఎంపీపీ రామారావు,సర్పంచ్ నిర్మల - పలు పంచాయతీలు పరిశీలించిన ఎంపీడీవో జి పైడితల్లి**

**- అంబటి రాంబాబు, బొంతాడ మహేష్ తదితరులు**

గరుగుబిల్లి, జనవరి 5, మేజర్ న్యూస్:మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో సోమవారం వికసిత్ భారత్ ఉపాధి మరియు జీవన ఉపాధి హామీ మిషన్ వి బి జి రాంజీ చట్టం 2025 పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక గ్రామ సభల ను నిర్వహించారు.మండల పరిధి లోని మరుపెంట గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మరడాన భార్గవరామ్ ఆధ్వర్యంలో నిర్వ హించిన గ్రామసభలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, గ్రామపంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మల పాల్గొని మాట్లాడారు.అదే విధంగా సంతోష పురం గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు.రావుపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) వి బి జి రాంజీ చట్టం పై మాట్లాడారు.గొట్టివలస గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పువ్వల శిరీష ఆధ్వర్యం లో నిర్వహించిన గ్రామ సభలో సర్పంచ్ బోను చంద్రినాయుడు, క్షత్ర సహాయకులు నల్ల సూర్యనారా యణలు కార్యక్రమం గురించి గ్రామ సభలో ప్రజలకు వివరించారు. దళాయివలస గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మామిడి ఈశ్వరమ్మ పాల్గొని మాట్లాడారు. ఆయా గ్రామ పంచాయతీల్లో నిర్వ హించిన గ్రామ సభలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి తోపాటు కార్యక్రమం ప్రత్యేక అధికారులు తుమ్మనపల్లి జోత్స్న, గోపి గౌరీశంకర్రావు, పెదిరెడ్ల అప్పలనాయుడు, వంగపండు అఖిల్ నాయుడు, తదితరులు పరిశీ లించారు.ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం క్షత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణ, మర్రాపు శంక ర్రావు, గాడి వెంకటనాయుడు,తది తరులు పాల్గొన్నారు.



## దశాబ్దాల కళ నెరవేరింది... చరిత్రాత్మకఘట్టం ఆవిష్కృతం

**ఎంపీపీ ఉరిటి రామారావు, అంబటి రాంబాబులు**

**భోగాపురం తొలి విమాన రాకపై ఎంపీపీ రామారావు హర్షం**

**ఉత్తరాంధ్ర దశ దిశ మార బోతుంది.. అంబటి రాంబాబు**



**గరుగుబిల్లి, జనవరి 4, మేజర్ న్యూస్ :** భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంత ర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ప్రయోగాత్మక ల్యాండింగ్ విజయవంతం కావడంతో ఉత్తరాంధ్ర ప్రజల కల సాకారమైందని మండల పరిషత్ అధ్యక్షులు రామారావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకా డమీ డైరెక్టర్ అంబటి తవిటినాయు డు (రాంబాబు)లు హర్షం వ్యక్తం చేశారు.మండల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర విమానయాన రంగంలో నేడు ఒక కొత్త మైలురాయి అని ఇది ప్రాంతీయ అనుసంధానతను బలో పేతం చేయడమే కాకుండా ఉత్తరాం ధ్ర ప్రాంతం ఆర్థికంగా ఎదిగేందుకు మరింత ఊతమి స్తుందని మండల పరిషత్ అధ్యక్షులు రామారావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకా డమీ డైరెక్టర్ అంబటి రాంబాబులు ఆశాభావం వ్యక్తం చేశారు.బోగా పురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమా నాశ్రయంలో టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్ విజయవంతం కావడంతో వరల్డ్ క్లాసు ఏవియేషన్ హబ్ గా భోగాపు రం మారుతుందని పేర్కొన్నారు. రాస్త్రాభివృద్దే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ధ్యేయమని తెలిపారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధి కి మైలురాయి అవుతుందని ఎంపీపీ రామారావు వెల్లడించారు.బోగాపు రం అంతర్జాతీయ విమానాశ్రయం లో తొలిసారి విమానం విజయవం తంగా ల్యాండ్ కావడం ఉత్తరాంధ్ర ప్రజలకు గర్వకారణమన్నారు.ఉత్త రాంధ్రను ప్రపంచంతో అనుసంధా నించే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్ లో భాగంగానే బోగాపురం విమానాశ్ర యానికి రూప కల్పన జరిగిందన్నా రు.భోగాపురం గ్రీన్ ఫీల్డ్ విమానాశ్ర యంలో టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్ విజయ వంతం కావడంతో ఉత్తరాంధ్ర ప్రజల కల నెరవేరిందని ఎంపీపీ రామారా వు,ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు)లు తెలిపారు.

## గురుకుల ఉపాధ్యాలకు సకాలంలో జీతాలు చెల్లించండి



**సీతంపేట జనవరి 5మేజర్ న్యూస్ :** సీతంపేట గురుకులాల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న మాకు సకాలంలో జీతాలు చెల్లించేందుకు చొరవ చూపాలని రామానందం,మధుసూదన రావు తదితర ఉపాధ్యాయులు సోమవారం జరిగిన పీజే ఆర్ ఎస్ కార్యక్రమంలో వినతినందించారు. గిరిజన సంక్షమ శాఖ ఈ ఈ పి రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన పీజే ఆర్ ఎస్ లో పదిమంది గిరిజనలు తమ వినతులందించారు.మేకలు యూనిట్, కిరాణా షాపు ఏర్పాటుకు ఋణాలు మంజూరు చేయాలని, తదితర సమస్యలతో గిరిజనులు వినతులు ఇచ్చారు.

## బాలికల హెచ్ఎం వసంత లక్ష్మకి సావిత్రి బాయి పూలే అవార్డ్



**సీతంపేట జనవరి 5మేజర్ న్యూస్ :** తిమ్మరాజు వసంతలక్ష్మకు సావిత్రిబా యి పూలే జయంతి సందర్భంగా తిరుపతి కి చెందిన ఆర్గనైజేషన్ ఆఫ్ రూరల్,అర్బన్ అండ్ ట్రైబల్ ఎంపవరమెంట్ వారు, ఉపాధ్యయా వృత్తిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ఆదివారం విశాఖ పట్నం పౌరగ్రంధాలయం లో సావిత్రిబైపులే లెగసీ అవార్డులను ప్రధానం చేశారు జి.టిడబ్ల్యూ. ఎజి. హెచ్.స్కూల్, సీతంపేట హెచ్ఎం.గా పనిచేస్తున్న తిమ్మరాజు వసంతలక్మి ముఖ్య అతిథుల చేతులమీదుగా ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో రమి రజని, వైస్ ఛాన్స్ లర్. బీ ఆర్ ఎ. యు . ఎచ్చెర్ల, పూర్ణచంద్ర రావు, రిటైర్డ్ డి. జి. పి, మరియు త విత తులసి అసోసియేట్ ప్రొఫెసర్, తిరుపతి, ఇతరులు పాల్గొన్నారు.

# రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ



**సీతానగరం జనవరి 5, మేజర్ న్యూస్ :** రైతు సంక్షమమే ప్రభుత్వ ధ్యేయమని. రైతులకు భూ హక్కుల విషయంలో ఎదురవు తున్న ఇబ్బందులను తొలగిస్తూ కూటమి ప్రభుత్వం రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని టిడిపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రౌతు వేణుగోపాల్ నాయుడు అన్నారు ఈ మేరకు.మండల పరిధి సుమిత్ర పురం గ్రామంలో ప్రత్యేక గ్రామ సభల ద్వారా ప్రభు త్వం నూతనంగా రాజముద్రతో మంజూరు చేసిన పట్టాదారు పాసు పుస్తకాలను ఆయన రైతులకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు సంక్షమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేయడం జరుగుతుందని. ఈనేపథ్యంలో రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను అదు నాతన సాంకేతికతో రూపొందించి రైతులకు పంపిణీ చేయడం .ఇందులో భూమి విస్తీర్ణంతో పాటు భూమికి సంబం ధించిన మ్యాప్ మరియు భద్రత కోసం క్యూ ఆర్ కోడ్ వంటి ప్రత్యేకతలతో పాటు.భూమిపై రైతులకు పూర్తి హక్కు కల్పించడమే కాకుండా ఎటువంటి వివాదాలకు తావు లేకుండా పారద ర్శకమైన రికార్డులను అందించడమే ఈ నూతన పాసు పుస్తకాల లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు టిడిపి పార్టీ నాయకులు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీతంపేట వాసులకు మహర్దశ





**సీతంపేట జనవరి 5 మేజర్ న్యూస్ :** సీతంపేట పరిసర ప్రాంత వాసులకు ఇకపై ఆధునిక వైద్యం అందించేందుకు 100పడకల ఆసుపత్రి సర్వం సిద్ధమైంది. 19.70కోట్లతో ఆసుపత్రి నిర్మాణం జరిగింది. కూటమి ప్రభుత్వం గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలని భావించింది. ఇందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ నిమ్మక జయకృష్ణ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుళ్లి నిధులు విడుదలకు కృషిచేశారు. ఇందులో భాగంగా ఆసుపత్రి సర్వాంగసుందరంగా తీర్చి దిద్దుతు న్నారు. సూపర్ రెండెంట్ శ్రీనివాస రావు దగ్గరుండి ఏర్పాటు పర్య వేస్తున్నారు. పోస్టుమార్టం, రూంతో పాటు, ఆసుపత్రి మెడికల్ చెట్టవేసేందు, పోస్టుమార్టం కు వచ్చే కుటుంబసభ్యులకు వేరేగదిని నిర్మించారు గిరిజన సంక్షమ శాఖ మంత్రి జి సంధ్యారాణి, ఎమ్మెల్యే జయకృష్ణ, జిల్లా కలెక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి,జిల్లా వైద్యాధికారులు,ప్రజాప్రతినిధులు, పాలక వర్గ సభ్యులు హాజరు కానున్నారు.



# రైతు సంక్షమమే ప్రభుత్వ ధ్యేయం

**– రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన ఎంపీపీ రామారావు – మరుపెంటలో మాట్లాడిన ఎంపీపీ రామారావు వెల్లడి**



**గరుగుబిల్లి, జనవరి 5, మేజర్ న్యూస్ :** రైతు సంక్షమమే ప్రభుత్వ ధ్యేయమని ఈ మేరకు రైతులకు భూ హక్కుల విషయంలో ఎదురవు తున్న ఇబ్బందులను తొలగిస్తూ కూటమి ప్రభుత్వం రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని మండల పరిషత్ అధ్యక్షలు ఉరిటి రామారావు వెల్లడించారు.మండల పరిధిలోని మరుపెంట గ్రామంలో ప్రత్యేక గ్రామ సభల ద్వారా ప్రభు త్వం నూతనంగా రాజముద్రతో మంజూరు చేసిన పట్టాదారు పాసు పుస్తకాలను ఎంపీపీ ఉరిటి రామా రావు సోమవారం రైతులకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా జరిగిన సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షలు ఉరిటి రామారావు మాట్లాడుతూ రైతు సంక్షమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేయడం జరుగుతుందన్నారు. ఈనేపథ్యంలో రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను అదు నాతన సాంకేతికతో రూపొందించి రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భూమి విస్తీర్ణంతో పాటు భూమికి సంబం ధించిన మ్యాప్ మరియు భద్రత కోసం క్యూ ఆర్ కోడ్ వంటి ప్రత్యేక తలు ఉన్నాయన్నారు.భూమిపై రైతులకు పూర్తి హక్కు కల్పించడమే కాకుండా ఎటువంటి వివాదాలకు తావు లేకుండా పారద ర్శకమైన రికార్డులను అందించడమే ఈ నూతన పాసు పుస్తకాల లక్ష్యం అని ఎంపీపీ ఉరిటి రామారావు తెలిపా రు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే ప్రాజెక్టులో భాగముగా రైతులకు ప్రభుత్వ అధికారిక రాజముద్రతో కూడిన కొత్త పట్టా దారు పాసు పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నా రు.ప్రస్తుతం పంపిణీ చేస్తున్న పాసు పుస్తకాల్లో ఏమైనా తప్పులు ఉంటే రైతులు ఆందోళన చెందవద్దని తప్పులను సరి చేసేందుకు రెవిన్యూ అధికారులు తగు చర్యలు చేపట్టను న్నారని ఎంపీపీ రామారావు పేర్కొ న్నారు.ఈసమావేశంలో మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ షేక్ ఫక్రుద్దీన్, మండల తహసిల్దార్ కార్యాలయం సి ఎస్ డి టి మారుతీరావు, తెలుగు దేశం పార్టీ నాయకులు, గ్రామ రెవిన్యూ అధికారి రాఘవరావు తది తరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ జిరామ్‌జిలో 125 రోజులు పని దినాలు

**– ఎంపీడీవో జి పైడితల్లి వెల్లడి – పెద్దూరులో సర్పంచ్ నారాయణ మ్మ,ఎల్లమునాయుడు – పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు**



**గరుగుబిల్లి, జనవరి 5, మేజర్ న్యూస్ :** వికసిత్ భారత్ జిరామ్‌జిలో వేతనదారులకు 125 రోజులు పని దినాలు కల్పించడం జరుగు తుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచాయతీలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు.

ఈ ప్రత్యేక గ్రామ సభలో పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ వికసిత్ భారత్ ఉపాధి మరియు జీవన ఉపాధి హామీ మిషన్ వి బి జి రాంజీ చట్టం 2025పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక గ్రామ సభల ను గ్రామపంచాయతీలు పరిధిలో నిర్వహించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి 125 రోజులు పెంపు వేతన చెల్లింపులకు సంబంధించి పారదర్శకత గ్రామస్థాయి ప్రణాళిక లు తదితర అంశాలపై ప్రజలకు వివ రించడం జరిగిందన్నారు.మండల పరిధిలోని 25 గ్రామ పంచాయతీల్లో సోమవారం గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో మరియు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో గ్రామ సభలను నిర్వహించమన్నా రు.ప్రత్యేక గ్రామసభలో గ్రామ పంచా యతీ సర్పంచ్ మచ్చ నారాయణ మ్మ,ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునా యుడు, గ్రామపంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు, ఉపాధి హామీ పథకం క్షత్ర సహాయకులు తెర్లి చిన్నమ్మలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని అమలు చేయాలి

**సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ**



**సీతానగరం, జనవరి 5 మేజర్ న్యూస్ :** మండలం పెదబోగిల వద్ద నిర్వహించిన, గ్రామసభలో సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ మాట్లాడుతూ, నూతనంగా తీసుకువచ్చిన విబి –జి –రామ్ జి స్కీమ్ ను రద్దుచేసి, పాత పద్ధతిలోనే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని ,గతంలో కేంద్ర ప్రభుత్వంవాటా 90%గాను, రాష్ట్ర ప్రభుత్వంవాటా 10% గాను నిధులు కేటాయింపులు జరిగేవి,నూతనంగా తీసుకువచ్చిన విబి –జి –రామ్ జి స్కీమ్ లో కేంద్ర ప్రభుత్వం 60% రాష్ట్ర ప్రభుత్వం 40% నిధులు కేటాయింపులు చేయాలని కొత్త నిబంధన తీసుకురావడం జరిగింది,ఈ కారణంగా రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం పడి కేటాయింపులు చేయకుండా నష్టం జరిగే ప్రమాదం ఉంది, నూతన చట్టంలో సంవత్సరంలో 60 రోజులు మించి పనులు చేయకూడదని నిషేధం విధించి నిబంధన తీసుకువచ్చింది, ఈ నూతన చట్టం వలన ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం జరిగి అవకాశం ఉంది. అన్ని రకాల పనులు గుర్తించి చేయాలి, కానీ నూతన చట్టంలో 4 రకాల పనులు మాత్రమే చేయాలని మార్పులు తీసుకొచ్చింది,గతంలో రైతు పొలాల్లో చేసే పనులకు ?50 లక్షలు వరకు అవసరాన్ని బట్టిఅంచనా వేయడం జరిగేది, కానీ నూతనంగా తీసుకువచ్చిన స్కీం ప్రకారం రైతుకు? 2, లక్షల వరకు మాత్రమే కేటాయింపులు చేయాలనే నిబంధన తీసుకువచ్చారు, నూతనంగా వచ్చిన స్కీమ్ వలన జరిగే మేలు కంటే నష్టం ఎక్కువగా జరుగుతుంది. కూలి రేట్లు గతంలో రోజు కూలి? 307రూపాయలు వచ్చేది,నూతనంగా తీసుకు వచ్చిన స్కీం లో రోజు కూలి? 240రూపాయలకు తగ్గించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి ?600 రూపాయలు, సంవత్సరానికి 200 రోజులు పని దినాలు పని కల్పించాలని కోరుతున్నాం. కావున మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేసి నూతనంగా తీసుకు వచ్చిన విబి –జి –రామ్ జి స్కీమ్ ను వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తూ స్కీం ను రద్దు చేయాలనిగ్రామ సభలో తీర్మానం చేయాలని స్పెషల్ ఆఫీసర్ ఎం, వెంకటరమణ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు సవరపు ఎంకయ్య, సురగాల సూరి, కందుకూరి లక్ష్మణరావు, పోతుల పార్వతమ్మ, బగ్గ నారాయణమ్మ, బోడెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక గ్రామసభలో వాల్ పోస్టర్‌లు ఆవిష్కరణ

**– ఆవిష్కరించిన సర్పంచ్ దుర్గా ప్రసాద్, గోపాలరావు, భాస్కరరావు – విబిజి రాంజీ మార్గదర్శకాలపై గ్రామసభ**



**గరుగుబిల్లి, జనవరి 4, మేజర్ న్యూస్ :** విబిజి రాంజీ చట్టం 2025పై అవగాహన కల్పించేందుకు మండల పరిధిలోని చినగుడబ సోమవారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈమేరకు గ్రామపంచాయతీ సర్పంచ్ ముడిల దుర్గాప్రసాద్, ఎంపిటిసి సభ్యులు పిల్లా భుజంగరావు,మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కరరావు, గ్రామ రెవెన్యూ అధికారి మాదలింగి ధనుంజయ రావు తదితరులు గ్రామసభ అనంత రం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపిడివో ఎల్ గోపాలరావు మాట్లాడుతూ కొత్త చట్టంలోని ముఖ్య అంశాలను గ్రామ సభలో ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న వికసిత్ భారత్, ఉపాధి మరియు జీవన ఉపాధి హామీ మిషన్, వి బి జి రాంజీ చట్టం, 2025పై అవగాహన కల్పించేందుకు గ్రామపంచాయతీల పరిధిలో ప్రత్యేక గ్రామసభలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామ పంచా యతీ కార్యదర్శి తిరుపతి భాస్కర రావు మాట్లాడుతూ ఈ గ్రామ సభల్లో కొత్త చట్టంలోని ముఖ్య అంశాలు ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి 125 రోజులు పెంపు, వేతన చెల్లిం పులకు సంబంధించి పారదర్శకత, గ్రామస్థాయి ప్రణాళికలు తదితర అంశాలపై ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ప్రత్యేక గ్రామసభలో గ్రామ రెవెన్యూ అధికారి మాదలింగి ధనుంజయరావు, ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు కోట్నాన నిర్మల, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చట్టాలపై గిరిజనులు అవగాహన పెంచుకోవాలి : హరిబాబు



**సీతంపేట జనవరి 5మేజర్ న్యూస్ :** చట్టాలపై గిరిజనులు అవగాహన పెంచుకోవాలనిజిల్లా న్యాయసలహ కార్యదర్శి హరిబాబు పులుపు నిచ్చారు. సోమవారం దోనుబాయిలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఫోక్సో, వరకట్నాలు, వేధింపులు వంటి వాటిపై అవగాహన పెంచుకోవాల న్నారు. తద్వారా ఎవరిని సంప్రదిస్తే మీకు న్యాయం జరుగుతోంది తెలుసు కోవచ్చున్నారు. ఐటీడీఏ ఏ పీఓ చిన్నబాబు మాట్లాడుతూ ఐటీడీఏ ద్వారా న్యాదలహకోసం సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దోనుబాయి ఏఎస్ఐ వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**– బ్యాంకు కార్యాలయం ఎదుట నినాదాలు**



**రామభద్రపురం, జనవరి 5 (మేజర్ న్యూస్) :** ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సిబ్బంది సోమవారం డీసీసీబీ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. వేతన సవరణ, బకాయిల చెల్లింపు, ఖాళీ పోస్టుల భర్తీతోపాటు జీవో నెంబరు 30ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సేవా కాలాన్ని 62 సం వత్సరాలకు పెంచాలని, దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉదృతం చేస్తామని రామభద్రపురం పీఏసీఎస్ సీఈవో చింతల వాసుదేవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవోలు కోట భాస్కరరావు, మజ్జి రమేష్నాయుడు, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభల వేదికపై దానా మాష్టారి కార్టూన్లుక చోటు



**రామభద్రపురం, జనవరి 5 (.మేజర్ న్యూస్) :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడు, ప్రముఖ కవి, రచయిత, కార్ట్యూనిస్టు దాలినాయుడు (దానా) మాస్టార్ వేసిన కార్టూన్లుకు మూడవ ప్రపంచ తెలుగు మహాసభలలో ప్రదర్శనకు చోటు దక్కింది. కార్టూన్లతో తెలుగు భాష వికాసం అన్న అంశంపై వేసిన ఈ కార్టూన్లలో ప్రదర్శనకు అర్సత సాధించిన కార్టూన్లను సభలో ప్రత్యేక విభాగంలో ప్రదర్శించారని దానా మాస్టార్ తెలిపారు. ఈ కార్టూన్లు ఆంధ్ర సారస్వత పరిషత్, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సత్యసాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణం గుంటూరులో ఈ సభలను ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు మాస్ట్రో డాక్టర్ గజన్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచంలో నలుమూలల తెలుగు కార్టూనిస్టులు వేసిన కార్టూన్లు ఎంపిక కాబడిన వాటిని ప్రదర్శనలో పెట్టినట్టు వారు ఒక ప్రకటనలో తెలిపారు. కాగా దానా మాష్టారుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.గోపాలనాయుడు, ఉపాధ్యాయులు బృం దం అభినందనలు తెలియజేశారు. ఇప్పటికే 2 వేలకుపైగా కార్టూన్లు గీసినట్టు దానా మాష్టార్ ఒక అభినందన సభలో తెలిపారు.

# చిలకాం పంచాయతీలో ప్రత్యేక గ్రామసభ

**– సభలో మాట్లాడిన ఎంపీటీసీ ద్వారపురెడ్డి సత్తిబాబు – సర్పంచ్ ద్వారపురెడ్డి గంగమ్మ తదితరులు**



**గరుగుబిల్లి, జనవరి 5, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిలకాం గ్రామ పంచాయతీల్లో సోమవారం వికసిత్ భారత్ ఉపాధి మరియు జీవన ఉపాధి హామీ మిషన్ విబిజి రాంజీ చట్టం 2025 పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక గ్రామ సభలో అరకు పార్ల మెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపి టిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) మాట్లాడుతూ వికసిత్ భారత్ జి రామ్ జి లో వేతనదారులకు 125 రోజులు పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు. వికసిత్ భారత్ ఉపాధి మరియు జీవన ఉపాధి హామీ మిషన్ వి బి జి రాంజీ చట్టం 2025పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక గ్రామ సభల ను గ్రామపంచాయతీలు పరిధిలో నిర్వహించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి 125 రోజులు పెంపు వేతన చెల్లింపులకు సంబంధించి పారదర్శకత గ్రామస్థాయి ప్రణాళిక లు తదితర అంశాలపై ప్రజలకు వివరించేందుకు ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించడం జరిగింద న్నారు. ఈగ్రామ సభలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ద్వారపురెడ్డి గంగమ్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు బలగ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షమమే ప్రభుత్వ ధ్యేయం నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం

**భోగాపురం, జనవరి 6 (మేజర్ న్యూస్) :** మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పేర్కొన్నారు. సోమవారం భోగాపురం మండలం ముక్కాం పంచాయతీలో నిర్వహించిన ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా అర్హులైన మత్స్యకారులకు సబ్సిడీపై మంజూరైన బోటు ఇంజిన్లు, వలలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్యకారులు సాంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, తద్వారా వేటలో రక్షణతో పాటు అధిక ఆదాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డిడి స్వరూపారాణి, డిప్యూటీ ఎంపీడీవో గాయత్రి, కార్యదర్శి మదీన, జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, తదితర నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి సహకార ఉద్యోగుల రిలే నిరహార దీక్షలు

**చీపురుపల్లి జనవరి 5 మేజర్ న్యూస్ :** సహకార సంఘాల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఏఐబీఈఏ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు సోమవారం స్థానిక జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ కార్యాలయం వద్ద చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా సహకార సంఘాల ఉద్యోగులు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ జేఏసి ఆధ్వర్యంలో జనవరి 5 నుంచి జనవరి 9 వరకు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కీలక సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ముఖ్యంగా 2019– 24 మధ్య బకాయి వేతనాల విడుదల, గ్రామ సహకార సంఘ సిబ్బందికి గ్రాట్యుటీ పెంపు, ఆరోగ్య బీమా సౌకర్యాల మెరుగుదల, పదోన్నతులు, అలాగే డిఎస్ఎల్ఎఫ్ ద్వారా ఉద్యోగ భర్తీలు వంటి అంశాలను ప్రస్తావించారు. ఉద్యోగుల కష్టాలను పరిగణనలోకి తీసుకోకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని యూనియన్ నాయకులు హెచ్చరించారు. నిరసనలో సొసైటీ కార్యదర్శులు బెల్లాన గోపాలం, చందక దినేష్ కుమార్, జగదీష్, పి.సంతోష్ కుమార్‌తో పాటు సొసైటీల సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య

మంగళవారం 05 డిసెంబర్ 2026

# భారత మార్కెట్లో స్కోడా ఆటో రజతోత్సవ వేడుకలు




**విశాఖపట్నం, జనవరి 5, మేజర్‌న్యూస్:** భారతదేశ ప్రయాణంలో 2025 సంవత్సరాన్ని స్కోడా ఆటో తన అత్యంత కీలకమైన మైలురాయిగా గుర్తించింది. దేశంలో తన 25వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న వేళ, సంస్థ తమ చరిత్రలోనే అత్యుత్తమ విక్రయాల ప్రదర్శనను కనబరిచింది. 2024లో అమ్ముడైన 35,166 యూనిట్లతో పోలిస్తే, 2025లో 107 శాతం వార్షిక వృద్ధితో 72,665 కార్లను విక్రయించి ఈ బ్రాండ్ ఏడాదిని ముగించింది. కైలాక్ కు లభించిన భారీ స్పందన, కొడిక్ పై కొనసాగుతున్న అభిమానం మరియు ఆక్టావియా ఆర్ఎస్ పునరాగమనం పట్ల చూపిన ఉత్సాహం ఈ బ్రాండ్‌తో కస్టమర్లకు ఉన్న బలమైన భావోద్వేగ అనుబంధాన్ని పునరుద్ఘాటిస్తున్నాయి. కుషాక్, స్లావియా కార్లకు కూడా నిలకడైన డిమాండ్ కొనసాగుతోంది. ఈ అసాధారణ ప్రదర్శనతో 2025 సంవత్సరం స్కోడా ఆటో ఇండియా చరిత్రలోనే అతిపెద్ద విజయవంతమైన ఏడాదిగా నిలిచింది. ఇది ప్రోడక్ట్‌లు, మార్కెట్లు మరియు కస్టమర్ టచ్‌పాయింట్‌ల వ్యాప్తంగా పెరిగిన వేగాన్ని ప్రతిబింబిస్తోందని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా తెలిపారు. "2025 సంవత్సరం మాకు ఎల్లప్పుడూ ప్రత్యేకంగా నిలిచిపోతుందన్నారు. ఇది భారతదేశంలో మా 25వ వార్షికోత్సవాన్ని సూచించడమే కాకుండా, మా చరిత్రలోనే అత్యంత మెరుగైన మరియు వైవిధ్యమైన ప్రోడక్ట్‌లను అందించిన ఏడాదిగా నిలిచింది. నెట్‌వర్క్ మరియు మార్కెట్ ఉనికి పరంగా కూడా మేము ఇప్పుడు అత్యంత విస్తృతమైన స్థాయిలో ఉన్నాము. వీటన్నింటికీ తోడు మా కస్టమర్లు మాపై చూపిన నమ్మకం మరియు ప్రేమ మమ్మల్ని భారతదేశంలోనే అత్యంత విజయవంతమైన ఏడాది వైపు నడిపించాయని చెప్పారు. మేము 2026లోకి అడుగుపెడుతున్న తరుణంలో, కొత్త ప్రోడక్ట్‌ల దూకుడు, గొప్ప విక్రయాలు మరియు విక్రయం తర్వాతి కార్యక్రమాలు.

## గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ దోహదం



**ఆమదాలవలస, జనవరి 5, మేజర్‌న్యూస్:** గ్రామ అభివృద్ధికి వికసిత్ భారత్ జి రామ్ జి ఉపాధి హామీ ఎంతగానో ఉపయోగపడుతుందని సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు. ఆమదాలవలస మండలం కట్యాచార్యులపేట గ్రామంలో సోమవారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నూతన సంకల్పం ఉపాధి కొత్త హామీ ఉందన్నారు. ఉపాధిలో 125 రోజులు పని దినాల పెంపు, నిరుద్యోగ భృతి కోసం మెరుగైన ఏర్పాటు, సమయానికి కూలి చెల్లింపు ఉంటుందన్నారు. ఈ గ్రామ సభ ద్వారా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక నిర్వహించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## టైక్వాండో పోటీల్లో గౌతమ్ సాయి ప్రతిభ




**ఆమదాలవలస, జనవరి 5, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం పట్టణంలో ఆదివారం ప్రారంభమైన ఏపీ రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో పట్టణంలోని భవిత పాఠశాలకు చెందిన యూకేజీ విద్యార్థి తమ్మినేని గౌతమ్ సాయి 19 కేజీల బరువుల విభాగంలో రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానంలో నిలిచి తన ప్రతిభను చాటాడు. గౌతమ్ సాయికి ఎమ్మెల్యే గోండు శంకర్ తో పాటు ఏపీ రాష్ట్ర అథెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు తదితరులు సిల్వర్ మెడల్ ని అందజేశారు. గౌతమ్ సాయిని పాఠశాల కరస్పాండెంట్ సువ్వారి మురళీధర్ రావు, డైరెక్టర్ ఎస్ సునీత, హెచ్ఎం వెంకటేశ్వరరావు తో పాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు సోమవారం అభినందించారు. భవిష్యత్తులో గౌతమ్ సాయి మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

# అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

**- భూసంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించాలి**

**- పి జిఆర్.ఎస్. మరియు రెవెన్యూ క్లినిక్ లకు 414 అర్జీలు**

**: జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 05, మేజర్‌న్యూస్:** భూ సంబంధిత సమస్యలను రెవిన్యూ క్లినిక్ ద్వారా సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని. పి జి ఆర్ ఎస్ కు వచ్చే అర్జీదారుల సమస్యలను సంబంధిత అధికారులు వ్యక్తిగతంగా క్షత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు.జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం 1 మరియు 2 లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. మరియు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గూర్చి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాల ని తెలిపారు. అదేవిధంగా డివిజను, మండల, గ్రామస్థాయిలలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరయి ఆయా స్థాయిల లోనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కారం అయ్యే సమస్యలను పరిష్కరించి ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షత్రస్థాయిలోనే పరిష్కరించాల ని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని, గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టరేట్ లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్ లో 155, మరియు రెవిన్యూ క్లినిక్ లో 259 అర్జీలు, మొత్తం 414 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మ, మనోరమ, రామ మాణి, అనిత సిపిఓ జి.రామారావు, డ్వామా, మెప్మా, గృహనిర్మాణ పథక సంచాలకులు పూర్ణిమ దేవి, సరోజినీ, శ్రీనివాస్, జిల్లా రవాణా శాఖ అధికారి జి మనోహర్, జిల్లా సర్వే మరియు భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## వరి నూర్పిడిలతో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**- రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి**



**ఆమదాలవలస, జనవరి 5, మేజర్‌న్యూస్:** రైతులు పొలాల్లో తగిన జాగ్రత్తలు పాటించకుండా వరి పంటలు నూర్పిడి చేయడం వలన డివిజన్ పరిధిలోని గల పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పొలాల్లో యంత్రాల ద్వారా వరి పంటను నూర్పిడి చేయడం వలన గాలి వేగానికి గడ్డి మొత్తం 11కే వీ, 33కేవీ విద్యుత్ తీగలపై పడి ఉంటున్నాయి. దీనివలన తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది.ఒకరిద్దరు నూర్పిడి యంత్రాల ఆపరేటర్లు చేసిన ఈ పనుల వల్ల మొత్తం మండలాలు, గ్రామాలలో విద్యుత్ సరఫరాకి తీవ్ర ఇబ్బందిని కలిగిస్తుంది. వరినూర్పుడి యంత్రాల ద్వారా వరిని తూర్పారబట్టే సమయంలో విద్యుత్తు లైనులకు దూరంగా గాలి లేని చోట నూర్పిడి చేయవలసిందిగా రైతులకు, యంత్రాల ఆపరేటర్లకు విద్యుత్ శాఖ ద్వారా సూచించారు. రైతులు తగిన జాగ్రత్తలు పాటించి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## పురుషోత్తపురంలో ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత




**సరుబుజ్జిలి, జనవరి 5, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అవగాహన కార్యక్రమంలో భాగంగా కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. డిజిటల్ లావాదేవీలపై ఖాతాదారులకు కళాజాత ద్వారా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క బ్యాంకు ఖాతాదారుడు లావాదేవీల పై అవగాహన కలిగి ఉండాలని, లేకుంటే సైబర్ మోసాలకు గురికాక తప్పదని హెచ్చరించారు. అపరిచిత వ్యక్తులకు ఆధార్, ఓటిపి నెంబర్లు చెప్పరాదని సూచించారు. ఏటీఎం వినియోగంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్నా బ్యాంకు టోల్ ఫ్రీ నెంబర్ ను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో దేమునిగుమ్మం వెంకన్న హుండీ ఆదాయం



**అనకాపల్లి, జనవరి 5, మేజర్‌న్యూస్:** పట్టణంలోని దేమునిగుమ్మం వెంకటేశ్వర స్వామి వారి 12 రోజులకు ముక్కోటి ఏకాదశి పర్వదినం శుభ సందర్భంగా రికార్డ్ స్థాయిలో హుండీ ఆదాయం రూ.4 లక్షల 258/- ఆదాయం వచ్చిందని, దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్ పర్యవేక్షణలో శ్రీవారి భక్తులు సోమవారం లెక్కించడం జరిగిందని దేవాలయం ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఈవో బి మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అర్చకులు పులకండం ప్రసాదు, ధర్మకర్తలు గోలి మురళి, పోలీస్ శాఖ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అరట్లకోటలో సప్త సప్తాహ వైభవ మహోత్సవం



పాయకరావుపేట జనవరి 5 మేజర్ న్యూస్: మండలంలోని అరట్లకోట గ్రామంలో రామాలయంలో సప్త సప్తాహ మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏట గ్రామంలో సప్తాహ మహోత్సవం నిర్వహిస్తూ వచ్చారు. ఈ ఏడాది సప్త సప్తాహం నిర్వహించాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. ఈ మేరకు గత నెల 12వ తేదీ నుంచి ఈనెల 30వ తేదీ వరకు 49 రోజులపాటు శ్రీ భగవాన్నామ భజన మహోత్సవాలు రాత్రి, పగలు తేడా లేకుండా నిర్వహిస్తారు. సోమవారం నుండి కట్టా కుటుంబానికి చెందిన వారి ఆధ్వర్యంలో సప్త సప్తాహ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సప్తాహ మహోత్సవాలు నిర్వహించడం వల్ల గ్రామానికి మంచి జరుగుతుందని, గ్రామంలో ప్రజలు సుభిక్షంగా ఉంటున్నారని, ఎక్కువమంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కట్ట శ్రీను తెలిపారు.

## శ్రీరాంపురంలో ప్రత్యేక పారిశుధ్య పనులు



**పాయకరావుపేట, జనవరి 5, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి వై.సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించారు. గ్రామంలోని రాజగోపాలపురానికి వెళ్లే రోడ్డులో ప్రభుత్వ పాఠశాలల వద్ద నిత్యం చెత్తా చెదారంతో నిండి ఉండేది. ఎన్నిసార్లు శుభ్రం చేయించిన ఆ ప్రాంత ప్రజలు అక్కడనే చెత్త వేసి,విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.దీనిపై స్పందించిన సర్పంచి,పంచాయతీ కార్యదర్శి అక్కడ చెత్తను తొలగించి, గ్రీన్ క్లాత్ లు ఏర్పాటు చేసి, చెత్త వెయ్యవద్దని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

## అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి

**- సహాయ కలెక్టర్ (శిక్షణ)పృథ్వీ రాజ్ కుమార్ - 173 అర్జీలు స్వీకరణ**

**శ్రీకాకుళం, జనవరి 05, మేజర్‌న్యూస్:** అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలని సహాయ కలెక్టర్ ( శిక్షణ) పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదికలో రిటైర్డ్ జిల్లా రెవెన్యూ అధికారి ( పలాస ఎయిర్పోర్ట్ ప్రత్యేక అధికారి) ఎం. వెంకటేశ్వరరావు, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్ లు తో కలసి ఆయన అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీలు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలకు సంబంధించి వివిధ శాఖల 173 అర్జీలు స్వీకరించారు. , రెవెన్యూ-69, సోషల్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పవర్టీ-49, పంచాయతీ రాజ్-9, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ 7, వ్యవసాయ శాఖ 5, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ 5, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-5, ఎపిఈపీడిసియల్-4, రూరల్ వాటర్ సప్లై ఇంజనీరింగ్ 3, రూరల్ డెవలప్మెంట్ 3, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ 2, మెడికల్ ఎడ్యుకేషన్ 2, వాటర్ రిసోర్సెస్ 2, స్కూల్ ఎడ్యుకేషన్ 2, మైన్స్ అండ్ జియాలజీ 2, సమగ్ర శిక్ష 1, ఎండోమెంట్ 1, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంటు 1, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు 1 అర్జీలను స్వీకరించారు. అర్జీలు స్వీకరణలో , జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మణమూర్తి, రిటైర్డ్ జిల్లా రెవెన్యూ అధికారి ( పలాస ఎయిర్పోర్ట్ ప్రత్యేక అధికారి )ఎం. వెంకటేశ్వరరావు, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్ లు ఉన్నారు. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాత్యకి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**పాయకరావుపేట, జనవరి 5, మేజర్‌న్యూస్:** సాత్యకి ఆధ్వర్యంలో పట్టణంలోని రఘుపతి ఫంక్షన్ హాల్ లో మహిళలకు వివిధ రకాల పోటీలు ఏర్పాటు చేసి,ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా రంగోలి,శారీ కాంపిటీషన్,శారీ హౌస్ తదితర పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతిగా డ్రెస్సింగ్ టేబుల్,రెండవ బహుమతిగా స్మార్ట్ వాచ్,మూడవ బహుమతిగా 30 మందికి పట్టు చీరలు, వందమందికి పైగా లక్కీ డిప్ బహుమతులు, ప్రతి ఒక్కరికి ఒక బహుమతి వచ్చే విధంగా నిర్వాహకులు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రంధి శ్రీనివాస్,కక్కిరాల నాని,పోలిశెట్టి రాజేష్,పురా సత్యనారాయణ,పోలిశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మరాజుపేట పంచాయతీ కార్మికుని కి సత్కారం



**మునగపాక, జనవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో సోమవారం సర్పంచ్ భీమిశెట్టి మంగ లక్ష్మ కృష్ణారావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు, పంచాయతీ పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న ముప్పిడి నాగరాజును సన్మానించారు, ఈ సమావేశంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, ఉపసర్పంచ్ కాండ్రేగుల జగన్ పాల్గొని మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని, సకాలంలో ఇంటి, భూమి, ట్యాక్సును ప్రజలు కట్టాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము, కూటమి నాయకులు బివి రమణ, కాండ్రేగుల జగన్మోహన్, దొడ్డ భాస్కరరావు, నర్సింగరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## నర్సీపట్నం శ్రీ స్వామి అయ్యప్ప ఆలయంలో మకరజ్యోతి మహోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

**– ముహూర్తపు రాట వేసి పనులను ప్రారంభించిన కౌన్సిలర్ చింతకాయల రాజేష్**





**నర్సీపట్నం, జనవరి 5, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం స్థానిక శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో ఃమకరజ్యోతి మహోత్సవాల నిర్వహణకు రంగం సిద్ధమైంది. జనవరి 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా జరగనున్న ఈ ఉత్సవాల ఏర్పాట్లను కౌన్సిలర్ చింతకాయల రాజేష్ సోమవారం రాట వేసి లాంఛనంగా ప్రారంభించారు. ఆలయంలో విశేష పూజలు నిర్వహించిన అనంతరం, ఉత్సవ పనులకు ముహూర్తపు రాట వేసి, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, 1983 నుంచి అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తుండటం అభినందనీయమని, భక్తులందరూ ఈ వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు కార్యక్రమ వివరాలు తెలియజేశారు. జనవరి 14 నుండి 16 వరకు మూడు రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం స్వామివారికి విశేష పూజలు, పంచామృతాభిషేకాలు జరుగుతాయి. ముఖ్యంగా 15వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటలకు కేరళ వాయిద్యాలు, భజన బృందాలతో స్వామివారి రథయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. అదే రోజు రాత్రి 7 గంటలకు జాయింట్ కలెక్టర్ భరద్వాజ్, ఐజీ సత్యనారాయణ గారితో పాటు.. ప్రముఖ సంగీత దర్శకుడు కోటి, గాయకుడు మనో, సినీ నటుడు శ్రీ సత్యసాయి శ్రీనివాస్ తదితరులను సన్మానించనున్నారు. అనంతరం రోషన్ లాల్ ఆర్కెస్ట్రా వారి సంగీత విభావరి, గజముఖ నృత్య అకాడమీ వారి క్లాసికల్ డ్యాన్స్ ప్రదర్శనలు భక్తులను అలరించనున్నాయి. ఉత్సవాల్లో చివరి రోజైన 16వ తేదీ శుక్రవారం రాత్రి, ప్రముఖ కొరియోగ్రాఫర్ పండు మాస్టర్, జబర్దస్త్ మరియు ఢీ–షో ఫేమ్ ఆర్టిస్టులతో బాలు రైడర్స్ ఆధ్వర్యంలో ‹డాన్స్ బేబీ డాన్స్› అనే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ మూడు రోజుల మహోత్సవాలకు ముఖ్య అతిథులుగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు దంపతులు, టి.డి.పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ దంపతులు, కౌన్సిలర్ రాజేష్ దంపతులు హాజరుకానునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మధు. శ్రీకాంత్. లంక ప్రసాద్. కుప్పిలి స్వామి. లాలం మురళి క్యాంటీన్ రాజు.ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక టిడిపి నాయకులు, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## హొటల్ నోవాటెల్‌లో సూత్రా

**- ఎగ్జిబిషన్ ప్రారంభం**



**విశాఖపట్నం, జనవరి 5, మేజర్‌న్యూస్:** ది ఇండియన్ ఫ్యాషన్ ఎగ్జిబిషన్ గా పేరుగాంచిన సూత్రా ఎగ్జిబిషన్ బీచ్ రోడ్ లోని నోవెటల్ హొటల్ లో ప్రారంభించారు. నూతన సంవత్సరము సంక్రాంతి సందర్భంగా వివాహ వస్త్రాలు, ఇతరత్రా ఫ్యాషన్ ఉత్పత్తుల ప్రత్యేక ప్రదర్శనగా సూత్ర ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన మరియు అమ్మకాలు సోమవారం తో ముగెనున్నయని, ఈ ఒక్కరోజు మాత్రమే అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు చెప్పారు. అనురాగ్ గోల్డ్ జువెలరీ, టెక్నో డార్జీ, సేఫ్టీ పింజ్ వారణాసి, సాఖ్ యూనిక్ దుస్తులు, లేబుల్ కవిత, సోనాలి జైన్, యోగితా ఎలిగెంట్, అంకన్ క్రియేషన్ కోల్‌కతా, అంకన్ క్రియేషన్ కోల్‌కతా, ట్రడ్కా క్రియేషన్ ఆఫర్‌ల ద్వారా అలంకరించబడినవి సహా భారతదేశం నలుమూలల నుండి విశిష్టమైన డిజైనర్లు మరియు ప్రీమియం లేబుల్‌లను సూత్ర ఎగ్జిబిషన్ లో ప్రదర్శిస్తూనే ఉన్నారు. అందరూ ఆహ్వానితులే అని, ప్రవేశం ఉచితమని, షాపింగ్ సోమవారం రాత్రి 9:00 గంటల వరకు తెరిచి ఉంటుందన్నారు.

## రైతు సంక్షమానికి కూటమి ప్రభుత్వం కృషి..

**– రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు...**



**డుంబ్రిగుడ, జనవరి 5, మేజర్‌న్యూస్:** రైతు సంక్షమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ టి. సుబ్బారావు అన్నారు. మండలంలోని కంద్రుం, ఒంబి గ్రామాలలో మండల తాసిల్దార్ త్రివేణి ఆధ్వర్యంలో రైతులకు పట్టా పాస్ బుక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వం రాజముద్రత కూడిన పాస్ పుస్తకాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటిని ప్రతి ఒక్క రైతులు భద్రపరిచి వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద్, తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి, తెలుగుదేశం పార్టీ పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు భాస్కరరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి నాట్యంలో మేఘన ప్రతిభ



సరుబుజ్జిలి గ్రామానికి చెందిన వెలమల మేఘన కూచిపూడి నాట్యంలో తన ప్రతిభను చూపి సంక్రాంతి స్వర్ణ భారతి నంది పురస్కారం అందుకున్నారు. రవీంద్ర భారతి హైదరాబాదులో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ పోటీల్లో మేఘన పాల్గొని ఈ అవార్డును పొందారు. కూచిపూడి నాట్యంలో టీచర్ కూన శ్రీలత ఆధ్వర్యంలో ఈ పోటీల్లో పాల్గొని ఈ అవార్డును గెలుపొందినట్లు మేఘన తెలియజేశారు. ప్రస్తుతం మేఘన సరుబుజ్జిలి మండల కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాలలో ఏడవ తరగతి విద్యను అభ్యసిస్తున్నారు. ఈ వార్డు పొందడం పట్ల విద్యార్థి మేఘనను పలువురు అభినందించారు.

## శాఖా గ్రంధాలయం కు 59 పుస్తకాలు బహుకరణ




**నర్సీపట్నం, జనవరి 5, మేజర్‌న్యూస్:** జనవిజ్ఞాన వేదిక ఫౌండర్ మెంబర్ డాక్టర్ బ్రహ్మారెడ్డి నర్సీపట్నం శాఖా గ్రంధాలయానికి 59 విలువైన ప్రజల ఆరోగ్యం ప్రజల చేతుల్లోకి అనే పుస్తకం తో పాటు మంచి పుస్తకాలను బహుకరించారు వీటిని సోమవారం విశ్రాంత లైబ్రేరియన్_. త్రిమూర్తులు ఆవిష్కరించి లైబ్రేరియన్ పి. దమయంతి కి అందజేశారు, డాక్టర్ బ్రహ్మారెడ్డి ఇటీవల నర్సీపట్నం వచ్చినప్పుడు గ్రంథలయాన్ని దర్శించి నిర్వహిస్తున్న తీరుపట్ల ఆనందం వ్యక్తం చేసి లైబ్రేరియన్ దమయంతిని అభినందించారు,ఈ కార్యక్రమంలో విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ పి. ప్రభాకర్ పోటీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదివాసి కుటుంబాలకు రగ్గులు పంపిణీ..



**డుంబ్రిగుడ, జనవరి 5, మేజర్‌న్యూస్:** ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో 80 మంది ఆదివాసి కుటుంబాలకు ఉచితంగా రగ్గులు పంపిణీ చేయడం జరిగిందని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సూర్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో మండలంలోని సాగర పంచాయతీ అడప వలస, తూటంగి పంచాయితీ లా సేరు, బల్లకట్టు, బూసిపుట్టు, బల్డ గడ్డ, గ్రామాలలో ఉచితంగా నిరుపేద గిరిజన కుటుంబాలకు 350 రగ్గులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీపీని అభినందించిన మాజీ ఎమ్మెల్యే



**అరకులోయ, జనవరి 5, మేజర్‌న్యూస్:** అనంతగిరి నూతన ఎంపీపీ, కోనాపురం పంచాయతీ మాజీ సర్పంచ్,మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మాజీ అధ్యక్షురాలు తడబారికి.మితులని మాజీ ఎమ్మెల్యే,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చెట్టి.పాల్గుణ అభినందించారు.అనంతగిరి మండల ప్రజా పరిషత్ అధ్యక్ష పదవికి అధికారులు పగడ్బందీగా సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో చిలకలగెడ్డ సెగ్మెంట్ నుంచి ఎంపీటీసీగా గెలుపొందిన తడబారికి.మితులని మండల ప్రజా పరిషత్ పాలకవర్గ సభ్యులు ఎన్నుకున్నారు.ఇంతవరకు ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించిన అనంతగిరి సెగ్మెంట్ ఎంపీటీసీ శెట్టి. నీలవేణి పాలనపై అసంతృప్తి వ్యక్తం చేసిన 11 మంది ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానం పెట్టి పదవిని కోల్పోయేటట్టు చేశారు.దీంతో రాష్ట్ర ఎన్నికల అధికారి జారీచేసిన నోటిఫికేషన్లను పరిగణలోకి తీసుకొని అధికార యంత్రాంగం ఎన్నికలు నిర్వహించింది.ఎంపీపీ పదవి కోసం పలువురు ఆశావాహులు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ మొదటి నుంచి ఎంపీపీ పదవిని దక్కించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేసిన చిలకల గెడ్డ సెగ్మెంట్ ఎంపీటీసీ తడబారికి.మితులనే పాలకవర్గ సభ్యులు ఎన్నుకున్నారు.ఈ నేపథ్యంలో అనంతగిరి కొత్త ఎంపీపీకి మాజీ ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు.నూతన ఎంపీపీ తో పాటు ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు పలికిన ఇతర సెగ్మెంట్ ఎంపీపీలకు కూడా మాజీ ఎమ్మెల్యే సన్మానించారు. అరకులోయ లోని పద్మాపురం కూడలి వద్ద ఉన్న మాజీ ఎమ్మెల్యే నివాస గృహం ప్రాంగణంలో ఈసత్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మినిస్టీరియల్ ఉద్యోగ సంఘం అధ్యక్షుడిగా లక్ష్మనారాయణ



**దేవరాపల్లి, జనవరి 5, మేజర్‌న్యూస్:** పంచాయతీరాజ్ మినిస్ట్రియల్ అసోసియేషన్. కోటపాడు యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నికయింది. యూనిట్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘం అధ్యక్షుడిగా డి.వి. లక్ష్మనారాయణ ఎన్నికయ్యారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘం ఎన్నిక .కోటపాడులో సోమవారం పిఐయు ఇంజనీరింగ్ కార్యాలయంలో జరిగింది. ఈ ఎన్నికలో సంఘ అధ్యక్షుడిగా దేవరాపల్లి ఎంపీడీవో కార్యాలయం పరిపాలనాధికారి డి.వి. లక్ష్మనారాయణ, ఉపాధ్యక్షులుగా ఆర్.రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ ఈశ్వరరావు, సహాయ కార్యదర్శిగా శివప్రసాద్, కోసధికారిగా బి.మహేశ్వరి, జిల్లా కౌన్సిలర్ గా జి సుధారాణి, ఎన్. సాంబశివరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను మండల అధికారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## గంజాయి జోలికి పోవొద్దు: ఖైదీలుగా మారొద్దు!




**అరకులోయ, జనవరి 5, మేజర్‌న్యూస్:** గంజాయి జోలికి పోవద్దు, ఖైదీలుగా మారవద్దని భారత మాజీ క్రికెటర్,పశ్చిమ బెంగాల్ ,బెహరమ్ పూర్, తృణమూల్ కాంగ్రెస్ కు చెందిన లోక్ సభ ఎంపీ యూసఫ్ పఠాన్ పేర్కొన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కామర్స్ కమిటీ సభ్యులైన ఎంపీలతో కలిసి సే నో టు గాంజా వాల్ పోస్టర్లను ఆయన సోమవారం ఆవిష్కరించారు. పార్లమెంటరీ స్టాండింగ్ కామర్స్ కమిటీ సభ్యులతో కూడిన బృందం అరకులోయను ఆదివారం సందర్శించింది. ఈ బృందంలో ఓ సభ్యుడైన భారత మాజీ క్రికెటర్,ప్రస్తుత ఎంపీ యూసఫ్ పఠాన్ సహచర ఎంపీలందరూ పాడేరు డి.ఎస్.పి, ఆర్ఆర్ వి ఎస్ అభిషేక్ తో కలిసి గంజాయి జోలికి పోయి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దంటూ అవగాహన కల్పించారు. అవగాహన కార్యక్రమాన్ని పురస్కరించుకొని గోడపత్రికలఆవిష్కరణ చేపట్టారు.ఈ సందర్భంగా పార్లమెంటరీ స్టాండింగ్ కామర్స్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. హాని తలపెట్టే గంజాయి సాగు, అక్రమ రవాణా వంటి కార్యకలాపాలకు పాల్పడవద్దని సభ్యులు చెప్పారు.గంజాయి జోలికి పోకుండా ఆదాయాన్నిచ్చే కాఫీ,మిరియాలు వంటి పంటల సాగుపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. అనంతరం పర్యాటక కేంద్రాలను వీక్షంచారు. అరకులోయ పరిసరాల సందర్శిత ప్రాంతాలను తిలకించి ఆనందపడ్డారు. స్థానిక గిరిజన సంస్కృతి మ్యూజియంలో పొందుపరిచిన ఆదివాసుల సంస్కృతి,సంప్రదాయాలు, ఆచార,వ్యవహారాలకు సంబంధించిన కళాకృతులను వీక్షంచారు.మ్యూజియం ప్రాంగణంలోని గిరిజన మహిళల దింసా ప్రతిమలతో బృంద సభ్యులు ఫోటోలు దిగారు.కాగా!అరకులోయ పర్యటనకు విచ్చేసిన పార్లమెంటరీ కామర్స్ స్టాండింగ్ కమిటీ బృందానికి పాడేరు డిఎస్ పి,ఆర్ఆర్ వి ఎస్ అభిషేక్ నేతృత్వంలో స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి, స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి.గోపాలరావు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.ఈ పర్యటనలో పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వారంలో ప్రజా ఫిర్యాదులను సత్వరం పరిష్కారించాలి

**– ప్రజా ఫిర్యాదుల వేదికలో 47 ఫిర్యాదుల స్వీకరణ**

**– జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్**



**అనకాపల్లి, జనవరి 5, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ మొత్తం 47 ఫిర్యాదులను స్వీకరించారు. భూ తగాదాలు ఉ 22, కుటుంబ కలహాలు 3, మోసపూరిత వ్యవహారాలు ఉ 2, ఇతర విభాగాలకు చెందినవి ఉ 20 ఫిర్యాదులు స్వీకరించామన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశిస్తూ "ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలి. 7 రోజుల్లోపు విచారణ పూర్తిచేసి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. చేపట్టిన చర్యల నివేదికలను జిల్లా పోలీసు కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలి," అని స్పష్టం చేశారు. ఫిర్యాదుదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న అదనపు ఎస్పీ స్పందిస్తూ "ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత. ప్రజా సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారు," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చెట్టుపల్లి లో వికసిత భారత్

## : జి రామ్ జి గ్రామసభ



**నర్సీపట్నం, జనవరి 5, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో వికసితభారత్ జిరాంజి పేరుతో గ్రామ సభ పంచాయతీ సెక్రటరీలు ఉపాధి హామీ పథకం సిబ్బంది ఆధ్వర్యంలో కూటమి నాయకులు ముఖ్య అతిథులుగా ఉపాధి శ్రామికుల సమక్షంలో గ్రామసభ జరిగినది ఈ కార్యక్రమం లో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు చక్రవర్తి మాట్లాడుతూ నిరుద్యోగ భృతి కోసం మెరుగైన ఏర్పాటు, సమయానికి కూలి చెల్లింపు పనిచేసిన దినానికి చెల్లింపులు ఆలస్యమైతే ఆలస్య పరిహారం వీటితో పాటుగా వికసిట్ గ్రామపంచాయతీ ప్రణాళిక స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామం గ్రామంలో ఉన్నటువంటి ప్రజలందరూ కూడా సహకరించి ఇప్పటివరకు వందరోజులే పని ఉండేది ఇకనుండి 125 రోజులు పని కల్పించబడుతుంది జాబ్ కార్డు లేని వారందరూ కూడా జాబ్ కార్డ్ చేయించుకుని ఉపాధి పొందడంతో పాటు మీ కుటుంబ ఉన్నతికి తోడ్పడాలని అదేవిధంగా స్వచ్ఛ పంచాయతీ దిశగా మన పంచాయతీని అవార్డు పొందే లాగా మన గ్రామ ప్రజలందరూ పంచాయతీ సిబ్బందికి సహకరించి స్వచ్ఛ చెట్టుపల్లి అవార్డును గెలుచుకుందాం అని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రావణి, ఫణి, గ్రామ సర్పంచ్ నాగరత్నం సూరిబాబు, వైస్ ఎంపీపీ ఇన్నం రమణరత్నం, తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ కలిమి సత్తిబాబు, ఉపాధి హామీ పథకం విఆర్పి షేక్ జిలాని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాజన్న పాల్గొన్నారు.

## చుచుకొండ - గణపర్తి లో హిందూ సమ్మేళనం



**మునగపాక, జనవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలో చూచుకొండ గణపర్తి గ్రామాలలోఉదయం తెల్లవారు 5 గంటలకి, గణపర్తి సంఘ్ మండలి కేంద్రం గా, cహిందూ సమ్మేళనంc కార్యక్రమం మరియు రామాలయ ధనుర్మాస మేలుకొలుపు భక్తులు ఆద్వర్యం లో నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమంకి ముఖ్య వక్త గా పూజ్య శ్రీ ః శ్రావణ చైతన్యనంద చిన్న స్వామీ c విచ్చేసి, హిందూ ధర్మ విశిష్టతను గురించి బోధించి, హిందువు గా పుట్టాలి - హిందువు గా ఎదగాలి, , హిందువు గా బతకాలి- హిందువు గా చావాలి అని, గ్రామాల్లో మన హైందవ ధర్మం గురించి తప్పుడు మాటలు మాట్లాడుతూ , బలవంతపు మత మార్పిడులు చేస్తున్న వారిని చూసి మౌనం వహించి నట్లయితే, అధి మనకి మనం చేస్తున్న దేశ ద్రోహం అని, మనం ఖండించ వలసిన అవసరం ఎంతైనా ఉందని స్వామి జీ చెప్పి తున్నారుఈ కార్యక్రమంలో కిష్టప్ప.పంతులు , రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ జిల్లా సహ కార్య వాహ:- మునసాల.సతీష్, ఉత్తరాంధ్ర సమరసతా సేవ పౌశీడేషన్ ధర్మ ప్రచరక్:- ఆడారి.గంగాధర్, కశింకోట ఖండ శారీరక ప్రముఖ్:- ద్వారపురెడ్డి.వాసు, గణపర్తి మాజీ సర్పంచ్ కర్రీ రామ నాగేశ్వరరావు, ఎంపీటీసీ కాంద్రేగుల కిరణ్, గురుస్వామి.రామ కృష్ణ, యల్లపు. శ్రీను స్వామి, వీర మహేశ్వరరావు, చుచుకొండ గణపర్తి రాములు వారి భక్తులు, హైందవ సోదర, సోదరీ మణులు పాల్గొన్నారు

# రాజముద్రతో భూమి పాస్ పుస్తకాలు పంపిణీ



**మునగపాక, జనవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో సోమ వారం రాజముద్రతో ముద్రించిన పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ మరియు గ్రామ సభ సర్పంచ్ కాంద్రేగుల నూకరాజు అధ్యక్షతన నిర్వహించారు, ఈ కార్యక్రమానికి అతిధులుగా కూటమి నాయకులు కొయిలాడ దశావతారం, మల్ల వరహ నర్సింగ్ రావు, సూరిశెట్టి శివాజీ , మల్ల రాజేష్, మల్ల శేషు, మల్ల మల్లయ్య నాయుడు , చేతుల మీదగా రైతులకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో పాస్ పుస్తకాలపై,సర్వే రాళ్లపై, తన బొమ్మతో ముద్రించి పంపిణీ చేశారని దీనిని ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి, వైకాపాను ఓడించి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని అన్నారు, ఈ కార్యక్రమంలో రీసర్వ డిటీ భరత్, వీఆర్వోలు రాము, మండల వైసిపి మహిళా అధ్యక్షరాలు చీర రమణమ్మ, గ్రామ శాఖ టిడిపి అధ్యక్షుడు ఆడారి బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




దేవరాపల్లి, జనవరి 5, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో ఎం.వి సువర్ణరాజు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కూలీలతో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గతంలో ఉన్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరుకు బదులుగా వికసిత్ భారత్ ఉపాధి జీవనోపాధి హామీ మిషన్ వి బి జి రామ్ గా పేరును మారుస్తూ కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని అమలు చేసిందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ వంద రోజుల పనులను 125 రోజులకు పెంచడం జరిగిందన్నారు. ఉపాధి కూలీలకు పని కల్పించిన పక్షంలో నిరుద్యోగ భృతి కింద లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని పని వేతనాలను ఆలస్యం చేస్తే పరిహారం చెల్లించే విధంగా చట్టంలో కీలక మార్పులు చేశారన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలో నిర్వహించడం జరుగుతుందన్నారు గ్రామసభల్లో గ్రామాల అభివృద్ధి ప్రణాళికలు, నీటి భద్రత గ్రామీణ మౌలిక వసతులు జీవనోపాధి, అభివృద్ధి అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. అనంతరం చెత్త సంపద తయారీ కేంద్రాలను, పారిశుద్ధ్య పనులను ఎంపీడీవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అలి వేణమ్మ, ఉపాధి హామీ ఎపిఓ రుక్మిణి దేవి, దేవరాపల్లి సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, పంచాయతీ కార్యదర్శి అనంత ఉమాదేవి, వార్డు నెంబర్లు కొల్లి ఈశ్వరరావు, కాటపల్లి సృజన, మండల స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ విపివి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కి ఆద్యుడు చంద్రబాబు నాయుడు



**ఆమదాలవలస, జనవరి 5, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఏ అభివృద్ధి పని జరిగిన అది తన ఘనతే నని క్రెడిట్ చోరీకి పాల్పడడంలో ఆద్యుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలస వైసీపీ కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయంలో రూపుదిద్దుకున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటులో 10 శాతం పాత్ర కూడా లేని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్త, కర్మ, క్రియ తానేనని చెప్పుకుంటూ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని అన్నారు. 2014వ సంవత్సరంలో రాష్ట్ర విభజనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్నేషనల్ విమానాశ్రయం లేదని కోస్టల్ ఏరియా ఉన్న రాష్ట్రమని పలు దేశాలకు గేట్ వే లా ఉంటుందని ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేయాలన్న కేంద్ర సంకల్పంతో అప్పటి పౌర విమానయాన శాఖ మంత్రి అశోక గజపతిరాజు చొరవతో భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేయడానికి రూపకల్పన జరిగిందని అన్నారు. 2015 - 19వ సంవత్సరాల మధ్యకాలంలో భోగాపురం విమానాశ్రయం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పది శాతం పనులు కూడా జరగలేదని అన్నారు. భూ సేకరణ ఆర్ఆర్ ప్యాకేజీ కేంద్ర రాష్ట్ర అనుమతులు ట్రెంచ్ ఏర్పాటు చేసి పి పి మోడ్లో టెండర్లను పిలవాలని కానీ టిడిపి హయాంలో అలా జరగలేదని అన్నారు. ఫేజ్ వన్ కింద 2700 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉండగా ఐదు శాతం మాత్రమే చేసి టిడిపి వాళ్లతోనే హైకోర్టులో కేసు వేయడంతో భూ సేకరణ నిలిపివేయాలని కోర్టు స్టే ఇచ్చిందని అన్నారు. దాంతో భోగాపురంలో ఇంటర్నేషనల్ విమానాశ్రయం నెలకొల్పడం జరగదని 2007లో విజయవాడలోని గన్నవరం విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా మార్చివేశారని అన్నారు. విశాఖపట్నం మీద గాని, ఉత్తరాంధ్ర మీద గాని చంద్రబాబు నాయుడుకు ఎప్పుడు ప్రేమ బాధ్యత లేవని అన్నారు. 2019లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 2020లో పిపిపి విధానంలో గ్రంధి మల్లికార్జున రావు సంస్థకు టెండర్ ద్వారా నిర్మాణ బాధ్యతలను అప్పగించారని అన్నారు. చంద్రబాబు నాయుడు భూ సేకరణ అనుమతులు కోర్టు కేసులో పరిష్కరించకుండా పదవీకాలం పూర్తి కావస్తున్నందున 2019 ఫిబ్రవరిలో మళ్లీ భోగాపురంలో విమానాశ్రయానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ప్రపంచంలో భూ సేకరణ చేయకుండా శంకుస్థాపన చేసిన ఘనత నారా చంద్రబాబునాయుడుకే దక్కిందని ఎద్దేవా చేశారు. 2019 -24 మధ్య అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు తీసుకొని రైతులతో కోర్టు కేసులను ఉపసంహరించుకునేలా చేసి 9060 కోట్ల పరిహారాన్ని రైతులు అందజేశారని గుర్తు చేశారు. 200700 ఎకరాల్లో 200200 ఎకరాలు విమానాశ్రయానికి మిగిలిన 500 ఎకరాలు రాబోయే రోజుల్లో ప్రభుత్వ అవసరాలకు కేటాయించారని అన్నారు. 2023 మే లో ఈ ప్రాజెక్టుకు జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారని, ఆనాడే 36 నెలల్లో కమర్షియల్ డొమెస్టిక్ సివిల్ విమానాలు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నుండి రాకపోకలు సాగిస్తాయి అని తెలిపారని అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటులో రీల్స్ కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన ఘనకార్యం ఏమీ లేదని ఇప్పటికైనా క్రెడిట్ చోరీని ఆపేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్స్ దుంపల శ్యామ్, పొడుగు శ్రీనివాసరావు, పొన్నాడ చిన్నారావు, మామిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధికి మెరుగైన హామీ వీబీజీ రామ్



**టెక్కలి, జనవరి 5, మేజర్‌న్యూస్:** గ్రామీణ ఉపాధికి మెరుగైన హామీ వికాసిత్ భారత్ జి రామ్ జి అని సర్పంచ్ బగాది దమయంతి అన్నారు. మండలంలోని స్థానిక తొలుసూరుపల్లి గ్రామంలో 125 రోజుల గ్రామీణ ఉపాధికి మెరుగైన హామీలను కూటమి నాయకులతో కలిసి ప్రజలకు అవగాహన పై గ్రామ సభ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు అడ్డుకట్ట వేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పమే ఈ వికాసిత్ భారత్ జి రామ్ జి తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న 100 రోజుల పని దినాలుని 125 కు పెంచుతూ గ్రామంలో ఉన్న ప్రతి కార్మికులకు పనులు దొరికే విధంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చారని, ఏ ఒక్కరూ ఎలాంటి అపోహాలో పడకూడదని అన్నారు. ఉపాధి హామీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం ఈ సభలో గ్రామానికి అవసరమైన పనులు నీటి భద్రత, సంరక్షణ, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, జీవనోపాధి మెరుగుదల, వాతావరణ మార్పులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే పనులు పై గ్రామస్తులతో కలిసి చర్చించుకున్నారు. పారిశుద్ధ్యం, వ్యవసాయం, పశువుల పెంపకం, గ్రామీణ రహదారులు అభివృద్ధి చేసే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నూక కనకాచలం, బిజెపి మండల అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ, పంచాయతీ సెక్రటరీ హరికృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ దుప్పల రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు గుణ మీనా కుమార్,గుణ వేణు,గుణ మన్మథ, తమ్మినేని ఆనందరావు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ - రామ్ బి పై అవగాహన



**మెలియాపుట్టి, జనవరి 5, మేజర్‌న్యూస్:** గ్రామీణ ఉపాధికి మెరుగైన హామీ వికాసిత్ భారత్ జి రామ్ జి అని సర్పంచ్ ప్రతినిధి రేఖా నవాసు, టిడిపి నాయకులు బి .పరమేశ్వర రెడ్డి, ఏరుసు శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మెలియాపుట్టి గ్రామ సచివాలయంలో వికసిత భారత్ జి రామ్ జి కార్యక్రమాన్ని గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం బదులుగా కేంద్ర ప్రభుత్వం సంకల్పమే ఈ వికాసిత్ భారత్ జి రామ్ జి తెలిపారు. ప్రస్తుతం అమలులో ఉన్న 100 రోజుల పని దినాలుని 125 కు పెంచుతూ గ్రామంలో ఉన్న ప్రతి కార్మికులకు పనులు దొరికే విధంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం పేరు మార్చా రని, ఏ ఒక్కరూ ఎలాంటి అపోహాలో పడకూడద న్నారు. ఉపాధి హామీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం ఈ సభలో గ్రామానికి అవసరమైన పనులు నీటి భద్రత, సంరక్షణ, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, జీవనోపాధి మెరుగుదల, వాతావరణ మార్పులు, ప్రతికూల వాతావరణ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే పనులపై గ్రామస్తు లతో కలిసి చర్చించుకున్నారు. పారిశుద్ధ్యం, వ్యవసాయం, పశువుల పెంపకం, గ్రామీణ రహ దారులు అభివృద్ధి చేసే విధంగా కూటమి ప్రభు త్వం నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషోర్, ఉప సర్పంచ్ మాడుగుల బానోజీ రావు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్ చాణుక్య, దుక్క తమ్మయ్య రెడ్డి, పరపటి యోగేశ్వరరావ్, గాలి రామారావు,మెట్లు దల్లి సుమలత రెడ్డి, సుధీర్, గాలి రామారావుసచివాలయ సిబ్బంది, వేతన దారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థిని శాంతి



సంతబొమ్మాళి, జనవరి 5,మేజర్ న్యూస్: మండల కేంద్రం సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని శాంతి చక్కని ప్రతిభ కనబరచి ప్రథమ స్థానం లో నిలిచింది. మెలియాపుట్టి లో నిర్వహించచన వ్యాస రచన పోటీలలో ప్రథమ స్థానం లో నిలిచి పాఠశాల కీర్తి ప్రతిష్ట లు పెంచిదని హెచ్ ఎం అన్నారు ఈ సందర్భంగా విద్యార్థిని శాంతి ని పాఠశాల లో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం గ్రామ సభ రసాభాస

### - వడ్డాది నేతల మధ్య ప్రోటోకాల్ వివాదం



**బుచ్చయ్యపేట, జనవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలో వడ్డాది మేజర్ పంచాయితీలో సర్పంచ్ కోరుకొండ కామ లక్ష్మ భర్త సూరప్పారావు అధ్యక్షతన గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సోమవారం గ్రామసభ రసాభాసాగా కొనసాగింది. సభ ప్రారంభంలోనే నేతల మధ్య వాగ్యుద్ధం చెలరేగింది. సచివాలయం అగ్రికల్చరల్ అసిస్టెంట్ సాయిలక్ష్మ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వార్డు సభ్యుడు గుమ్మడి ప్రసాద్ ఆరోపించారు. నిర్దేశిత సమయానికి విధులకు హాజరు కావడం లేదన్నారు. అధికార కూటమి నాయకులకు కనీస సమాచారం ఇవ్వడం లేదని బిజెపి నేతలు దొండా నానాజీ, దూది రాజేష్, సిరిగిరి శెట్టి చిన్న వెంకయ్య దొర ఆరోపించారు. కనీస సంఖ్యలో కూలీలు హాజరు కాకుండా గ్రామ సభ నిర్వహించడం పై పిఎసిఎస్ అధ్యక్షుడు దొండా నరేష్ అసహనం వ్యక్తం చేశారు. గ్రామసభ నిర్వహణలో ప్రోటోకాల్ పాటించడం లేదన్నారు. తక్షణమే ఇళ్ల స్థలాల దరఖాస్తులు ఆన్లైన్ చేసి అర్హుల జాబితా సిద్ధం చేయాలన్నారు. సర్పంచ్ భర్త మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు మాత్రమే గ్రామ సభపై సమాచారం ఇచ్చామని, నేతలందరికీ సమాచారం ఇవ్వాలంటే కష్టం అన్నారు. దండోరా వేయించామన్నారు. కాగా నేతల మధ్య ప్రోటోకాల్ వివాదం చెలరేగడంతో పలువురు కూలీలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వేదికపై నేతలు తీరును, ప్రోటోకాల్ వివాదాన్ని చూసి గ్రామ సభ నుండి వెళ్లిపోయేందుకు కూలీలు సిద్ధమయ్యారు. వైస్ ఎంపీపీ దొండా లలిత భర్త నారాయణ మూర్తి కలుగజేసుకుని వివాదాన్ని విరమించి గ్రామసభను కొనసాగించాలని కోరారు. మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ విభీజీ రాంజీ పథకంగా పేరు మార్చారని, ఏడాదికి 125 పని దినాలకు పెంచారని, రోజువారి కనీస వేతనం రూ.307లు చెల్లిస్తారని అన్నారు.రాష్ట్ర గ్రంథలయ పరిషత్ మెంబర్ సిరిగిరి శెట్టి శ్రీరామమూర్తి, సీనియర్ టిడిపి నేత దొండా గిరిబాబు, మాజీ ఎంపీపీ దాడి గోవిందరావు, ఎంపీటీసీ ఇంటి అప్పారావు, పంచాయతీ ఈవో ఎంవీఎస్ లవ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 90 ఫిర్యాదులు..

**- సోమవారం పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 90 ఫిర్యాదులు - స్వయంగా స్వీకరించిన సీపీ శంఖబత్రబాగ్చి - స్టేషన్ అధికారుల కు సీపీ ఆదేశాలు - పిజిఆర్‌ఎస్ లో వచ్చిన ఫిర్యాదుల పై నిర్లక్ష్యం వద్దు - సమస్యలతో వచ్చిన బాధితులకు తక్షణమే పరిష్కరించండి - ఫ్రెండ్లి పోలీసింగ్ ఉండాలి - సీపీ డాక్టర్ శంఖభ్రత బాగ్చీ**



**విశాఖ క్రైం, జనవరి 5, మేజర్‌న్యూస్:** సమస్యల తో వచ్చిన ఫిర్యాదుదారుల ఫిర్యాదు తక్షణమే పరిష్కరించాలని పోలీసు కమిషనర్ డాక్టర్.శంఖబ్రత భాగ్చి పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు.సిపి డాక్టర్.శంఖబ్రత భాగ్చి ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నగర పోలీస్ కాన్ఫరెన్స్ ఈ సోమవారం హాల్లో నిర్వహించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 90 ఫిర్యాదులు రావడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. సంబంధిత పోలీసు అధికారులు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.




### - బాధితుల కు పరిస్కారం దొరికేల చర్యలు తీసుకోవాలి

ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ సమక్షంలో నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని, ఫిర్యాదులు స్వీకరించారు.ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 90 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు అందజేసారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి అలాగే సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలి, సిపిఎం



**అచ్చుతాపురం, జనవరి 5, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకం పై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పద్ధతులు అమలు చేసేందుకు గ్రామాల్లో ఈరోజు గ్రామసభలు నిర్వహిస్తుంది అందులో భాగంగా మడుతూరు ,తిమ్మరాజుపేట, పెదపాడు గ్రామాల్లో సెక్రటరీలకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ రాము, సీనియర్ నాయకులు కరీ అప్పారావు ,మండల కమిటీ సభ్యులు_ సోము నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును మార్చి వికసిత భారత్ జి రామ్ జి గా మార్చింది దీనివలన ఉపాధి కూలీలకు ఉపయోగం లేదని జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని యధాతంగా కొనసాగించాలని పని కోరే హక్కు గ్రామసభకు అధికారులు గతంలో వలె కొనసాగించాలని ఉపాధి హామీ మార్పులు చేయాలనుకుంటే ప్రజలతో విస్తృత చర్చలు 200 రోజులు పని 600 రూపాయలు కూలి వంటి ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ శ్రామికులు కిల్లి లక్ష్మ, గుదేపార్వతి, రెడ్డి సత్యవతి, జనపరెడ్డి సత్యనారాయణ, నాగులపల్లి చిన్నమ్మలు,_ దేవి, పి నూకరత్నం, ఎం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ వాడబలిజ అభివృద్ధి సంక్షమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 5, మేజర్‌న్యూస్:** జిల్లా పర్యటనకు విచ్చేసినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్స్ స్టాంప్స్ మంత్రి అనగానే సత్య ప్రసాద్ మరియు రాష్ట్ర ఎక్సైజ్ మరియు మైన్స్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత లను కలిసిన వాడబలిజ సంఘ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాడబలిజ అభివృద్ధి మరియు సంక్షమ కార్పొరేషన్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత గ్రామాలలో చేపల వేట జీవనాధారంగా చేసుకొని జీవిస్తున్నటువంటి మత్స్యకార సామాజిక వర్గంలో అత్యధిక జనాభా కలిగిన వాడబలిజ కులస్తులకు కూటమి ప్రభుత్వం నేటి వరకు ఎటువంటి ప్రభుత్వ నామినేటెడ్ పదవులు గాని పార్టీ పదవులు గాని కేటాయించలేనందున.గడిచిన సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను మద్దతు ఇచ్చి గెలిపించినటువంటి వాడబలిజ కులస్తులకు అభివృద్ధి మరియు సంక్షమ ఫలాలు అందాలంటే తక్షణమే వాడ బలిజ కులాన్ని గుర్తించి వాడబలిజ అభివృద్ధి మరియు సంక్షమ కార్పొరేషన్ ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర మంత్రులను కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షమ సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు, వీరప్రాంత వాడ బలిజ సంఘం అధ్యక్షులు అర్జాల వి రమణ తీర ప్రాంత వాడ బలిజ సంఘం నాయకులు తిత్తి సాయి బలరాం , సాంప్రదాయ మత్స్యకారుల సంఘం నాయకులు మల్లేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రక్షణ గా పోలీసులు

### – పెందుర్తి స్కూల్ వద్ద విద్యార్థుల భద్రతకు పోలీసుల ప్రత్యేక పర్యవేక్షణ

**పెందుర్తి, జనవరి 5, మేజర్‌న్యూస్:** విశాఖ పెందుర్తి పోలీస్ సీఐ_వి. సతీష్ కుమార్ ఆదేశాలతో ఎస్సై షేక్ జిలాని పెందుర్తి ప్రభుత్వ స్కూల్ వద్ద విద్యార్థులు విడిచిపెట్టు సమయములో స్వయంగా పర్యవేక్షణ నిర్వహించారు. విద్యార్థుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలను పోలీస్ అధికారులు జాగ్రత్తగా చేపట్టారు. ఈ సందర్భంగా, స్కూల్ విద్యార్థినులతో మాట్లాడి, వారి భద్రత పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని వివరించారు. మహిళలు, బాలికలపై ఎటువంటి ఈవ్–టీజింగ్ లేదా వేధింపులు జరిగినా, తక్షణమే తల్లిదండ్రులు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీస్ వారు అందించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, వేధింపులకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పక తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు తల్లిదండ్రులలో పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంచింది. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ విద్యార్థుల రక్షణకు అండగా ఉంటుందని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలను సహించరని కూడా తెలిపారు.



## అడ్డరోడ్డు రెవెన్యూ డివిజన్ కార్యాలయాని ప్రారంభించిన మంత్రులు

### – అడ్డరోడ్ లో మంత్రుల కుఘనస్వాగతం

### – అడ్డరోడ్డు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ప్రజల కృతజ్ఞతలు



**నక్కపల్లి, జనవరి 5, మేజర్‌న్యూస్:** మంత్రులు, అనకాపల్లి ఎంపీ అడ్డరోడ్డు రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించారు.సోమవారం నియోజకవర్గంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, హోం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ లుఅడ్డరోడ్డు పర్యటించారు.అడ్డరోడ్డు జంక్షన్ వద్ద ఎన్డీఏ కూటమి నాయకులు మంత్రులకు ఘన స్వాగతం పలికారు. గజమాలలు, పూలమాలలతో నేతలు ఆహ్వానించగా, వేలాది మంది మహిళలు అడుగడుగునా పూల వర్షం కురిపించారు. అడ్డరోడ్డులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడంతో పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అడ్డరోడ్డు రూపురేఖలు మారనున్న నేపథ్యంలో సుమారు 3 వేల మంది స్థానికులు మంత్రులకు ఘన స్వాగతం పలికారు. ఆర్డివో వి వి రమణ మంత్రులకు,ఎం.పి.రమేష్ లకు జ్ఞాపికలను అందజేసారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుదు శ్రీనివాస్కు సన్మానం



**అచ్యుతాపురం, జనవరి 5, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండవసారి నియమితులైన బొడ్డు శ్రీనివాసిని యలమంచిలి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఆదివారం చీడి కాడలో ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తనకాల అనంతరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.వి. ఆర్ రాహుల్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డి రవి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రావి రామసత్యం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుమంత్రి సాయి, బీసీ సెల్ నాయకులు సుందరపు ఈశ్వరరావు పాల్గొన్నారు.

# తామరబ్బాలో రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ

**దేవరాపల్లి, జనవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలోని తామరబ్బ గిరిజన పంచాయితీలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో పంచాయతీ పరిధిలో భూములకు రీసర్వే తర్వాత మంజూరు అయిన కొత్త పాసుపుస్తకాలను లబ్ధిదారులకు మండల రెవిన్యూ రీ సర్వే డీటీ సత్యవతి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజబాబు, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి మంగరాజు, గ్రామ రెవెన్యూ అధికారి దేముడమ్మ, పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు, దెబరి రాజబాబు, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు ముసలి పైడిరాజు, స్కూల్ కమిటీ చైర్మన్ ఉప సర్పంచ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు,టిడిపి సీనియర్ నాయకులు కడారి శ్రీను, తోత్తడి మహేశ్వరరావు, వార్డు మెంబర్లు మూలగుమ్మి రామన్న దొర, టిడిపి గ్రామ కార్యదర్శులు దాకమారి జోగులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# సంగీత ప్రపంచానికి కాణాచి శ్రీరాములు నాయుడు

**- శారదా సంగీతాలయంలో త్యాగరాజ స్వామి 179వ ఆరాధన ఉత్సవాలు**





**నరసన్నపేట, జనవరి 5, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా సంగీత లోకానికి పరిచయం అవసరం లేని పేరు పొన్నాన శ్రీరాములు నాయుడు వైలిన్ విద్వాంసులుగా ఆయన ప్రస్థానం అనన్య సామాన్యం. విద్వాంసునిగా ఎంత ఖ్యాతి గడించారో మంచి గురువుగానూ అంతే కీర్తిని గాంచారాయనఅబశ్రీశ్రీ. చిన్నతనంలోనే దృష్టిని కోల్పోయిన ఆయనను వారి పెద్దనాన్నగారైన పొన్నాన వీరన్నాయుడుగారు ఆయనకు ఒక జీవనాన్ని కల్పించాలన్న తలంపుతో సంగీత విద్యను అభ్యసింపజేయగా పట్టుదలతో తనకున్న శారీరక లోపాన్ని మనస్థైర్యంతో అధిగమించి, ఆ రోజుల్లోనే టెన్త్ మరియు విజయనగరం మహారాజా కాలేజీలో ద్వారం వారి శిష్యరికంలో వైలిన్ వాద్యంలో డిప్లమో పూర్తి చేసి, ఎన్ని ఉద్యోగ అవకాశాలు వచ్చినా తన విద్య తన స్వంత ప్రాంతాన్ని పరిమళింపజేయాలనే సదుద్దేశ్యంతో తిరిగి నరసన్నపేట చేరి 1974లో శ్రీ శారద సంగీత అకాడమీ స్థాపించారు. ఆనాటి నుండి ఎందరో విద్యార్థులకు సంగీత విద్యా దానం చేసి వారి జీవితాలను కళామయం చేశారు. ఆ విద్యతోనే తమ జీవనాన్ని సాగిస్తున్న వారు ఎందరో. 1976లో కర్ణాటక సంగీత త్రిమూర్తుల్లో ఒకరు సంగీతజ్ఞులందరికీ ఆరాధ్యులు అయిన శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధనోత్సవాలను విద్యార్థులు మరియు పురజనులు సహకారంతో శ్రీరాములునాయుడు గారు ప్రారంభించడం జరిగింది. అప్పటినుండి అది ఒక సంగీత యజ్ఞంలా కొనసాగుతూనే ఉంది. వర్ధమాన విద్వాంసుల నుండి ప్రఖ్యాతి చెందిన ఎందరో విద్వాంసులు ఈ ఆరాధన ఉత్సవాల్లో పాల్గొన్నవారే. 2020 నవంబర్ 12న శ్రీరాములనాయుడు గారు ఆ సంగీత సరస్వతి పాదాలను చేరగా వారి తర్వాత ఈ సంగీత సేవను ఆయన కుమార్తె అయిన శ్రీమతి పొన్నాన ప్రియంవద చేపట్టారు. చిన్నతనం నుండే తండ్రి ఒడిలో సరిగమలు నేర్చిన ఆమె సంగీతాన్ని తన వృత్తిగా, ప్రవృత్తిగా ఎంచుకున్నారు. శాస్త్రీయ, లలిత, భక్తి సంగీతాలలో డిప్లమోలు, పీ.జీ చేసి, పీహెచ్డీ చేస్తూనే టెక్కలి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సంగీత ఉపాధ్యాయునిగా స్థిరపడ్డారు. డాక్టర్ మండపాక శారద గారి వద్ద సంగీతములో మెళుకువలు నేర్చిన ఆమె చిన్నతనం నుండే తండ్రితో పాటు ఎన్నో సంగీత కచేరీలలో పాల్గొని గుర్తింపు తెచ్చుకున్నారు. భక్తి సంగీతంలో ౹ూ×= దీ ఎఅస్త్రష్ట ఆర్టిస్టుగా గుర్తింపును పొందారు. తన తండ్రే తన గురువు, దైవం అయిన చేత ఆయన ప్రారంభించిన ఆ సంగీత యజ్ఞం ఎప్పుడు ప్రజ్వరిల్లుతూనే ఉండాలని, ఆయన ఆశయాలే పునాదిగా స్థాపించిన సంగీత పాఠశాల,ఒక ఆలయం అని తలచి 10. 12 .2020 న తన తల్లి అయిన శ్రీమతి పొన్నాన లక్ష్మ గారి అనుమతితో, ఆమె అధ్యక్షతన,తన భర్త అయిన టి.బ్రహ్మాజీ మరియు మరికొందరు శ్రేయోభిలాషుల సహకారంతో శ్రీ శారద సంగీతాలయం గా చేసి తన తండ్రి మరియు గురువునకు నివాళి అర్పించారు. తన తండ్రిగారు ఎంతో భక్తి శ్రద్ధలతో చేసే త్యాగరాజ ఆరాధన ఉత్సవాలను ఆయన వారసురాలిగా ప్రియంవద కూడా నిర్విరామంగా కొనసాగించడం ఎంతో అభినందనీయం. శ్రీ శారదా సంగీతాలయంలో ఆమె శిక్షణలో ఎందరో విద్యార్థులు సంగీత విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలలో నేరుగానే కాక అంతర్జాలం ద్వారా కూడా సంగీత విద్యావ్యాప్తి జరుగుతుండడం ఎంతో ముదావహం. ఇక్కడ నేర్చుకుంటున్న విద్యార్థులు అనతికాలంలోనే సంగీతంలో మంచి నైపుణ్యాన్ని కనబరచడం గమనార్హం. తమ సంగీతాలయంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఎంతో శ్రద్ధగా విద్యను అభ్యసిస్తూ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో సంగీత ప్రదర్శనలు ఇస్తున్నారని, ఈ మధ్యనే ఆకాశవాణి విశాఖపట్నం వారు నిర్వహించిన ఆడిషన్స్ లో ఃనామ సంకీర్తనంః విభాగంలో తమ సంగీతాలయ విద్యార్థి బృందం (బి నాగేశ్వరి, బి కల్పన్న, వైకుంఠరావు,వి నీరజ, డి పూర్ణిమ,ఎస్ జయలక్ష్మ) గ్రేడ్ సంపాదించగా, లలిత సంగీతంలో మరొక విద్యార్థిని వి నీరజ ఆకాశవాణి గుర్తింపును పొందింది. చిన్నారి బి శ్రీ రిధి విజయనగరం రోటరీ క్లబ్ వారు నిర్వహించిన పోటీలలో శాస్త్రీయ ,భక్తి సంగీతాలలో ప్రథమ,ద్వితీయ బహుమతులు పొందగా ,మరొక చిన్నారి పి స్నేహిత ప్రఖ్యాత సంగీత విద్వన్మణి పద్మభూషణ్ డాక్టర్ సుధా రఘునాథన్ గారి సంస్థ అయిన సుధార్ణవం నిర్వహించే ఃశ్రావ్య సీజన్ 6ః లో పాల్గొని వేల మందితో పోటీపడి ఫైనల్ కు చేరి ఈ నెలలో జరగనున్న చివరి అంకంలో తలపడనుంది. ఇక రానున్న 7. 1.2026, బుధవారం శ్రీ శారద సంగీతాలయం త్యాగరాజ ఆరాధన ఉత్సవాలను నిర్వహించుకోవడానికి సిద్ధమౌతోంది. ఈ సందర్భంగా ఇది తన తండ్రిగారు ప్రారంభించిన తర్వాత జరుగుతోన్న 50వ ఆరాధన ఉత్సవం కనుక మరింత ప్రత్యేకత సంతరించుకుందని ప్రియంవద సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఆరాధనలో భాగంగా ఉదయం స్వామి వారి పూజావిధి, క్రొత్తవీధిలో గల శ్రీ శారదా సంగీతాలయం భవనంలో నిర్వహించి అటు తర్వాత స్వామివారి తిరువీధితో పెద్దపేట యోగ భవన్ చేరి ,అక్కడే మిగిలిన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి జ్యోతి ప్రకాశం చేయగా మొదట స్వామివారికి పంచరత్న సేవ మరియు సంగీతార్చనలు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం నుంచి వచ్చే పలువురు సంగీత కళాకారులు చేస్తారని, తర్వాత అన్నప్రసాదనం తదుపరి శ్రీ శారద సంగీతలయం విద్యార్థులతో త్యాగరాజ కృతుల ఆలాపన, అటు తర్వాత ప్రత్యేక సంగీత కార్యక్రమంగా శ్రీమతి గుత్తుల అరుణ (కాకినాడ) గారి గాత్ర కచేరి ఏర్పాటు చేయబడిందని ప్రియంవద గారు తెలిపారు. తమ సంగీతాలయంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఎంతో చక్కగా ఈ కార్యక్రమాన్ని అంతా నిర్వహిస్తున్నారని, ఈ విద్యార్థులు ఈ నవీనయుగంలో శాస్త్రీయ సంగీతంలో ఈవిధంగా రాణిస్తున్నారన్నా, శ్రీ శారదా సంగీతాలయం ద్వారా ఈ సంగీత సేవ జరుగుతోందన్న అంతటికి తన తండ్రి అయిన శ్రీరాములునాయుడు గారి దివ్యాశీస్సులు, ఆ విద్యార్థుల మరియు తల్లిదండ్రుల బృందం యొక్క సహాయ సహకారాలే కారణమని, మానవత్వం మృగ్యమైపోతున్న ఈ రోజుల్లో మనిషి మనిషిగా ఉండాలంటే కళ ఎంతో అవసరమని, ర్యాంకులకై పరితపిస్తూ విలవిలాడుతున్న విద్యార్థిలోకానికి సంగీత శిక్షణ క్రమశిక్షణను, సంస్కారాన్ని కూడా నేర్పుతుందని, తెలుగువారైన త్యాగయ్యకు తెలుగు వారి కంటే తమిళు ల వద్ద ఆరాధన ఉత్సవాలు ఎక్కువగా జరుగుతున్నాయని,మనవారికి మనదైన సంస్కృతి సాంప్రదాయాల పైన,మన శాస్త్రీయ కళల పైన మరింత అభిలాష, ఆదరణ పెరగాల్సి ఉందని, ప్రస్తుత పరిస్థితి ఆశాజనకంగానే కనిపిస్తోందని ప్రియంవద గారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ ఆరాధనోత్సవాల్లో జిల్లా నలుమూలల నుండి ఎందరో సంగీత కళాకారులు పాల్గొంటున్నారని అంతేగాక సర్వజనులు ఇందులో పాలుపంచుకొని సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి అనుగ్రహాన్ని పొంది ,మన సంస్కృతి సాంప్రదాయాలు లలిత కళలు మన తరువాత తరాలకు అందేలా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.

# పూడిమడక మెరైన్ ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శాతవాహనుడు అనారోగ్యంతో మృతి



**అచ్చుతాపురం, జనవరి 5, మేజర్‌న్యూస్:** పూడిమడక మెరైన్ ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న అంపోలు శాతవాహనుడు అనారోగ్యం కారణంగా మృతి చెందారు. గత రెండు రోజులుగా ఊపిరి తిత్తుల సమస్యతో బాదపడుతూ విశాఖలో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. ఏఎస్ఐ అఖాల మరణంతో కుటుంబీకులు, సహొద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆయన కుటుంబ సభ్యులకు పోలీసులు పరామర్శించారు.

# గెస్ట్ టీచర్స్ నియమకానికి చివరి తేదీ 8



**జలుమూరు, జనవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ కరవంజిలో అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ కు చివరి తేదీ 8 వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ రఘు పాత్రని శివకుమార్ పేర్కొన్నారు. పాఠశాల కమిషనర్ వారి ఆదేశాల ప్రకారం పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా పిజిటి సివిక్స్, ఎకనామిక్స్,కామర్స్ పోస్టులను ఈ విద్యా సంవత్సరమునకు గెస్ట్ ఫ్యాకల్టీ ద్వారా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సంబంధిత పీజీలో 50% మార్కులతో పాటు బీఈడీ చేసి ఉండాలన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు పూర్తి వివరాలతో జనవరి 8వ తేదీ సాయంత్రం నాలుగు గంటల్లోగా దరఖాస్తులు సమర్పించాలన్నారు. అనంతరం అభ్యర్థుల అర్హతలను పరిశీలించిన తర్వాత సెలక్షన్ కమిటీ వారికి డెమో నిర్వహించి తృతీయ జాబితాను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. ఎంపికైన అభ్యర్థికి 12,000 గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందని ప్రిన్సిపాల్ శివకుమార్ వెల్లడించారు.

# కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన ఎంపీడీవో



**జలుమూరు, జనవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలోని కేజీబీవీ పాఠశాల 10వ తరగతి 100 రోజులు ఆక్షన్ ప్లాన్ ఏ విధముగా అమలు చేస్తున్నారు అనే వాటిపై పరిశీలించిన ఎంపీడీవో బంట్రోత్ చిన్నమ్మడు. ఈ పదవ తరగతి ఆక్షన్ ప్లాన్ విద్యార్థులను 100 రోజులు కార్యక్రమంలో భాగంగా ఆమె కూడా అబ్జర్వర్ గా నియమించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, పెన్సు ఎంపీడీవో చిన్నమ్మడు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏ యశోద, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. తన పరిశీలనలో విద్యార్థుల ప్రగతిని వంద రోజులు కార్యక్రమంలో ఎంపీడీవో సంతృప్తిని వ్యక్తం చేశారు.

# వెలుగు ఎపియం, కురిగాం సియఫ్ పై కలెక్టర్ కు పిర్యాదు

**- చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన మహిళలు విజ్ఞప్తి**

**కొత్తూరు, జనవరి 5, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం కురిగాం గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజన సంఘం సొమ్ము సి యఫ్ అశోక్ ,వి ఓ ఎ గా పనిచేస్తున్న అతని భార్య కాంచన ఇద్దరు కలసి బ్యాంకు కట్టాల్సిన వాయిదా ల సొమ్ము కట్టకుండా కైంకర్యం చేశారని కలెక్టర్ చేసిన పిర్యాదు లో పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాదుల విభాగం లో ఆదివాసీ గిరిజన సంఘం సభ్యులు క్షలెక్టర్‌కు పిర్యాదు చేశారు. వెలుగు సంస్థ ద్వారా బ్యాంక్ నుండి 12 మంది సభ్యులం 3,20, 000 రూపాయలు ఋణం తీసుకొన్నామని, ప్రతినెలా ఒక్కక్క సభ్యులు వెయ్యి రూపాయలు వాయిదా చెల్లిస్తున్నామని, ఆ సొమ్ము సియఫ్ అశోక్ కట్టకుండా గిరిజనుల సొమ్ము కైంకర్యం చేసాడని ఆదివాసీ గిరిజనులు పేర్కొన్నారు. గత సంవత్సరం నుండి వాయిదాలు చెల్లిస్తున్న మా ఎప్పటి వలే రుణం ఉందని గిరిజన మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. జరిగిన అక్రమాలు గూర్చి ఎపియం కు పిర్యాదు చేస్తే అక్రమాలకుపాల్పడిన(సియఫ్)అశోక్, అతని భార్య కాంచనకు అనుకూలంగా మాట్లాడుతూ మాపై నానా దుర్భాషలాడుతున్నారని వారు కలెక్టర్ కు పిర్యాదు చేశారు. మాకు తీవ్ర పదజాలం తో తిడుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. న్యాయన్ని కాపాడాల్సిన ఎపియం ఈ విధంగా ప్రవర్తించడం పై గిరిజన మహిళలు ఆందోళన చెందారు. మేము కట్టిన సొమ్ము అశోక్ , అతని భార్య వద్ద నుండి రికవరీ చేసి ఎపియం, సి యఫ్ అశోక్, అతని భార్య కాంచన పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ ను కోరారు.

# సమ సమాజ నిర్మాత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు

– జిల్లా విద్యాశాఖాధికారి ఎ.రవిబాబు

– ఘనంగా సాంఘిక శాస్త్ర వైజ్ఞానిక సదస్సు



**శ్రీకాకుళం, జనవరి 5, మేజర్‌న్యూస్:** విద్యార్థి స్థాయి నుండియే నైతిక విలువలు పెంపొందించి మంచి పౌరులను తయారుచేసే సమ సమాజ నిర్మాత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు అని జిల్లా విద్యాశాఖాధికారి ఎ.రవిబాబు అన్నారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విద్యా,వైజ్ఞానిక సదస్సు జిల్లా అధ్యక్షులు టి.కేశవరావు అధ్యక్షతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ ఆడిటోరియం లో ఘనంగా జరిగింది. ఈ సదస్సు లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రవి బాబు మాట్లాడుతూ సాంఘిక శాస్త్రాన్ని సమున్నతంగా నిలిపేందుకు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సిక్కోలు సంస్కృతి,చారిత్రక వారసత్వం ను ప్రతిబింబించే ఛాయా చిత్ర ప్రదర్శన,సాంఘిక శాస్త్ర నమూనాల ఎగ్జిబిషన్, పురాతన నాణేలు, కరెన్సీ ప్రదర్శన అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఫోరమ్ ముద్రించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్, క్యాలెండర్ లను అతిథులు ఆవిష్కరించారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారులు ఆర్.విజయ కుమారి, పి.విలియమ్ మాట్లాడుతూ సృజాత్మకతకు సాంకేతికత జోడించి బోధిస్తే సాంఘిక శాస్త్రం విద్యార్థులకు మరింత చేరువ అవుతుందని సూచించారు. ప్రధాన వక్త గా పాల్గొన్న సెట్ విజ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.విశ్వేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండియే సాంఘిక శాస్త్రం పట్ల ఆసక్తిని పెంచి అత్యున్నత సివిల్ సర్వీసెస్,గ్రూప్ 1,2 వంటి ఉద్యోగాల వైపు దృష్టి మళ్లించ వలసిన బాధ్యత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల పై ఉందని అన్నారు. ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వర రావు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి అన్ని తరగతుల స్టడీ మెటీరియల్ ను ఫోరమ్ తరపున తయారుచేస్తామని ప్రకటించారు.సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి.కేశవ రావు బాడాన రాజు మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర సిలబస్ భారం తగ్గించాలని లేనట్లయితే విద్యార్థుల సంఖ్య తో ఇద్దరేసి ఉపాధ్యాయులను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫోరమ్ ఆర్గనైజింగ్ కమిటీ నాయకులు మక్కా శ్రీనివాసరావు, ఎల్.గుణ శేఖర్, ఆర్. అన్నాజీ రావు మాట్లాడుతూ ప్రతి పాఠశాల కు సాంఘిక శాస్త్ర ప్రయోగ శాల మంజూరు చేయాలని, నవంబర్ 26 ను సాంఘిక శాస్త్ర దినోత్సవం గా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని కోరారు. కరిమి రాజులు,సావిత్రమ్మ స్మారక జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ విజేతలు గా నిలిచిన ఎమ్.గుణ చరణ్ (బుడితి), డి.గాయత్రి(చిలకపాలెం), పి.సత్య ఇందు(అరసవల్లి)లకు కరిమి రాజేశ్వర రావు, కరిమి శ్రీనివాసరావు ఆర్థిక సౌజన్యంతో, సాంఘిక శాస్త్ర నమూనాల ప్రదర్శన లో విజేతలు గా నిలిచిన శరణ్య,దమయంతి(ఎస్.ఎస్. ఆర్.పురం),ఎన్.వేద వర్ధన్ నాయుడు(జె. ఆర్.పురం)లకు సి.హెచ్.సుబ్బలక్ష్మ ఆర్థిక సౌజన్యం తో నగదు బహుమతులు, మెడల్స్,ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారులు ఎ.రవిబాబు, విజయ కుమారి, విలియమ్, గౌరవ అతిథులు గా వి.విశ్వేశ్వర రావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పోలినాయుడు, డి. సి.ఈ.బి కార్యదర్శి సంజీవ రావు, ప్రధానోపాధ్యాయుల సంఘ జిల్లా అధ్యక్షులు వి.సత్యనారాయణ, భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యదర్శి జి.రాజేంద్ర ప్రసాద్, తరిణి కృష్ణా ట్రస్ట్ అధినేత మండా శ్రీనివాసరావు, డైట్ లెక్చరర్ శరత్ బాబు,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ నాయకులు కరిమి రాజేశ్వర రావు, టి.కేశవ రావు, బాడాన రాజు, మక్కా శ్రీనివాసరావు, లాబాల గుణశేఖర్, రాయల అన్నాజీ రావు, బి.ముకుంద రావు, సి.హెచ్. సుబ్బలక్ష్మ, టి.రమణ,ఎమ్.లక్ష్మణ రావు,పి.వి.రమణ మూర్తి,జి.జనార్ధన రావు,జి.పావని కుమారి,ఎస్.స్వప్న, ధన లక్ష్మ, చక్రవర్తి, స్పెక్ట్రమ్ అధినేత కుర్మా రావు, మర్ల కిరణ్ మరియు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేశంలోనే తొలిసారి విద్యుత్ ఛార్జీల తగ్గింపు

– పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస, జనవరి 5, మేజర్‌న్యూస్:** విద్యుత్ చార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.ఈ సందర్భంగా సోమవారం విడుదల చేసిన ప్రకటన లో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తు ప్రజల మన్ననలను పొందుతుందని,ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేనప్పటికీ ప్రజల సంక్షమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తు.. ఇవ్వని హామీలను కూడా అమలు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తుందని అన్నారు.గడిచిన ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని,ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ అనిశ్చితి,ఆర్థిక ఒత్తిడి, గందరగోళం వంటి పరిస్థితి ఎదుర్కొందని, విద్యుత్ అనేది ప్రభుత్వానికి రాజకీయ అస్త్రం కాదు,ప్రజల జీవితాలతో ముడిపడిన అత్యంత కీలక మౌలిక రంగం అని అన్నారు.అలాంటి రంగాన్ని మూర?పు నిర్ణయాలతో మాజీ సిఎం జగన్ రెడ్డి అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. 2019లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం నుంచి దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపారు.జగన్ రెడ్డి తన ప్రమాణ స్వీకారం రోజున విద్యుత్ ఛార్జీలను పూర్తిగా తగ్గించేస్తానని ప్రగల్భాలు పలికారు.కానీ అధికారంలో ఉన్న తన ఐదేళ్ల ఆరాచక పాలనలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్లు భారం ప్రజలపై మోపారని అన్నారు.విద్యుత్ కోతలతో రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులకు గురై అగమ్యగోచరమైన పరిస్థితి నెలకొనేలా జగన్ రెడ్డి చేశారని, కమీషన్లకు కక్కుర్తి పడి విద్యుత్ కొనుగోలు చేసి.. వారి జేబులు నింపుకున్నారని,ఇలాంటి మూర?పు నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థను ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుని రూ.1.29 లక్షల కోట్లు అప్పులు మిగిల్చారు.2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిర్వీర్యం అయిన విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేందుకు సంస్కరణ చేపడుతుంది.ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచేదే లేదని హామీ ఇచ్చారు. అన్నట్లుగానే అధికారంలోకి వచ్చిన తరువాత వేల కోట్ల రూపాయలు ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వం పూర్తిగా భరించింది. తాజాగా 2019-2024 మధ్య కాలానికి సంబంధించి రూ.4,498 కోట్లు ట్రూఅప్ చార్జీలు వసూలు చేసేందుకు ఏపీఆర్పీ కూటమి ప్రభుత్వానికి లేఖ రాసింది.కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని చెప్పడం ఒక చారిత్రాత్మక నిర్ణయం.1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటి నుంచి తొలిసారి ట్రూడౌన్ చార్జీలు నమోదు కావడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపడుతున్న విద్యుత్ సంస్కరణలే ముఖ్య కారణం.అంతే కాకుండా ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ ఛార్జీల్లో యూనిట్కు 13 పైసలు తగ్గించిన కూటమి ప్రభుత్వం,జగన్ రెడ్డి పాలనలో అక్వా రైతులకు యూనిట్ రూ.3.50 వసూళ్లు చేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనిట్ రూ.1.50లకు తగ్గిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. జగన్ రెడ్డి పాలనలో రూ.5.19లకు విద్యుత్ కొనుగోలు చేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 4.70లకు కొనుగోలు చేస్తుంది. రోజురోజుకు మారుతున్న కాలానికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం తక్కువ ధరకే విద్యుత్ ను కొనుగోలు చేస్తుంది. అంతే కాకుండా రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యతనిస్తూ సోలార్, పవన విద్యుత్ ఏర్పాటే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.సోలార్ పవర్ ను ప్రోత్సాహించేందుకు ఎస్సీ,ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్లు,బీసీ వర్గాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీకి ఇంకో రూ.20 వేలు అధిక సబ్సిడీతో కూటమి ప్రభుత్వం ఇస్తుందని ఎమ్మెల్యే శిరీష స్పష్టం చేసారు.

# ఉపమాక గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన మంత్రులు



**నక్కపల్లి, జనవరి 5, మేజర్‌న్యూస్:** ఉపమాక గ్రామ సచివాలయాన్ని మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, అనగాని సత్య ప్రసాద్, పార్లమెంటు సభ్యుడు సీఎం రమేష్ నూతన భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రులకు ఉపమాకలో ఘనస్వాగతం పలికారు. మహాత్మా గాంధీ ఉపాధి హామి పథకం నిధులు రూ.35 లక్షలతో నిర్మించారు. ఉపమాక సచివాలయం పరిధిలో 9 శివారు గ్రామాలున్నాయని నక్కపల్లి పీఏసీఎస్ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి చెప్పారు.

# గిరి రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



**అరకులోయ, జనవరి 5, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలం,కొత్త భల్లుగుడ పంచాయతీకి చెందిన సూకురుగుడ గ్రామం లో గిరిజన రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు.గిరిజన రైతులకు సంబంధించిన భూములను రీ సర్వే చేసిన అనంతరం రెవెన్యూశాఖ అధికారులు రూపొందించిన సరికొత్త పట్టాదారు పాసు పుస్తకాలను రైతాంగానికి అరకులోయ మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు శెట్టి.బాబురావు అందజేశారు.ఈ సందర్భంగా టిడిపి మండలశాఖ మాజీ అధ్యక్షుడు శెట్టి.బాబురావు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల ఫోటోతో జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలలో ఉన్న పలు తప్పిదాలను కూటమి ప్రభుత్వం సవరించి కొత్తగా రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను తయారు చేసిందన్నారు.కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను కేవలం ప్రభుత్వ రాజముద్రతోనే కాకుండా క్యూఆర్ కోడ్‌తో అత్యంత పారదర్శకంగా ఈ పాసు పుస్తకాలను తమ ప్రభుత్వం రూపొందించిందని ఆయన తెలిపారు. గిరిజన రైతుల భూ హక్కులకు పూర్తి భద్రత కల్పించడంతో పాటు భూ వివరాల్లో స్పష్టత తీసుకురావడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని శెట్టి బాబురావు పేర్కొన్నారు.ఈ కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను గిరిజన రైతులు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ై.కుమారస్వామి, భూ రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గోవింద్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పట్టాసి. శంకరరావు,రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్, గ్రామ రెవిన్యూ అధికారి, పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలి ప్రతిపక్ష నేత కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జడ్పిటిసి దొండా రాంబాబు



**బుచ్చయ్యపేట, జనవరి 5, మేజర్‌న్యూస్:** వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, బుచ్చయ్యపేట జడ్పిటిసి దొండా రాంబాబు ఆదివారం శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్సా సత్యనారాయణ ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ 2026 సంవత్సరంలో జడ్పిటిసి పరిధిలో ప్రజలకు మరింత మంచి పరిపాలన అందించాలని కోరారు. అలాగే పార్టీని మరింత బలోపేతం చేయాలని బొత్సా సత్యనారాయణ దొండా రాంబాబు కు సూచించారు.

# స్వచ్ఛ రాష్ట్రం మే లక్ష్యం డిపిఓ శ్రీనివాసరావు



**ఆనందపురం, జనవరి 5, మేజర్‌న్యూస్:** అనందపురం మండలం లో 26 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. బంటుపల్లి గ్రామపంచాయతీ లో నిర్వహించిన సర్పంచ్ కోన పైడిరాజు, వేములవలస పిఏసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, ఎంపీటీసీ కోరాడ అచ్యుత రాంబాబు, కార్యదర్శి షేక్ షమ్మ, నాయకులు బంటుపల్లి గోవిందరావు, శ్రీనివాసరావు, గ్రామసభలో రోడ్లు, మంచినీటి కుళాయిలు, క్రీడా మైదానం, కమ్యూనిటీ హాల్, అంగన్వాడి బిల్డింగ్, పలు పనులపై తీర్మానాలు చేశారు.గ్రామ సభలో భాగంగా జిల్లా అయితే పంచాయతీ అధికారి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా తర్లువాడ పంచాయతీలో హాజరయ్యారు. చెత్త కుప్పల లేని గ్రామ పంచాయతీగా మారడానికి పంచాయతీ పాలకవర్గం సిబ్బంది హరిత రాయబారులు పాటు గ్రామ ప్రజలు అందరూ బాధ్యతగా ఉండాలని గ్రామంలో ప్రజలు తమ హక్కులతో పాటు బాధ్యతలు కూడా పాటించాలని



తడి పొడి చెత్త వేరువేరుగా వేయాలని గ్రామంలో వచ్చే స్వచ్ఛరాజలకు ఇచ్చి బదులుగా తన కావలసిన సరుకులు పొందవచ్చు అని సందర్భంగా తెలిపారూ. స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మ మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని తమ ఇంటి వద్దనే చెత్తను విడదీసి ఇవ్వడం ద్వారా ఎన్నో అనారోగ్యాలకు మూల కారణమని చెత్తను నిర్మూలించగలమని చెత్త రహిత గ్రామపంచాయతీగా శాలల్లో అందరూ కీలక పాత్ర పోషించాలని తెలిపారు. 125 రోజుల వేతన ఉపాధి నిరుద్యోగ భృతి చెల్లింపు నిర్ణీత సమయంలో పనులు చెల్లింపులు వ్యక్తి గ్రామపంచాయతీ పథకాలు అనుసంధానం గురించి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, పంచాయతీ కార్యదర్శి ఏ. ధనుంజయ్ రావు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# విశాఖ పోర్ట్ లో పర్యటించిన పార్లమెంటరీ రైల్వే స్టాండింగ్ కమిటీ



**విశాఖపట్నం, జనవరి 5, మేజర్‌న్యూస్:** పార్లమెంటరీ రైల్వే స్టాండింగ్ కమిటీ , గౌరవ సభ్యుల బృందం తమ అధికారిక పర్యటనలో భాగంగా 05-01-2026 న విశాఖపట్నం పోర్ట్ అథరిటీ ను సందర్శించారు. ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు విశాఖపట్నం పోర్ట్ అథరిటీ డిప్యూటీ చైర్ పర్సన్ శ్రీమతి రోష్ని అపరంజి, ఐఏఎస్, వివిధ విభాగాల అధిపతులతో కలిసి సాదర స్వాగతం పలికారు. తదుపరి, కమిటీ సభ్యులు పోర్ట్ లో పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీమతి రోష్ని అపరంజి, ఐఏఎస్, పోర్ట్ యొక్క సమగ్ర కార్యకలాపాలు మరియు విశాఖపట్నం పోర్ట్ అథరిటీ చేపడుతున్న వివిధ వ్యూహాత్మక కార్యక్రమాలను గౌరవ సభ్యులకు వివరించారు. పర్యటనలో భాగంగా, పోర్ట్ మౌలిక సదుపాయాలు, సరుకు నిర్వహణ సామర్థ్యం, ఆధునీకరణ మరియు యాంత్రీకరణ కార్యక్రమాలు, కవర్డ్ నిల్వ సదుపాయాలు, సౌర విద్యుత్ ప్రాజెక్టులు, పరిశ్రమల అవసరాల కోసం మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్ టి పి) ద్వారా నీటి పునర్వినియోగం వంటి అంశాలపై కమిటీకి అవగాహన కల్పించారు. అదేవిధంగా, విశాఖపట్నం పోర్ట్ ద్వారా దిగుమతిఉఎగుమతి కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ఉన్న పెట్టుబడి అవకాశాలు మరియు సాధ్యమైన మార్గాలపై పోర్ట్ బృందం గౌరవ సభ్యులకు వివరించింది. పోర్ట్ లో జరుగుతున్న కార్యకలాపాల పట్ల గౌరవ పార్లమెంటరీ బృందం సంతృప్తి వ్యక్తం చేసింది.

# జివిఎంసి పీజీఆర్ఎస్ లో 108 వినతులు



**విశాఖపట్నం, జనవరి 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 108 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం పాత సమావేశ మందిరం లో జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 108 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా భీమిలి జోన్ కు 01, మధురవాడ జోన్ కు 12, ఈస్ట్ జోన్ కు 20, వెస్ట్ జోన్ కు 01, నార్త్ జోనుకు 12, సౌత్ జోన్ కు 18, పెందుర్తి జోన్ కు 08, అగనంపూడి జోన్ కు 02, గాజువాక జోన్ కు 12, అనకాపల్లి జోన్ కు 01, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 21 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ ఉ అకౌంట్సు విభాగమునకు 17, రెవెన్యూ విభాగమునకు 12, ప్రజారోగ్య విభాగమునకు 07, పట్టణ ప్రణాళిక విభాగమునకు 42, ఇంజినీరింగు విభాగమునకు 28, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 01 కలిపి మొత్తంగా 108 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం కమిషనరు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని, పి జి ఆర్ ఎస్ కార్యక్రమం పూర్తయిన అనంతరం వచ్చిన ఫిర్యాదులపై అన్ని విభాగాల అధికారులు ఆయా వినతులపై ఫిర్యాదుదారులను సంప్రదించి వెంటనే సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ సత్యనారాయణ రాజు, అదనపు కమిషనర్లు డి.వి.రమణమూర్తి, ఎస్ ఎస్ వర్మ, ఇన్చార్జ్ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ అప్పలనాయుడు ,సిసిపి ఏ.ప్రభాకర రావు,, డిసిఆర్ ఎస్.శ్రీనివాసరావు, ఇంచార్జి డిడిహెచ్ వాసుకి ,ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, కార్యదర్శి బివి రమణ ,స్పోర్ట్స్ డైరెక్టర్ ఇ.ఎ.రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు, సిపి, డిసీపీ లు, ఏసీపీ లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు,బయాలజిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కు అండగా వాసుపల్లి రూ.5000 ఆర్థిక సాయం..



**అక్కయ్యపాలెం, జనవరి 5, మేజర్‌న్యూస్:** దక్షణ నియోజకవర్గంలో పేద ప్రజల ఆపద్బాంధవడు మాజీ ఎమ్మెల్యే దక్షణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారు. 39వ వార్డు శ్రీహర్స్ జంక్షన్ దగ్గర సీనియర్ కార్యకర్త మహమ్మద్ మెహబూబ్ బేగం చనిపోవడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె భర్త సలీం కి ధైర్యం చెప్పి సొంత నిధులతో వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశారు. దక్షణ వైసీపీ శ్రేణులకు, ప్రజలకు కష్టంలో తాను ఎప్పుడు అండగా ఉంటానని చెప్పారు. మెహబూబ్ బేగం అకాల మరణం పార్టీకి తీరని లోటు అన్నారు. ఆమె పార్టీలో ఉత్సాహంగా పనిచేసే వారిని గుర్తు చేశారు. బేగం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆత్మకు శాంతి కలగాలని వాసుపల్లి ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో 39 వ వార్డు అధ్యక్షుడు ముజీఫ్ ఖాన్,కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ రాజు, సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ బాబ్జి, వెంకటి, చేపల అప్పారావు,సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్,అది లక్ష్మ, చేపల ప్రసాద్,తిట్టి కృష్ణ,మాలతీ,ఈశ్వరి,ఆరుగులరాజు,అప్పలరాజు,కాసుబాబు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టికెట్లకు 3 శాతం తగ్గింపు

**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 5, మేజర్‌న్యూస్:** భారతీయ రైల్వే, రైల్ వన్ యాప్ ద్వారా డిజిటల్ పేమెంట్ మోడ్‌లను ఉపయోగించి బుక్ చేసుకున్న అన్‌రిజర్వ్ టికెట్లకు 3 శాతం తగ్గింపును అందిస్తోంది. ఈ తగ్గింపు ఈ ఏడాది జనవరి 14 నుండి జూలై 14, వరకు అందుబాటులో ఉంటుంది, వాలెట్ ద్వారా కాదు. వాలెట్ రైల్వే వన్ యాప్ ద్వారా టికెట్ బుక్ చేస్తే, 3శాతం బోనస్ కాష్‌బ్యాక్‌గా అందుతుంది. రైల్‌వోన్ యాప్, రిజర్వ్ అన్‌రిజర్వ్ సేవలను ఏకీకృతం చేస్తుంది. ఈ చొరవ క్యాష్‌లెస్ లక్ష్యంతో ప్రారంభించబడినది రైల్వే అధికారులు ప్రకటించారు. అంతరాయం లేని ప్రయాణం మరియు తగ్గింపును పొందడానికి రైల్ వన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని వాల్టైర్ డివిజన్ ప్రయాణికులను కోరుతోంది.

## పైనాపిల్ కాలనీలో త్రాగునీటి బోరు ప్రారంభం

– వార్డు కార్పొరేటర్ ్ల్లా, వార్డు అధ్యక్షులు ఏడువాక



**ఆరిలోవ, జనవరి 5, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వవార్డు పరిధి పైనాపిల్ కాలనీ వద్ద గల శ్రీ సూర్యనారాయణమూర్తి ఆలయం ఆవరణలో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సహకారంతో నూతన బోర్ వెల్ కు వార్డు కార్పొరేటర్ ్ల్లా సునీత సత్యనారాయణ, వార్డు టిడిపి అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు సహకారంతో వార్డులో దారపాలెం పైనాపిల్ కాలనీ శ్రీకృష్ణాపురం రామకృష్ణాపురం, ప్రాంతాలలో సిసి రోడ్లు కాలువలు పనులు కూడా తొందర్లో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ కమిటీ అధికార ప్రతినిధి ప్రోత్రకొండ ధర్మారావు, జనసేన అధ్యక్షుడు నీలిపైడి రాజు, సీనియర్ నాయకులు తురకపూడి బాలస్వామి, సీనియర్ నాయకులు యల్లమిల్లి సురేష్, మారిక జక్కన్న, తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర నగర్ పార్క్ పరిశీలించిన టీడీపీ యువనేత గంటా రవితేజ





**మధురవాడ, జనవరి 5, మేజర్‌న్యూస్:** టీడీపీ యువ నేత గంటా రవితేజ చంద్రంపాలెం ఉన్నత పాఠశాల ను సోమవారం సందర్శించారు. పాఠశాలలో ఉన్న వసతులను స్వయంగా ఆయన పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదులు, తాగునీరు మరియు ఇతర మౌలిక సదుపాయాలను ఆయన విద్యార్థులు ఉపయోగించుకుంటున్న తీరును ఆయన పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠశాలలో వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సిబ్బందితో మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్లి త్వరితగతిన పరిష్కార మార్గాలను చూపుతామని హామీ ఇచ్చారు. అక్కడి నుండి స్వతంత్ర నగర్ పార్కును సందర్శించి అక్కడ నెలకొన్న పరిస్థితులను పర్యవేక్షంచారు. ప్రజల ఆరోగ్యానికి, మానసిక ఉల్లాసానికి పార్కులు ఎంతో కీలకమని, వాటి నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. అటువంటి పార్కులను ప్రజలు సక్రమంగా వినియోగం చేసుకోకపోవటంతో నిరూపయోగం అబుయున్నాయని అన్నారు. ప్రభుత్వం నిధులు వెచ్చించి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందించాలని అభివృద్ధి చేస్తోందని వాటిని ప్రజలు అది గమనించి పార్కులలో పర్యావరణం, పరిశుభ్రత, కాపాడుకోవటం వల్ల ఎంతో ఆహ్లాధకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ నాగోతి సూర్యప్రకాష్, కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ పోతిన ప్రసాద్, 6వవార్డ్ అధ్యక్షులు గరే గురునాథ్, పోలిశెట్టి నాగేశ్వరరావు, నమ్మి రమణ, జోగేష్ పాత్రో, అచ్యుత్ రావు, మరియు నాగోతి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పై గంటా ఫైర్

**విశాఖపట్నం, జనవరి 5, మేజర్‌న్యూస్:** టీడీపీ తెచ్చిన భోగాపురం ఎయిర్ పోర్టు.. గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుల క్రెడిట్ తీసుకోవాలని ప్రయత్నించడం జగన్మోహన్ రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఎం.వి.పి. కాలనీ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2015 ఫిబ్రవరి 12 న విజయనగరం పర్యటనలో సీఎం చంద్రబాబు భోగాపురం ఎయిర్ పోర్టును ప్రకటించగా.. ఏప్రిల్ 9 నుంచి భూసేకరణ ప్రారంభించామని వెల్లడించారు. ఎయిర్ పోర్టు అథరిటీ అనుమతి, ఆర్పీఓ, ఫీజిబిలిటీ రిపోర్టు అదే ఏడాది వచ్చాయన్నారు. ప్రారంభంలో 5 వేల ఎకరాల్లో ఎయిర్ పోర్టు కడదామని భావించినప్పటికీ.. 2,500 ఎకరాలకు పరిమితం చేశామని చెప్పారు. అప్పుడు విజయనగరం జిల్లా ఇంచార్జ్ మంత్రిగా భూసేకరణను తానే పర్యవేక్షంచానన్నారు. విశాఖ ఎయిర్ పోర్టు మధ్యాహ్నం వేళల్లో ఈగలు తోలుతుంటే, భోగాపురం ఎయిర్ పోర్టు ఎందుకని ప్రశ్నించిన జగన్, అధికారంలోకి వస్తే భూములు వెనక్కి ఇస్తామని రైతులను తప్పుదోవ పట్టించారని తెలియజేశారు. భోగాపురం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్



ఉప్పాడ శివారెడ్డి, కాకర్లపూడి శ్రీనివాసరాజు, దాట్ల శ్రీదేవి తదితరులు వేసిన కేసుల కారణంగానే ఎయిర్ పోర్టు పనుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకుందన్నారు. చంద్రబాబు బినామీ జీఎంఆర్ అంటూ తీవ్ర ఆరోపణలు చేసి ఏ విధంగా భోగాపురం ఎయిర్ పోర్టు క్రెడిట్ తీసుకుంటారని గంటా నిలదీశారు.

# ఫోర్త్ టౌన్ క్రైం పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభం..

- శిథిలావస్థకు చేరిన భవనాన్ని నూతన హంగులు
- సీపీ చొరవ తో ఎట్టకేలకు క్రైం పోలీసు స్టేషన్ కు మహర్దశ..





**విశాఖ క్రైం, జనవరి 5, మేజర్‌న్యూస్:** విశాఖలో పోలీసు మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగు పడింది. నగరంలోని ఫోర్త్ టౌన్ క్రైం పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని సోమవారం నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి అధికారికంగా ప్రారంభించారు.గత మంతా తుఫాను సమయంలో చెట్లు కూలిపోవడంతో ఈ పోలీస్ స్టేషన్ భవనం తీవ్రంగా దెబ్బతిని శిథిలావస్థకు చేరింది.ఈ పరిస్థితిని గమనించిన పోలీస్ కమిషనర్ శాశ్వత ప్రాతిపదికన భవనాన్ని పునర్నిర్మించేందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేశారు. ఆ నిధులతో ఈ భవనం ఆధునాతన నిర్మాణ సాంకేతికతతో, పోలీసు అధికారులు మరియు సిబ్బంది సౌకర్యవంతంగా విధులు నిర్వర్తించేందుకు అనుకూలంగా నిర్మించారు.నూతన భవనంలో కార్యాలయ గదులు, భద్రతా ఏర్పాట్లు, మౌలిక వసతులు సమృద్ధిగా కల్పించారు. దీంతో నేరాల దర్యాప్తు, ప్రజా భద్రత పరిరక్షణలో పోలీసు వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేయడానికి అవకాశం ఏర్పడింది.ఈ సందర్భంగా కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ, నగరంలోని మిగిలిన పోలీస్ స్టేషన్ల భవనాల జీవితకాలాన్ని పెంచేలా అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు, సిబ్బందికి అదనపు సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. సిబ్బంది సంతృప్తిగా పనిచేసినప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి.సి.పిఉ01 మణికంఠ చెందోలు,డి.సి.పి క్రైం లతా మాధురి, ఏసీపీ ఇన్చార్జ్ క్రైం ఏ. నరసింహమూర్తి తో పాటు ఇతర పోలీసు అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# గీతంలో గిరిజన యువ సమ్మేళనం ముగింపు




**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 5, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మరియు క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న 17వ గిరిజన యువ సమ్మేళనం సోమవారం ముగిసింది. ఝర?ండ్, ఛత్తీస్‌గడ్, ఒడిస్సా రాష్ట్రాలలోని నక్సల్ ప్రభావిత ఆరు జిల్లాలకు చెందిన 200 మంది గిరిజన యువతీ, యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గిరిజన యువతకు దేశంలోని సాంకేతిక, పారిశ్రామిక అభివృద్ధిపై అవగాహన కల్పించడంతో పాటు భారతదేశంలో విభిన్న సాంస్కృతిక వారసత్వాన్ని తెలుసుకునే అవకాశం కల్పిస్తూ వారం రోజుల పాటు ఈ గిరిజన యువ సమ్మేళనాన్ని నిర్వహించారు. గిరిజన సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన, పోటీలతో పాటు నమూనా పార్లమెంట్ సమావేశాలలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. విశాఖలోని సింహాచల దేవస్థానంతో పాటు వివిధ పర్యాటక ప్రాంతాలు, ప్రభుత్వరంగ సంస్థలు, నౌకాదళ విభాగాలు, హెచ్‌పిసిఎల్ నైపుణ్య శిక్షణ కేంద్రంలను గిరిజన యువత సందర్శించారు. కాగా ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నన్నయ్య విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ముత్యాలనాయుడు హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. భారత దేశ సమైఖ్యతను కాపాడాల్సిన భాధ్యత యువతరం పై ఉందన్నారు. యువ సమ్మేళనం ద్వారా ఒకరి సంస్కృతి, సంప్రదాయాలను మరొకరు తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన గిరిజన యువ సమ్మేళన కార్యక్రమాలలో 400 వందల మందికి పైగా గిరిజన యువతను భాగస్వామ్యులుగా చేశామని తెలిపారు. గిరిజన సంస్కృతిని, కల్లాకపటం తెలియని గిరిజనులను ప్రతి ఒక్కరు అభిమానిస్తారని, వారి అభివృద్ధిని కోరుకుంటారని పేర్కొన్నారు. మైభారత్ (నెహ్రూ యువకేంద్ర సంఘటన్) విశాఖపట్నం ఉప డైరెక్టర్ జి.మహేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన యువతకు దేశంలో జరుగుతున్న అభివృద్ధిని చూపించడానికి ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ అవకాశాలను తెలియజేయడానికి యువ సమ్మేళనం ఉపయోగపడుతోందన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ జమాల్‌ఖాన్ , ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత లీలాప్రసాద్, మైభారత్ అధికారులు ప్రేంభరత్, అల్లంరాంప్రసాద్, సీనియర్ పాత్రికేయుడు ఎన్.నాగేశ్వరరావు పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

## నేడు 6 వ వార్డ్ లో పలు ప్రాంతాలకు
# తాగునీటి సరఫరాకు అంతరాయం

**– జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు సుధాకర్**

**విశాఖపట్నం, జనవరి 5, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మధురవాడ జోన్ 6 వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాలలో నేడు తాగునీటి కు అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా మెయింటెనెన్స్ విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు సుధాకర్ సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. జీవీఎంసీ మధురవాడ జోన్ 6 వ వార్డు పరిధిలోని సాయిరాం కాలనీ కొండవాలు ప్రాంతంలో ఉన్న 600కేఎల్ జిఎల్ఎస్ఆర్ నుండి సరఫరా అవుతున్న తాగునీరు ట్యాంకు యొక్క పాత పైపులైన్లను తీసి కొత్తగా పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్ చేయుట జరుగుచున్నందున కొమ్మాది పంపింగ్ హౌస్ నందు సరఫరా చేయు తాగునీటికు నేడు అనగా జనవరి 6, 2025 (మంగళవారం) తాగునీటికు అంతరాయం ఏర్పడుతుందన్నారు. పైపులైన్లు మార్పు చేయునున్నందున దిగువ తెలుపబడిన ప్రాంతాలలో తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. తాగునీటికి అంతరాయం ఏర్పడు ప్రాంతాలు: కొమ్మాది విలేజ్, బక్కన్న పాలెం, రేవళ్లపాలెం, రిక్ష కాలనీ, వైభవ్ నగర్, పీఎం పాలెం, కే 1, కే 2, 3,ఎం1 హౌసింగ్ కాలనీ, అమరావతి కాలనీ తదితర ప్రాంతాలలో తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని కార్య నిర్వాహక ఇంజనీరు తెలియజేశారు. కావున ప్రజలకు త్రాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ జి.వి.ఎం.సి. కి నగర ప్రజలు సహకరించవలసినదిగా కమీషనరు తరపున కోరడమైనదని తెలిపారు. అత్యవసరమైన ప్రదేశములలో, నీటి ట్యాంకర్లు ద్వారా నీటిసరఫరా చేయడం జరుగునని , నీటి ట్యాంకరు ద్వారా నీరు కావలసిన పుర ప్రజలు సహాయక ఇంజనీర్లు7729995960, 8297652049 ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్య నిర్వాహక ఇంజనీరు తెలియజేశారు.

# విజన్ అంటే జగన్- భజన అంటే బాబు..!

- భోగాపురం ఎయిర్ పోర్టు ఘనత ముమ్మాటికీ వైయస్.జగన్ దే
- దాన్ని కూడా తమ ఖాతాలో వేసుకుంటున్న కూటమి నేతలు
- ఫస్ట్ టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్ నేపథ్యంలో తప్పుడు ప్రచారం
- చోరీకి పాల్పడ్డం మీకు వెన్నతో పెట్టిన విద్య
- మండిపడ్డ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్




**విశాఖ సిటీ, జనవరి 5, మేజర్‌న్యూస్:** భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణ ఘనత ముమ్మాటికీ వైయస్.జగన్ దేనని, అయితే దాన్ని కూడా టీడీపీ నేతలు సిగ్గు లేకుండా తమ ఖాతాలో వేసుకుంటున్నారని వైయస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. విశాఖపట్నంలో వైయస్సార్సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... ఫస్ట్ టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్ నేపథ్యంలో ఈ ఘనత తమదేనని చెప్పుకుంటున్న టీడీపీ నేతలు.. ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో వారి కంట్రిబ్యూషన్ ఏముందని ప్రశ్నించారు. క్రెడిట్ చోరీకి పాల్పడ్డం వారికి వెన్నతో పెట్టిన విద్య అని తేల్చి చెప్పారు. కేవలం ఉత్తరాంధ్ర ప్రజలను మభ్యపెట్టడానికే 2019 ఎన్నికల నోటిఫికేషన్ కు ముందు అప్పటి సీఎం చంద్రబాబు హడావుడిగా ఎయిర్ పోర్ట్ పనులకు శంకుస్థాపన చేశారన్న అమర్నాథ్.. భూసేకరణ, అనుమతులు, ఆర్థిక వనరులు లేకుండా ఏ రకంగా నిర్మాణం చేస్తారని నిలదీశారు. 2019లో వైయస్.జగన్ ప్రభుత్వ హయాంలోనే ఎయిర్ పోర్టు కోసం భూసేకరణతో పాటు అన్ని రకాల అనుమతులు సాధించిన తర్వాతే 2023 మే 3 న నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారని స్పష్టం చేశారు. అదే రోజు జూన్ 2026 నాటికి ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న ఉత్తరాంధ్రా వాసుల ఆకాంక్షను వైయస్.జగన్ వెలిబుచ్చారన్న అమర్నాథ్... అందులో భాగమే నిన్నటి టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్ అని స్పష్టం చేశారు. ఇదే వైయస్.జగన్ విజన్ కి తార్కాణమన్న అమర్నాథ్... విజన్ అంటే జగన్ – భజన అంటే బాబు తేల్చి చెప్పారు. నిర్వాసితులకు సైతం వైయస్సార్సీపీ హయాంలో న్యాయం చేస్తూ... నాలుగు గ్రామాల ప్రజలకు పరిహారం, మౌలిక సదుపాయల కల్పన కోసం సుమారు రూ.500 కోట్లు ఖర్చు పెట్టి రెండు చోట్ల కాలనీలు నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. అయినా టీడీపీ నేతలు నిస్సిగ్గుగా ఆ విజయాన్ని తమ ఖాతాలో వేసుకోవడంతోపాటు ఎయిర్ పోర్టు విషయంలో కట్ పేస్ట్ వీడియోలతో వైయస్.జగన్ పై చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఇంకా ఆయన ఏమన్నారంటే..

### వైయస్.జగన్ హాయంలో అన్ని రకాల అనుమతులు..

ఏ ప్రాజెక్టుకైనా శంకుస్థాపనలు చేయడంలో చంద్రబాబు దిట్ట. ఇందులో ఆయన్ను మించిన నాయకుడు దేశ చరిత్రలో మరొక్కరు లేరు. ఎవరికో పుట్టిన బిడ్డకు తమ పేరు పెట్టుకోవడం వారికి అలవాటు. ఇప్పటికైనా వారి తీరు మారుతుంది.. వారి చేసుకున్న కార్యక్రమాలు పేరు పెట్టుకుంటారనుకుంటే వారు చేసిన కార్యక్రమాలు, సాధించిన ఘనత కూడా ఏమీ లేదు. 2019లో వైయస్.జగన్ సీఎం అయ్యేనాటికి భూసేకరణకు సంబంధించి 139 రిట్ పిటిషన్లు తగిన పరిహారం ఇవ్వాలనో, అసైన్డ్ ల్యాండ్ యజమానులకు తగిన పరిహారం ఇవ్వలేదనో రకరకాల కారణాలతో .. కోర్టులో పెండింగ్ లో ఉన్నాయి.ఆ తర్వాత జీఎమ్మార్ సంస్థతో 2020లో నిర్మాణ ఒప్పందం జరిగింది. 2021 మే నుంచి నిర్మాణ పనులు మొదలుపెట్టాం. మరోవైపు కోర్టుల్లో ఉన్న కేసులన్నింటినీ వైయస్.జగన్ ప్రభుత్వం నంవబరు 2022 నాటికి పరిష్కరించింది. ఆ తర్వాత జనవరి 2023 నాటికి పూర్తిగా ఎయిర్ పోర్టుకు అవసరమైన భూమని సేకరించాం. అనంతరం మే 3 2023 నాడు నాటి ముఖ్యమంత్రి వైయస్.జగన్, నిర్మాణ సంస్థ అధిపతి జీఎమ్మార్ తో కలిసి ఎయిర్ పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశాం. ఆ రోడు ప్రారంభమైన పనులు నిర్విరామంగా చేస్తూ.. జూన్ 2026 నాటికి అన్ని పనులు పూర్తి చేసుకుని కమర్షియల్ ఆపరేషన్స్ మొదలుపెట్టాలని వైయస్.జగన్ ఆరోజు ప్రజల ఆకాంక్షలను వెలిబుచ్చారు. అందులో భాగంగానే డిసెంబరు 2025 మేం ఇచ్చిన లక్ష్యనికి అనుగుణంగానే మొదటి టెస్ట్ ఫ్లైట్ ల్యాండింగ్ అయింది. మరోవైపు నిర్వాసితులుకు సైతం అన్ని రకాల పరిహారం చెల్లించి, వారికి ఇళ్లు నిర్మించి ఇచ్చింది. దానికోసం సుమారు రూ.400- రూ.500 కోట్లు మా ప్రభుత్వ హయాంలో ఖర్చు పెట్టాం. 4 గ్రామాల ప్రజలకు రెండు ప్రాంతాల్లో ఆర్ అండ్ ఆర్ కాలనీలు నిర్మించి వారికి పునరావాసం కల్పించాం. అలా పునరావాసంగా నిర్మించిన బొల్లింకల పాలెం, మరడపాలెం గ్రామాలను చూస్తే... ఎంత పక్కగా ఆర్ అండ్ ఆర్ అందించామో అర్థం అవుతుంది. ఇవన్నీ వైయస్.జగన్ ప్రభుత్వ హయాంలో చేస్తే.. మీరు క్లయిమ్ చేసుకోవడానికి మీకు ఏం హక్కు ఉంది? ఎయిర్ పోర్టు నిర్మాణానికి అవసరమైన 2203 ఎకరాలను నిర్మాణ సంస్థకు అప్పగించిన తర్వాత ఆ సంస్థ పెట్టుబడి తప్ప రాష్ట్ర ప్రభుత్వం రూపాయి పెట్టుబడి పెట్టాల్సిన పనిలేదు. మొత్తం ప్రాజెక్టులో ప్రభుత్వం పాత్ర కేవలం 2203 ఎకరాల భూమే ప్రభుత్వ ఈక్విటీగా ఉంటుంది. మా హయాంలో అన్ని అనుమతులు వచ్చి, కాంట్రాక్ట్ కు పనులు అప్పగించిన నాటి నుంచి పనులు నిర్విరామంగా జరుగుతున్నాయి. అది నిరంతరాయంగా పని జరుగుతుంటే అదేదో మీ ఘనతలా చెప్పుకుంటున్నారు.

### నిస్సిగ్గుగా తప్పుడు ప్రచారం..

ఇవాళ కేవలం మీరు అధికారంలో ఉన్నారు కాబట్టి... ప్రచార మాధ్యమాల్లో వైయస్.జగన్ మీద తప్పుడు ప్రచారం చేస్తూ వీడియోలు సర్క్యులేట్ చేస్తున్నారు. మీకు దమ్మూ ధైర్యం ఉంటే, సిగ్గూ శరం ఉంటే మొత్తం వీడియో ప్రజల ముందు ఉంచండి. కానీ మీ బ్రతుకుల వలే కట్ కాపీ పేస్ట్ లా... మీకు కావాల్సింది పోస్ట్ చేసి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దు. వైస్.జగన్ భోగాపురం ఎయిర్ పోర్ట్ ని వ్యతిరేకించారని దుష్ప్రచారం చేశారు. వాస్తవానికి ఆ రోజు బోగాపురం రైతులు వైయస్.జగన్ వద్ద చంద్రబాబు ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ పేరిట మాకు అన్యాయం చేస్తున్నారు. ఎయిర్ పోర్టుకు కావాల్సిన భూములు 2-3 వేల ఎకరాలు అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 15వేల ఎకరాలు కావాలి అంటూ.. మా పొట్ట కొడుతున్నాడని స్థానిక ప్రజలు వైయస్.జగన్ తో మొరపెట్టుకున్నారు. 15వేల ఎకరాలు తీసుకుని రియల్ ఎస్టేట్ చేసుకోవాలనుకుంటే అది తప్పని వైస్.జగన్ చెప్పారు. అదే రోజు రైతులకు వైయస్.జగన్ హామీ ఇస్తూ మీకు వైయస్సార్సీపీ అండగా ఉంటుంది, ఎయిర్ పోర్టుకు కావాల్సిన భూమి కంటే అధికంగా ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.. దానికి వ్యతిరేకంగా మీ పక్షన నిలబడతామని చెప్పారు. ఆ మాటలను తీసుకొచ్చి అసలు వైయస్.జగన్ ఎయిర్ పోర్టే వద్దన్నారని దుష్ప్రచారం చేస్తున్నారు.

### కుప్పంలో ఎయిర్ పోర్టు మాటేమిటి?

ఇవాళ అమరావతిలో కొత్తగా ఎయిర్ పోర్టు, రైల్వే స్టేషన్ నిర్మిస్తామంటున్నారు. ఇంకా వింటే పోర్టు కూడా కడతామని చెబుతారు. భోగాపురం విమానాశ్రయం మీరే నిర్మించామని చెప్పుకుంటున్న మీరు... మీ సొంత నియోజకవర్గం కుప్పంలో ఎయిర్ స్ట్రిప్ కి సంబంధించి 2019 జనవరి లో శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఏం జరిగింది. ఆ ఎయిర్ పోర్టు ప్రారంభమైందా? కుప్పంలో చంద్రబాబు ఫ్లైట్ దిగుతున్నాడా? లేనిపోని గొప్పలని చెప్పుకుంటూ దాన్ని విజన్ అని ప్రచారం చేసుకుంటారు. చివరకి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి మంచి రోడ్ కనెక్టివిటీ ఉండాలని వైజాగ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కి హాజరైన కేంద్రమంత్రి గడ్కరీతో గారిని ఒప్పించి ప్రకటన చేయించాం. ఇందుకోసం అవసరమైన భూమి వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని ఆయనతో చెప్పి.. మిగిలిన ప్రాజెక్టు వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని భరించమని చెప్పి వేదిక మీద విజ్ఞప్తి చేసి, వారితో ప్రకటింపజేసిన ఘనత వైయస్.జగన్ కే దక్కుతుంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆరులైన్ల జాతీయ రహదారి ఏమైపోయింది. రెండేళ్లలో ఏం సాధించారు?

చంద్రబాబు అధికారంలోకి రాగానే మెట్రో, పోర్టు, ఎయిర్ పోర్టు అని చెప్పడం పరిపాటిగా మారింది. విశాఖ మెట్రో గురించి తాజాగా కేంద్ర ప్రభుత్వం ఫీజబులిటీ రిపోర్ట్ లేదు, మరోసారి పంపించమని చెప్పింది. దీన్నే చంద్రబాబు 2029 ఎన్నికల వరకు తిప్పి.. ఎన్నికల ముందు ఫిబ్రవరిలోనే ఒక టెంకాయ కొడతారు. అమరావతిలో మాత్రం ఆవకాయ్ అంటారు. ఏ ప్రాజెక్టుకైనా ముందు టెంకాయ్ నాదే అనడం అలవాడు. మంగళగిరిలో పప్పు, అమరావతిలో ఆవకాయ్.. ఆంధ్రాకు అప్పులు, చంద్రబాబు గొప్పలు తప్ప ఇంతకుమించి ఈ రెండేళ్లలో సాధించిందేమీ లేదు.

### విజన్ అంటే జగన్- భజన అంటే బాబు..

విజన్ అంటే జగన్, భజన అంటే చంద్రబాబు అన్న విషయం ఈ రెండేళ్లలో రాష్ట్ర ప్రజలు తెలుసుకున్నారు. పబ్లిసిటీ తప్ప మరోకటి లేదు. ఏం సాధించకుండా, చేయకుండా నేనే చేశానని చెప్పుకోవడంలో ప్రపంచంలో చంద్రబాబుని మించిన నాయకుడు లేడు. వీటికి తోడు సాయంత్రమైతే చాలు ఎల్లో మీడియాలో విపరీతమైన భజన. ఏ ఛానెల్ పెట్టినా జాకీర్ హుస్సేన్ ని మించి తబలా కొట్టేవాళ్లు తయారు అయ్యారు. ఇంత డబ్బు కొట్టినా.. రాష్ట్రం మాత్రం అప్పులపాలైంది. రెండేళ్లలో రూ.3 లక్షల కోట్లు అప్పు చేశారు. మనం భూసేకరణ చేయలేదు, అనుమతులు తేలేదు, మౌలిక వసతులు మనం కల్పించలేదు, నిర్మాణాన్ని కూడా మనం ప్రారంభించలేదు ఈ కార్యక్రమానికి మనం వెళితే బాగుండదేమో అనుకుని... కాస్తా సిగ్గుపడి తండ్రీ కొడుకులిద్దరూ రాలేదు. రీల్స్ రామ్మోహన్ గారిని పంపిస్తే ఆయనేమో తన ఘనతగా తాను సాధించినట్లుగా ఫీలవుతున్నాడు. విజయవాడ విమానాశ్రాయాన్ని ఏళ్లతరబడి కడుతున్నారు. మరి దాని గురించి ఎందుకు రామ్మోహన్ నాయుడు పూర్తి చేయలేకపోతున్నారు. రెండేళ్లలో అది ఎందుకు పనులు పూర్తి చేసుకోలేదు. భోగాపురం ఎందుకు అయిందంటే.. కేవలం వైయస్.జగన్ హయాంలో అన్ని రకాల అనుమతులు తీసుకొచ్చి, ఎలాంటి కోర్టు కేసులు లేకుండా క్లియర్ చేయడంతో పాటు, నిర్మాణ సంస్థ యజమాని జిఎమ్మార్ గారు ఉత్తరాంధ్రా ప్రాంతం మీదున్న ప్రేమతో ఈ ప్రాజెక్టును సకాలంలో పూర్తయ్యేలా పనిచేస్తున్నారు. ఈ ప్రాంత భవిష్యత్ బాగుండాలన్న లక్ష్యంలో పనిచేస్తున్నారు. ఇవాళ శంషాబాద్ ఎయిర్ పోర్టు వల్ల ఏ విధంగా హైదరాబాద్ రూపురేఖలు మారాయో అదే విధంగా వైయస్.జగన్ తీసుకొచ్చిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వల్ల ఉత్తరాంధ్రా రూపురేఖలు మారబోతున్నాయన్న విషయం ఆనాడే జీఎమ్మార్ చెప్పారు.ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాలు చేస్తుంటే కడుపు మంటతో రగిలిపోతున్నారు.

### జిఎమ్మార్ కు ధన్యవాదాలు..

మీరు అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా ఇంకా మా హయాంలో చేపట్టిన కార్యక్రమాలు చెప్పుకోవడం మినహా మీరేమి సాధించారు? వైయస్.జగన్ ని మీరు ప్రశంసించాల్సిన పనిలేదు కానీ.. వాస్తవాలు ప్రజలకు చెప్పే క్రమంలో కొద్దిగానైనా నిజాయితీతో ఉండాలి. కాస్తా సిగ్గూ శరంతో ప్రవర్తించాలని ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరి బిడ్డకో తండ్రిగా మీ పేరు రాయించుకోవడం మానుకోవాలి. మీ ప్రచార ఆర్భాటాలను, లేనిదాన్ని ఉన్నట్టు చెప్పే మీ గొప్పలను రానున్న బోగి మంటల్లో కాల్చండి. కనీసం సంక్రాంతి నుంచైనా ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వ పెద్దలకు గుడివాడ అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. ఆదే విధంగా ఆ రోజు వైయస్.జగన్ గారికి ఇచ్చిన మాట ప్రకారం జీఎమ్మార్ సంస్ధ ఈ ప్రాంత ప్రజల ఆశలను, ఆలోచనలను నిజం చేస్తున్నందుకు మరొక్కసారి మల్లిఖార్జునరావు గారికి వైయస్సార్సీపీ తరపున ధన్యవాదాలు చెబుతూ.. ఉత్తరాంధ్రా ప్రజలకు బృహత్తరమైన ఈ ప్రాజెక్టును సాకార చేసినందుకు వైయస్.జగన్ కు కూడా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

### అనంతరం పాత్రికేయుల ప్రశ్నలకు బదులిస్తూ...

చంద్రబాబు నాయుడే ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేశాడన్న టీడీపీ నేతల ప్రచారంపై స్పందిస్తూ... 2019 సాధారణ ఎన్నికలకు నోటిఫికేషన్ రావడానికి కేవలం 20 రోజుల ముందు చంద్రబాబు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. అప్పటికి భూ సేకరణ జరగలేదు. కోర్టులో ఉన్న 139 రిట్ పిటిషన్లు ఉన్నాయి. కాంట్రాక్టర్ తో ఒప్పందం లేదు. పునరావాసం లేదు. ఇవేవీ చేయకుండా ఎలా ఎయిర్ పోర్టు ఎలా నిర్మిస్తారో చంద్రబాబే చెప్పాలి.వాస్తవానికి వైయస్.జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే పూర్తిస్థాయిలో భూసేకరణ చేశాం. అన్ని అనుమతులు తీసుకొచ్చాం. ఎలాంటి ఆటంకాలు లేకుండా చేసి శంకుస్థాపన చేశాం కాబట్టి ఇది మా ఘనతగా చెప్పుకుంటున్నాం.భోగాపురం ఎయిర్ పోర్టుకు 15వేల ఎకరాలు భూమి సేకరించాలన్న చంద్రబాబు ఆరోజు సీఎంగా ఉన్నప్పుడు చేసిన ప్రకటనను మా పార్టీ వ్యతిరేకించింది. ప్రపంచంలో అత్యంత రద్దీగా ఉండే లండన్ హీత్రూ విమానాశ్రయం కేవలం 3వేల ఎకరాల్లో ఉంది. హైదారాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టు లో ఇవాళ రోజుకి లక్షమంది ప్రయాణికుల రాకపోకలున్నాయి. ఆ నేపథ్యంలో... విశాఖ ఎయిర్ పోర్టును విస్తరించాలనుకున్నప్పుడు.. విశాఖలో రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఉంది కాబట్టి.. భోగాపురం విమానాశ్రయానికి అంత భూమి అవసరం లేదు అని చెప్పడమే మా పార్టీ ఉద్దేశ్యం. ఇవాళ భోగాపురం విమానాశ్రయం కూడా ఇంచుమించు 2203 ఎకరాలకు పరిమితం చేశాం. ఆ కల ఇవాళ సాకారమైందని గుడివాడ అమర్నాద్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన

**– మాజీ ఎమ్మెల్సీ పప్పుల చలపతిరావు**



**అచ్యుతాపురం, జనవరి 5, మేజర్‌న్యూస్:** సోమవారం ఉదయం అచ్యుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పుల చలపతిరావు నియోజవర్గ పరిశీలకులు బోండా జగన్నాథం రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ చేతుల మీదుగా 12,42,402 రూపాయలు విలువ గల సిఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. యలమంచిలి మండలం పోతిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఇత్తంశెట్టి నాగేశ్వరావు కు 25227 రూపాయలు . యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో గల పెద్దపల్లి గ్రామానికి చెందిన అనసూరి రత్నం కు 44022 రూపాయలు యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో గల పెద్దపల్లి గ్రామానికి చెందిన మరిసా వేణుగోపాల్ కు 30000 రూపాయలు యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పెద్దపల్లి గ్రామానికి చెందిన పోతల గోవిందు కు 38041 రూపాయలు ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో గల తులసి నగర్ కు చెందిన రాపేటి మంగ తల్లికు 27219 రూపాయలు రాంబిల్లి మండలం అలంకోడూరు గ్రామానికి చెందిన కొమ్మొజు మణి కు 32324 రూపాయలు రాంబిల్లి మండలం రాజు కోడూరు గ్రామానికి చెందిన రావి సాదామణి కు 23920 రూపాయలు రాంబిల్లి మండలం రాజు కోడూరు గ్రామానికి చెందిన సూరిశెట్టి లక్ష్మి కు 23920 రూపాయలు రాంబిల్లి మండలం రాజు కోడూరు గ్రామానికి చెందిన రావి లక్ష్మి కు 28920 రూపాయలు రాంబిల్లి మండలం రాజు కోడూరు గ్రామానికి చెందిన సిరదల నూకరాజుకు 109660 రూపాయలు రాంబిల్లి మండలం చింతువ గ్రామానికి చెందిన ఉమ్మిడి దేవి కు 40786 రూపాయలు రాంబిల్లి మండలం చింతువ గ్రామానికి చెందిన గరికిన రాము కు 22525 రూపాయలు రాంబిల్లి మండలం చింతవ గ్రామానికి చెందిన ఎరిపిల్లి కీర్తి ప్రియ కు 31218 రూపాయలు రాంబిల్లి మండలం చింతవ గ్రామానికి చెందిన ఎరిపిల్లి చెన్నెరమ్మ కు 23920 రూపాయలు మునగపాక మండలం మునగపాక గ్రామానికి చెందిన శరగడం సత్యనారాయణ కు 75000 రూపాయలు మునగపాక మండలం మునగపాక గ్రామానికి చెందిన పిర్రే శ్రీధర్ కు 25000 రూపాయలు అచ్యుతాపురం మండలం దిబ్బపాలెం గ్రామానికి చెందిన నోట్ల నాగమ్మ కు 41200 రూపాయలు అచ్యుతాపురం మండలం దిబ్బపాలెం గ్రామానికి చెందిన లెక్కల అధ్య శ్రీ కు 55000 రూపాయలు అచ్యుతాపురం మండలం గొర్లి ధర్మవరం నకు చెందిన గొర్లి దివ్య కుమారి కు 460 రూపాయలు అచ్చుతాపురం మండలం అచ్యుతాపురం గ్రామానికి చెందిన పాకలపాటి లక్ష్మి కు 116390 రూపాయలు అచ్చుతాపురం మండలం జంగులూరి గ్రామానికి చెందిన లాలం లక్ష్మి కు 38147 రూపాయలు అచ్చుతాపురం మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన రీసా వంశీ కు 25000 రూపాయలుఅచ్చుతాపురం మండలం ఎర్రవరం గ్రామానికి చెందిన కొల్లాటి జయ శ్రీ కు 28400 రూపాయలు అచ్చుతాపురం మండలం మోసయ్యపేట గ్రామానికి చెందిన చొప్ప చిన్నికృష్ణ యాదవ్ కు 15000 రూపాయలు అచ్చుతాపురం మండలం మాసయ్యపేట గ్రామానికి చెందిన ఈగల రామచంద్ర కు 56614 రూపాయలు అచ్యుతాపురం మండలం వెదురువాడ గ్రామానికి చెందిన కిల్లాడి దుర్గాభవానీ కు 99489 రూపాయలు అచ్చుతాపురం మండలం హరిపాలెం గ్రామానికి చెందిన కాండ్రేగుల నారాయణరావుకు 140000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసి నాయుడు,లాలం శ్రీ భరత్,పెంటకోట విజయ్,పట్టణ అధ్యక్షులు గొర్లి నానాజీ,యువ నాయకులు ప్రగడ రాజు,కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు,ప్రధాన కార్యదర్శిలు కాండ్రేగుల అప్పారావు, ఆదారు ఆదిమూర్తి,ఎరిపిల్లి చిట్టిబాబు,పోనమల్ల కొండబాబు,చిన్ని నారాయణరావు,పతివాడ చిన్నయ్య నాయుడు, కూనిశెట్టి రమణ,పుర్రె శ్రీను,దేశంశెట్టి వెంకటరమణ,కాండ్రేగుల వెంకట రమణ,కొయ్య శ్రీను, లాలం నాగేశ్వరావు,లాలం రాజు, రాజన విజయ్,కాండ్రేగుల శంకర్,దొడ్డి రమేష్,సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం...




**నరసన్నపేట, జనవరి 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 సంయుక్తంగా గొట్టిపల్లి, యాతపేట గ్రామాలలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరం సోమవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డాక్టర్ పి.లత మాట్లాడుతూ గత వారం రోజులుగా రెండు గ్రామాల యందు తమ కళాశాల విద్యార్థులు నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలు, శ్రమ గౌరవాన్ని సమిష్టి కృషిని తెలియజేస్తాయని, ప్రజల్లో చైతన్యాన్ని, దేశభక్తిని ప్రేరేపిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ అవ్వ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు నిస్వార్థంగా గత వారం రోజుల నుండి అందించిన సేవలను కొనియాడారు. విద్యార్థులు సేవా దృక్పథంతో నిర్వహించిన కార్యక్రమాలు, క్రమశిక్షణ సేవా నిరతి అద్భుతమని, మరో ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాన్ని మా గ్రామంలో నిర్వహించాలని విశిష్ట అతిథిగా పాల్గొన్న కుమార్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శాంతి హేమ్, రవికుమార్, ఎన్ఎస్ఎస్ పిఓలు ఢిల్లేశ్వరరావు, నాగరాజు వారం రోజుల సేవా కార్యక్రమాల నివేదికను సమర్పించారు.

# ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలి..

**– ఉప సర్పంచ్ కృష్ణబాబు - మేజర్ పంచాయతీలో గ్రామ సభ**

**– గ్రామ సభ నిర్వహణలో సాంప్రదాయాలకు తిలోదకాలు**



**నరసన్నపేట, జనవరి 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ ఆవరణలో సోమవారం సర్పంచ్ బుర్లి శంకర్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామపంచాయతీ పాలనకు మార్గదర్శి అయిన గ్రామసభకు గ్రామస్తులను ఆహ్వానించడం ఆనవాయితీ. గ్రామ సభ నిర్వహణ తేదీని ముందుగానే ప్రకటించి ఊరంతా ప్రచారం నిర్వహించేవారు. గ్రామ సభలో పాల్గొనదలచిన వారు ఈ ఆహ్వానం మేరకు హాజరయ్యే సాంప్రదాయం ఉండేది. నేడు పాలకులు అధికారులు ఆ సాంప్రదాయాన్ని పక్కకు నెట్టారు. ఏది ఏమైనా సోమవారం నరసన్నపేట పంచాయితీలో గ్రామ సభ నిర్వహించారు. నరసన్నపేట మేజర్ పంచాయతీ గ్రామ సభకు కేవలం కొద్ది మంది నాయకులు మాత్రమే ఆహ్వానించడం విడ్డూరం. సోమవారం నాటి గ్రామ సభలో ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు మాట్లాడుతూ మేజర్ పంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ ను 20 రోజులు నిర్వహించేందుకు ఈవో చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఈ 20 రోజులు 20 వార్డుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టే సంఘటనను ఉదహరించారు. పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఉపాధి హామీ పథకం యొక్క పని దినాలను వేతన దారుల వినియోగించుకోవాలని, పట్టణంలో 1500 మంది జాబ్ కార్డు కలిగి ఉన్నారని కేవలం 500 మంది మాత్రమే పనులకు హాజరవుతున్నారని, గ్రామ సభకు తెలియజేశారు. రెవెన్యూ సమస్యలపై ప్రత్యేకంగా ప్రభుత్వం మీ భూమి మీ హక్కు కార్యక్రమం నిర్వహించుతుందని నరసన్నపేట పట్టణంలో నివసిస్తున్న భూహక్కుదారులందరూ క్యూ ఆర్ కోడ్ తో కలిగిన పట్టాదార్ పాస్ పుస్తకాలను పొందాలని విజ్ఞప్తి చేశారు. ఎటువంటి అవినీతి లేని అక్రమాలు లేని విధానానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామ సభలో సర్పంచ్ శంకర్, ఈవో ద్రాక్షయిని, మాజీ సర్పంచ్ చిట్టిబాబు, జామి వెంకట్రావు, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులు చట్ట పరిధిలో పరిష్కరించాలి

**– పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా 36 ఫిర్యాదులు స్వీకరణ : జిల్లా ఎస్పీ కే.వి. మహేశ్వర రెడ్డి**



**శ్రీకాకుళం, జనవరి 05, మేజర్‌న్యూస్:** పీజీఆర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార వ్యవస్థ) కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించే ప్రతి ఫిర్యాదులను చట్ట పరిధిలో, నిష్పక్షపాతంగా మరియు నిర్దేశిత కాల పరిమితిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కే.వి. మహేశ్వర రెడ్డి, పోలీసు అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ మరియు పరిష్కార కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ప్రజల నుండి మొత్తం 36 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఫోన్ మరియు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వయంగా సంబంధిత అధికారులతో మాట్లాడి, పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వినతుల పై సమగ్ర విచారణ చేపట్టి, బాధితులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులకు ఎలాంటి అనవసర ఇబ్బందులు కలగకుండా, పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.అదేవిధంగా ప్రజలు తమ సమస్యలను ధైర్యంగా పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని, చట్టబద్ధమైన ప్రతి ఫిర్యాదును చట్ట ప్రకారం పరిష్కారం లభిస్తుందని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.స్వీకరించిన 36 ఫిర్యాదులలో ఆస్తి వివాదాలు,కుటుంబ తగాదాలు, చీటింగ్ కేసులు మరియు ఇతర ప్రజా సంబంధిత వినతలు ఉన్నాయి.

# తెలుగు భాష భారతీయ సంస్కృతికి ప్రతిరూపం

**– ప్రపంచ తెలుగు మహాసభలో ఎమ్మెల్యే కూన రవికుమార్**




**ఆమదాలవలస, జనవరి 5, మేజర్‌న్యూస్:** భారతీయ సంస్కృతికి తెలుగు భాష ప్రతిరూపమని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలో సోమవారం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని, విశిష్టతను అద్భుతంగా వివరించారు. తెలుగు అంటే వెలుగు అని చాటి చెప్పిన మహానుభావులుకు ఈ వేదిక ద్వారా ధన్యవాదాలు తెలియచేశారు. తెలుగు భాష కేవలం సంభాషణ సాధనం మాత్రమే కాకుండా తరతరాలుగా కొనసాగుతున్న భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భావోద్వేగాల ప్రతిరూపమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన తెలుగు వారందరినీ ఒక్క తాటిపై నిలబెట్టే శక్తి మాతృభాషకే ఉందని ఆయన అన్నారు. తెలుగు సాహిత్యం, కళలు, సంస్కృతి, చరిత్ర ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. భవిష్యత్ తరాలకు తెలుగు భాషపై గర్వం కలిగేలా అందరూ బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ప్రపంచ తెలుగు మహాసభల వేదికపై రాష్ట్రం నుంచి వచ్చిన ప్రజాప్రతినిధులు, భాషా నిపుణులు, కవులు, రచయితలు, విద్యావేత్తలు పాల్గొనగా కూన రవికుమార్ ప్రసంగం సభికులను విశేషంగా ఆకట్టుకుంది.తెలుగు భాష పరిరక్షణకు, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.